ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం 08.07.2025 | సంపుటి :11 సంచిక : 350 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## ఈ నెల 10న మంత్రివర్గ సమావేశం

**పంచాయతీ ఎన్నికలపై చర్చించే అవకాశం**

**హైదరాబాద్(జనంసాక్షి):** జులై 10న రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సచివాలయంలో మిగతా 2లో..



## గ్రూప్-1పై పిటిషన్లపై ముగిసిన విచారణ తీర్పు రిజర్వ్

హైదరాబాద్(జనంసాక్షి):గ్రూప్-1 పిటీషన్ల పై హైకోర్టులో విచారణ ముగిసింది. ఇరువైపులా వాదనలు పూర్తవ డంతో హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పరీక్షా కేంద్రాల కేటా యింపులో అవకతవకలు జరిగాయని పలువురు గ్రూప్-1 అభ్యర్థులు పిటీషన్లు దాఖలు చేశారు. ఏప్రిల్‌లో ఈ పిటీషన్లపై వాద నలు జరిగిన సందర్భంలో హైకోర్టు ధర్మాసనం గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. ఉద్యోగాలకు మిగతా 2లో..



## కాళేశ్వరంపై నివేదిక పూర్తి!

**ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి అందజేత**

**హైదరాబాద్(జనంసాక్షి):** కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదిక దాదాపు సిద్ధమైంది. ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి అందించే అవకాశముంది. విచారణలో మిగతా 2లో..

**18కోట్ల మొక్కలు నాటుదాం..**

# రాష్ట్రాన్ని హరితవనం చేద్దాం

## ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది



వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డిలోని రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న సీఎం రేవంత్‌రెడ్డి . చిత్రంలో మంత్రి కొండా సురేఖ తదితరులు

- వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 అసెంబ్లీ సీట్లు ఇస్తాం
- ఆత్మగౌరవంతో ఆడబిడ్డలు నిలబడేలా కృషి..
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- వన మహోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** వనమే మనం మనమే వనం అని పెద్దలు చెప్పారని ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుం దని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వన మహొత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని యూనివర్సిటీ ప్రాంగణంలో రుద్రాక్ష మొక్కను నాటి వనమహొత్సవం 2025 ను ప్రారంభించారు.యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వనమే మనం, మనమే వనం అని పెద్దలు చెప్పారని,ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుం దని అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, లక్ష్యాన్ని పూర్తి చేయుటకు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అందరు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములై ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. అమ్మ పేరుతో మిగతా 2లో..

### తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి ఫిల్మ్ స్టూడియో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రముఖ సినీ నటుడు అజయ్ దేవగణ్ భేటి

యానిమేషన్, వీఎఫ్ఎక్స్ స్టూడియోల ఏర్పాటుకు సంసిద్ధత

### తెలంగాణలో క్రీడా రంగం అభివృద్ధి అద్భుతం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీలో మాజీ క్రికెటర్ కపిల్ దేవ్ ప్రశంస

### హైకోర్టులో సీఎం క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వ్

పై వార్తల వివరాలు 2లో..



### జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు అవకాశమివ్వండి

- ఖేలో ఇండియా గేమ్స్ తెలంగాణలో నిర్వహించండి
- క్రీడాభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించండి
- ఒలింపిక్స్‌లో రెండు గేమ్స్ తెలంగాణలో నిర్వహించండి
- క్రీడాకారులకు రైలు ప్రయాణ ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించండి
- కేంద్ర మంత్రి మాండవీయకు సీఎం రేవంత్ రెడ్డి వినతి

2లో

### పేదవారి కష్టాలు తీర్చేది ఇందిరమ్మ ప్రభుత్వమే

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పత్రాలు పంపిణీ**

**నాగర్ కర్నూల్(జనంసాక్షి):** ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదవారి కష్టాలు తీర్చే ప్రభుత్వమని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరులో గిరిజన ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి

మిగతా 2లో..



### ఎన్నికలొస్తేనే జనం గుర్తొస్తారా..?

**కుంటుపడిన పాలన..**

**ఇబ్బందుల్లో ప్రజలు : హరీశ్**



**హైదరాబాద్ (జనంసాక్షి):** ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారని, పరిపాలన కుంటుపడిందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం తీరును విమర్శించారు. పంచాయతీ ఎన్నికలు వచ్చాయని రైతుబంధు వేస్తున్నారని చెప్పారు. రైతుబంధును నాట్లు.. నాట్లకు మధ్య కేసీఆర్ ఇస్తే.. రేవంత్‌రెడ్డి ఓట్లు ఓట్లకు మధ్య ఇస్తున్నారని మండిపడ్డారు. గ్రామాల్లో

## ప్రతీ నియోజకవర్గానికో ఇంటిగ్రేటెడ్ స్కూల్



- పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు
- పదేళ్లలో పేదలను విస్మరించి సొంత ప్రయోజనాలు కాపాడుకున్న ఘనుడు కేసీఆర్ : మంత్రి కోమటిరెడ్డి

**కామరెడ్డి ప్రతినిధి(జుక్కల్)(జనంసాక్షి):** తెలంగాణ లో అమలు చేస్తు న్న పథకాలు దేశానికే ఆదర్శమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ పథకాలు పేదలకు చేరడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతు న్నాయని అన్నారు. గతంలో లాగా కాకుండా పేదలకు నేరుగా పథకాలు అందుతు న్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని ఫైర్ అయ్యారు. సొంత కుటుంబం బాగు చూసుకున్న కెసిఆర్,ప్రజల బాగోగులను విస్మరించారని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు మాత్రమే కొలువులు ఇచ్చుకున్నారని అన్నారు. మిగతా 2లో..

**అడవిని చుట్టుముట్టిన**

## 25 వేల కేంద్ర బలగాలు

**చత్తీస్ ఘడ్ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో టెన్షన్ టెన్షన్**

**కేంద్ర బలగాలు వెంటనే వెనక్కి రావాలని పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్**



వార్త 3లో



## ముఖ్యమంత్రి రేవంత్‌వి అన్నీ అబద్ధాలే

**ఇటువంటి సీఎంని గతంలో ఎప్పుడూ చూడలే**

**ఆరు గ్యారెంటీలను మరచిన ప్రభుత్వం: కేటీఆర్**

**హైదరాబాద్(జనంసాక్షి):** సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు .గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు- గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటు-న్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీ-ఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే మిగతా 2లో..



## పాక్ ఉగ్రవాద మద్దతుదారు

**భారత్ ఉగ్రవాద బాధిత దేశం**

- రెండు దేశాలను ఒకే త్రాసులో తూకం వేయలేం
- బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ వెల్లడి
- పహల్గాం ఉగ్ర దాడిని ఖండించిన బ్రిక్స్

**రియోడీజెనీరో(జనంసాక్షి):**జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొరుగుదేశం పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. పాక్ ఉగ్రవాద మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేమన్నారు. 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది. భారత్ మాత్రం ఉగ్రవాద బాధితురాలిగా ఉంది. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేం' అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంలో భారతదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్ర దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల మిగతా 9లో..



## ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం


**పేర్లను ప్రకటించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్**

**హైదరాబాద్(జనంసాక్షి):** సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. సోమవారం జిల్లా ఇంఛార్జ్‌లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, 10 ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి విధానాలను మీనాక్షి వెల్లడించారు. త్వరలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగాలని ఏఐసీసీ ఇంఛార్జ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన మిగతా 2లో..

## బ్రిక్స్ అనుకూల దేశాలకు ట్రంప్ వార్నింగ్

**10 శాతం అదనపు టారీఫ్ విధిస్తామని హెచ్చరిక**

**వాషింగ్టన్(జనంసాక్షి):** వాణిజ్య సుంకాల విషయంలో కఠిన వైఖరి అవలంబిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక ప్రకటన చేశారు. బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనపు టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించారు.ఈమేరకు తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. " బ్రిక్స్ అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే ఏ దేశానికైనా అదనంగా 10శాతం టారిఫ్‌లు విధిస్తాం. ఇందులో ఎలాంటి మినహాయింపు లు ఉండవు" అని ట్రంప్ స్పష్టంచేశారు.బ్రెజి ల్ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతున్నవేళ ట్రంప్ ప్రకటన చర్చనీయాంశంగా మారింది. రియో డి జనీరో నగరంలో ఈ సదస్సు ప్రారంభమైంది. ఇందులో భారత ప్రధాని మోదీ సహా పలువురు దేశాధినేతలు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు అమెరికా విధానాలను ఉద్దేశిస్తూ సుంకాల అంశాన్ని వారు ప్రస్తావించినట్లు వార్తలు మిగతా 2లో..



### సుంకాల యుద్ధంలో విజేతలుండరు

'బ్రిక్స్' దేశాలు ఘర్షణ కోరుకోవట్లేదు..

ట్రంప్ టారీఫ్' బెదిరింపుపై చైనా స్పందన

వార్త 2లో

### గొర్రెలు.. బర్రెలు ఇస్తే నేనేం చేసుకోవాలి?

తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి

### ముంబై దాడుల్లో నా పాత్ర ఉంది

పాక్ సైన్యానికి నేనో నమ్మిన బంటుని

విచారణలో నేరాన్ని అంగీకరించిన తహవ్వుర్ రాణా ?

### మహిళా స్వయం సహాయక గ్రూపుల బీమాపథకం పొడిగింపు

తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు

### జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక మాకు ప్రతిష్టాత్మకం

గెలుపు కోసం కృషి చేస్తాం: బిజెపి చీఫ్ రామచందర్‌రావు

పై వార్తల వివరాలు 2 లో

# తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి ఫిల్మ్ స్టూడియో

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రముఖ సినీ నటుడు అజయ్ దేవగన్**

**యానిమేషన్, వీఎఫ్ఎక్స్ స్టూడియోల ఏర్పాటుకు సంసిద్ధత**



**ఢిల్లీ(జనంసాక్షి):** తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన ఫిల్మ్ స్టూడియో ఏర్పాటుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ప్రముఖ సినీ నటుడు అజయ్ దేవగన్ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన అధికారిక నివాసంలో అజయ్ దేవగన్ సోమవారం కలిశారు. ఈ సందర్భంగా సినీ నిర్మాణంలో కీలకమైన యానిమేషన్, వీఎఫ్ఎక్స్ స్టూడియో, ఏఐ, ఇతర సదుపాయాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్టూడియో నిర్మాణాన్ని తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించాలని అజయ్ దేవగన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ స్థాయి స్టూడియో నిర్మాణంతో పాటు సినీ పరిశ్రమలో వివిధ విభాగాలకు అవసరమైన నిపుణులను అందుబాటులోకి తెచ్చేందుకు నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు అజయ్ దేవగన్ సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధికి తాము తీసుకుంటున్న చర్యలను, వివిధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను సీఎం రేవంత్ రెడ్డి అజయ్ దేవగణ్‌కు వివరించారు. తెలంగాణ రైజింగ్‌కు సంబంధించి మీడియా, సినిమా రంగాలకు ప్రచారకర్తగా ఉంటానని అజయ్ దేవగణ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# తెలంగాణలో క్రీడా రంగం అభివృద్ధి అద్భుతం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీలో మాజీ క్రికెటర్ కపిల్ దేవ్ ప్రశంస**



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం క్రీడా రంగం అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ప్రశంసించారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆయన అధికారిక నివాసంలో కపిల్ దేవ్ సోమవారం కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు, క్రీడాభివృద్ధికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం రేవంత్ రెడ్డి కపిల్ దేవ్ కు వివరించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు తెలంగాణలో క్రీడాభివృద్ధికి సంబంధించిన అన్ని విషయాల్లో తాను భాగస్వామినవుతానని కపిల్ దేవ్ ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఈ సందర్భంగా దక్షిణ కొరియాతో పాటు పలు దేశాల్లో తాము సందర్శించిన క్రీడా యూనివర్సిటీలు.. అక్కడి క్రీడా ప్రముఖులతో తమ భేటీల వివరాలను సీఎం రేవంత్ రెడ్డి కపిల్ దేవ్‌కు తెలిపారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

**హైకోర్టులో రేవంత్‌రెడ్డి క్వాష్ పిటిషన్..**

# తీర్పు రిజర్వ్

**హైదరాబాద్(జనంసాక్షి):** హైకోర్టులో సీఎం రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై వాదనలు పూర్తయ్యాయి. పార్లమెంట్ ఎన్నికల ప్రచార సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు భాజపా నేత వాసం వెంకటేశ్వర్లు రేవంత్‌రెడ్డిపై పరువు నష్టం కేసు పెట్టారు.కింది కోర్టులో ఉన్న కేసును కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి తరఫు న్యాయవాది కోర్టును కోరారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది.మరోవైపు ఖాజాగూడలో రూ.వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ప్రభుత్వ భూమిలో బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారంటూ పిటిషనర్లు వాదనలు వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం సోహిణి బిల్డర్స్‌తోపాటు మరో నలుగురికి నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.

# ప్రతీ నియోజకవర్గానికో ఇంటిగ్రేటెడ్ స్కూల్

రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం. తెలంగాణ స్కింలు దేశానికి ఆదర్శం. హరీష్ రావువి తప్పుడు ప్రచారాలు. ఇది పేదల ప్రభుత్వం అన్నారు. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. జుక్కల్ నియోజక వర్గంలో రూ.165 కోట్లతో పూర్తి స్థాయి రోడ్లు నిర్మిస్తాం. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి అయితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగోలేకపోయినా అభివృద్ధి పనులు చేస్తున్నాం. విద్యా, వైద్యంపై దృష్టిపెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సహకారంతో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం. నియోజక వర్గంలో వారం రోజుల్లో రూ. 20 కోట్ల వ్యయంతో 6 సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ నేతలు విమర్శలుమానాలని లేకుంటే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. అదేపనిగా విమర్శలు చేస్తే వారి అరాచకాలు ప్రజలు మరచిపోరని అన్నారు. అందుకే వారు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. వివిధ స్కామ్‌లు చేసి ప్రజలను, తెలంగాణను దగా చేశారని అన్నారు.

# మహిళా స్వయంసహాయక గ్రూపుల బీమాపథకం పొడిగింపు

**హైదరాబాద్(జనంసాక్షి):** మహిళా స్వయం సహయక సభ్యుల ప్రమాద బీమా పథకంపై తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సభ్యుల ప్రమాద బీమా పథకాన్ని 2029 వరకు పొడిగించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసింది. స్త్రీ నిధి ద్వారా బీమా అమలుని కొన సాగించాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎ న్. శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు- తర్వాత అమల్లోకి ప్రమాద బీమా వచ్చింది.ప్రమాదవశాత్తూ మరణించిన సభ్యులకు రూ.10 లక్షల వరకు బీమాని ప్రభుత్వం అందజేస్తోంది.

# రాష్ట్రాన్ని హరితవనం చేద్దాం



ఒక మొక్కను నాటాలని దేశ ప్రధాని పిలుపునిచ్చారని, ప్రధాని పిలుపును సాదరంగా ఆహ్వానిస్తూ ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో రెండు మొక్కలు నాటలని పిలుపునిచ్చారు. అమ్మలు కూడా పిల్లల పేరుతో మొక్కను నాటాలని, ప్రతీ ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటాలని, మీ పిల్లల్లాగే నాటిన మొక్కలను సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోతుందని అన్నారు మహిళలను ప్రోత్సహిస్తూ మా ప్రభుత్వం ముందుకు వెళుతోందని, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను ఆడబిడ్డలకు అప్పగించామని, ఆర్టీసీలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాకుండ, ఆర్టీసీకి వెయ్యి బస్సులను అద్దెకు ఇచ్చేలా ప్రోత్సహించి వారిని బస్సులకు యజమానులను చేశామని తెలిపారు హైటెక్ సిటీలో విప్రో, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఉండేచోట మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేసుకునే సదుపాయం కల్పించామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, పట్టణ ప్రాంతాల్లో మహిళలు కూడాను మహిళా సంఘాల్లో చేరేలా కృషి చేయాలన్నారు. ఈ ఏడాది మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్లు రుణాలు అందించామని తెలిపారు. అన్ని రంగాల్లో ఆడబిడ్డలను ముందు భాగాన నిలపాలని ప్రయత్నిస్తున్నామని, ఇందిరమ్మ రాజ్యంలో ఆడ బిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహిళా రిజర్వేషన్ రాబోతోందని, వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 ఎమెల్యే సీట్లు ఇచ్చేబాధ్యత నేను తీసుకుంటానాని ముఖ్యమంత్రి తెలిపారు. అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ వృక్షో రక్షిత రక్షితః చెట్లను పెంచడం ద్వారా మనల్ని మనం రక్షించుకోవడం జరుగుతుందని, జీవవైవిధ్యన్ని కాపాడుకోగలు గుతామని అన్నారు. చెట్లను పెంచడం ద్వారా వర్షాలు సకాలంలో కూరుస్తాయని, వంద శాతం మొక్కలు నాటేందుకు కృషి చేయాలని, భౌగోళిక పరిస్థితి మెరుగుపడే విధంగా రాష్ట్రమంతా విరివిగా వనాలు పెంచాలని, అందుకు అందరూ భాగస్వాములు కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేంనరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్, కమిషనర్ కర్ణన్, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, అధికారులు పాల్గొన్నారు...

# జాతీయ,అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు అవకాశమివ్వండి

**- ఖేలో ఇండియా గేమ్స్ తెలంగాణలో నిర్వహించండి**
**- క్రీడాభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించండి**
**- ఒలింపిక్స్‌లో రెండు గేమ్స్ తెలంగాణలో నిర్వహించండి..**
**- క్రీడాకారులకు రైలు ప్రయాణ ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించండి**
**- కేంద్ర క్రీడల శాఖ మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి**



**ఢిల్లీ(జనంసాక్షి):** ఖేలో ఇండియా గేమ్స్-2026ను తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ ఎల్. మాండవీయకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియాతో పాటు జాతీయ క్రీడలు, జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. కేంద్ర మంత్రి మన్‌సుఖ్ ఎల్.మాండవీయను ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఖేలో ఇండియా కింద క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడాకారుల శిక్షణ, క్రీడా నిపుణులఎంపిక ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. భువనగిరిలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రాయగిరిలో స్విమ్మింగ్ పూల్, మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, హైదరాబాద్ హకీంపేట్ లో అర్చరీ రేంజ్, సింథటిక్ హాకీ ఫీల్డ్, ఎల్.బి.స్టేడియంలో స్క్వాష్ కోర్టు, నేచురల్ ఫుట్‌బాల్ ఫీల్డ్ అభివృద్ధి, సింథటిక్ ట్రాక్, గచ్చిబౌలిలో హాకీ గ్రౌండ్ నవీకరణ, నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణాలకు రూ.100 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే క్రీడా వసతుల మెరుగుకు అన్నివిధాలా కృషి చేస్తోందని... కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం ఇవ్వాలని సీఎం కోరారు. 2036లో దేశంలో నిర్వహించే ఒలింపిక్స్‌లో కనీసం రెండు ఇవెంట్లు తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గతంలో మాదిరే రైలు ప్రయాణాల్లో ఛార్జీ రాయితీ ఇవ్వాలని సీఎం కోరారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏ.పి.జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, కేంద్ర పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

**గ్రూప్-1పై ముగిసిన విచారణ**

# తీర్పు రిజర్వ్

ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ మాత్రం పూర్తి చేయొచ్చని హైకోర్టు టీజీపీఎస్సీని ఆదేశించింది.సిట్టింగ్ జడ్జి లేదా కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేయించాలి : హైకోర్టుకు మే నెలలో వేసవి సెలవు ఉండటంతో నెల రోజుల తర్వాత ఈ పిటీషన్లపై మరోసారి విచారణ ప్రారంభమైంది. న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర రావు విచారణ నిర్వహించారు. విడతల వారీగా జరిగిన విచారణలో ఇరువైపుల న్యాయవాదులు సుదీర్ఘ వాదనలు వినిపించారు. మూల్యాంకనం, పరీక్షా కేంద్రాల కేటాయింపు, మెయిన్స్‌కు హాజరైన అభ్యర్థుల సంఖ్య, అభ్యర్థుల మార్కుల వివరాలు ఇలా చాలా అంశాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని పిటీషనర్ల తరపు సీనియర్ న్యాయవాదులు వాదించారు. గ్రూప్-1 అక్రమాలపై సిట్టింగ్ జడ్జి లేదా కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేయించాలని పిటీషనర్ల తరపు న్యాయవాదులు కోర్టును కోరారు.ఎక్కడ కూడా తెలుగు భాష పట్ల వివక్ష లేదు : ఉద్యోగాలకు ఎంపికవని అభ్యర్థులు అపోహలతో పిటీషన్లు దాఖలు చేశారని, పారదర్శకంగా మూల్యాంకనం జరిగిందని టీజీపీఎస్సీ తరపు సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి కోర్టుకు తెలిపారు. నిబంధనల ప్రకారమే పరీక్షా కేంద్రాల కేటాయింపు జరిగిందని వాదించారు. ఎంత మంది పరీక్షకు హాజరయ్యారనే విషయంలో నామినల్ రోల్స్‌తో పాటు అభ్యర్థుల వేలిముద్రలను పరిగణలోకి తీసుకొని పూర్తి వివరాలు వెల్లడించామని అన్నారు. తెలుగులో మెయిన్స్ రాసిన అభ్యర్థులు తక్కువ సంఖ్యలో గ్రూప్-1కు ఎంపికయ్యారని, ఇంగ్లిష్‌లో రాసిన వాళ్లు తమ ప్రతిభ ఆధారంగానే గ్రూప్-1కు ఎంపికయ్యారు తప్పితే టీజీపీఎస్సీకి ఎక్కడ కూడా తెలుగు భాష పట్ల వివక్ష లేదని కోర్టుకు తెలిపారు.వాదనలు మిగిలి ఉంటే రాతపూర్వకంగా సమర్పించాలి : గ్రూప్-1 నియామకాలపై ఉన్న స్టేను తొలగించాలని ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటీషన్‌లపైనా వాదనలు ముగిశాయి. సంవత్సరాల తరబడి కష్టపడి ఉద్యోగం సాధించినా కోర్టు కేసుల వల్ల సకాలంలో నియామకాలు జరగడంలేదని ఇంప్లీడ్ పిటీషనర్ల న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. తక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థులు వేసిన పిటీషన్ల వల్ల ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వకపోవడం వల్ల నష్టం జరుగుతోందని వాదించారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. వాదనలు మిగిలి ఉంటే రాతపూర్వకంగా సమర్పించాలని జడ్జి తెలిపారు.



# కాళేశ్వరంపై నివేదిక పూర్తి!

భాగంగా ఇప్పటి వరకు మొత్తం 115 మందిని కమిషన్ ప్రశ్నించి, వాంగ్మూలాలను నమోదు చేసింది. అంతేకాకుండా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులపై ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అందించిన వివరాలను కూడా క్రోడీకరించి పూర్తి నివేదికను సిద్ధం చేసి.. ఈ నెలాఖరు కల్లా ప్రభుత్వానికి అందించనుంది

# ఈ నెల 10న మంత్రివర్గ సమావేశం

మధ్యాహ్నం రూ.2 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

# పేదవారి కష్టాలు తీర్చేది ఇందిరమ్మ ప్రభుత్వమే..

కృష్ణారావు పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేశారన్నారు. తన కోసం రూ.2 వేల కోట్లతో హైదరాబాద్‌లో ప్రగతి భవన్ నిర్మించుకున్నారని విమర్శించారు.

# బ్రిక్స్ అనుకూల దేశాలకు ట్రంప్ వార్నింగ్

వచ్చాయి. ఈనేపథ్యంలోనే ట్రంప్ స్పందించినట్లు తెలుస్తోంది. మస్క్ గాడి తప్పాడు.. కొత్త పార్టీ ప్రకటనపై ట్రంప్ ఫైర్ మరోవైపు, ప్రపంచదేశాలతో ట్రేడ్ డీల్స్ అంశం పైనా ట్రంప్ పోస్ట్ చేశారు. వాణిజ్య చర్చలకు సంబంధించి సోమవారం నుంచి (అమెరికా కాలమానం ప్రకారం) పలు దేశాలకు లేఖలు పంపించనున్నట్లు తెలిపారు. కొత్త టారిఫ్‌లు, అమలు తేదీని అందులో స్పష్టంగా పేర్కొన్నట్లు వెల్లడించారు. మరోవైపు, ఈ నూతన వాణిజ్య సుంకాల తాత్కాలిక నిలిపివేతను అగ్రరాజ్యం మరికొన్ని రోజులు పొడిగించింది. తొలుత జులై 9 డెడ్‌లైన్ ఉండగా.. తాజాగా ఆగస్టు 1 నుంచి నూతన టారిఫ్‌లను అమలుచేయనుంది. ఈమేరకు అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ ధ్రువీకరించారు. దీంతో అగ్రరాజ్యంతో వాణిజ్య చర్చల కోసం ఇతర దేశాలకు మరింత సమయం లభించినట్లయ్యింది. "ప్రస్తుతం అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య ఒప్పందాలను నిర్ణయించే పనిలో నిమగ్నమై ఉన్నారు. అందువల్ల కొత్త టారిఫ్‌లు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయి" అని ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో లుట్నిక్ వెల్లడించారు.

# ఉమ్మడి జిల్లాలకుపార్టీ ఇన్‌చార్జీల నియామకం

కార్యదర్శులను టీ-పీసీసీ చీఫ్ నియమించిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఉమ్మడి జిల్లా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లుగా వంశీచంద్ రెడ్డి - ఖమ్మం, సంపత్ కుమార్ - నల్లగొండ, అడ్లూరి లక్ష్మణ్ - వరంగల్,పొన్నం ప్రభాకర్ - మెదక్, జగ్గారెడ్డి - హైదరాబాద్, కుసుమ కుమార్ - మహబూబ్‌నగర్, అనీల్ యాదవ్ - ఆదిలాబాద్, అద్దంకి దయాకర్ - కరీంనగర్, అజ్మతుల్లా హుస్సేన్ - నిజామాబాద్‌కు నియమితులయ్యారు.

# సీఎం రేవంత్‌వి అన్నీ అబద్ధాలే..

కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు- తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్దిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు- ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు. సిగ్గు శరం ఉన్నోడు అయితే ఈపాటికి బకెట్ నీళ్లలో మునిగి ఆత్మహత్య చేసుకునేవాడు. రేవంత్ రెడ్డికి సిగ్గు,శరం, మానం, ఇజ్జత్ లేదు కాబట్టే పట్టించుకోవడం లేదు.. రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి ప్లేటు- ఫిరాయించాడు. రూ. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రూ. 12 వేల కోట్లకు మాత్రమే పరిమితం చేసిండు. కానీ మొత్తం రుణమాఫీ చేశానని గప్పాల్ కొట్టు-కుంటు-న్నాడు.. కెసిఆర్ బిచ్చమేసినట్టు- ఒక్క పంటకే ఎకరాకు పదివేలు ఇస్తున్నాడని.. నేను అధికారంలోకి వస్తే రెండు పంటలకు ఎకరాకి 15000 రైతు భరోసా ఇస్తానని చెప్పి అన్నదాతలను రేవంత్ నిలువునా మోసం చేశాడు.. అత్తకు నెలకు 4000, కోడలకు నెలకు 2500 ఇస్తానని మాటతప్పిండు.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు 100 సీట్లు- గెలుస్తామని చెప్పుకుంటున్నాడు.. అందుకే వంద కాదు వాని బొంద అన్నా.. ఢిల్లీకి పోతే దొంగల్లాగా చూస్తున్నారు, చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్లాగా చూస్తున్నారని ఎవరైనా ముఖ్యమంత్రి చెప్పుకుంటాడా?.. ఎన్టీఆర్ ,చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ,రోశయ్య, కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రులను చూసిన ప్రజలు రేవంత్ రెడ్డిని చూసి ఛీ అనుకుంటున్నారు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే డ్రైనేజీ కంపు, గబ్బు మాటలు, గబ్బు వ్యవహారాలు.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు- మాట్లాడడం న్యాయమా?.. తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చునే భాగ్యం రేవంత్ రెడ్డికి రావడానికి కారణం కేసీఆర్ కాదా?అన్నారు. కెసిఆర్, బీఆర్ఎస్ లేకపోతే గులాబీ జెండా ఎగరకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేదా?.. హరీష్ రావు దగ్గర రేవంత్ రెడ్డి శిష్యరికం చేసిండు. హరీష్ రావు మంత్రి అయినప్పుడు ఇదే తెలంగాణ భవన్ ముందు రేవంత్ డ్యాన్సులు కూడా చేశాడని అన్నారు.

# ముంబై దాడుల్లో నా పాత్ర ఉంది

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ముంబై పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు తహవ్వుర్ హుస్సేన్ రాణా నేరాంగీకరణ జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం అతను ఎన్ఐఏ కస్టడీలో ఉన్నారు. ఈ సందర్భంగా తహవ్వుర్‌ను ఎన్ఐఏ అధికారులు విచారిస్తున్నారు. విచారణ సందర్భంగా అతడు ముంబై ఉగ్రదాడి వెనుక తన పాత్రను అంగీకరించినట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా ఇండియా టుడే వెల్లడించింది. ఢిల్లీలోని తీహార్ జైలులో ఎన్ఐఏ కస్టడీలో ఉన్న తహవ్వుర్ విచారణలో.. తాను పాకిస్థాన్ సైన్యానికి నమ్మకమైన ఏజెంట్‌ను అని చెప్పినట్లు- సదరు నివేదిక వెల్లడించింది. అంతేకాదు తాను, తన స్నేహితుడైన డేవిడ్ హెడ్లీకి పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో సంబంధాలు ఉన్నట్లు- కూడా అంగీకరించినట్లు- సదరు వర్గాలు తెలిపాయి. ఈ ఉగ్ర సంస్థ ప్రధానంగా గూఢచారి నెట్‌వర్క్‌గా పనిచేస్తుందని కూడా రాణా ఎన్ఐఏకి చెప్పినట్లు సమాచారం. ముంబై పేలుళ్ల కేసులో రాణా ప్రధాన నిందితుడు. అతడు పాకిస్థాన్ సంతతికి చెందిన కెనడా పౌరుడు. ముంబై ఉగ్రదాడి కుట్రదారు డేవిడ్ కోల్‌మాన్ హెడ్లీతో తహవూర్ రాణాకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇద్దరూ కలిసి ఉగ్రదాడికి ప్రణాళిక రచించారు. దాడి అనంతరం అమెరికాకు పారిపోయాడు. 2009లో రాణాను అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి అమెరికాలోని జైలులో శిక్ష అనుభవిస్తున్న రాణాను అగ్రరాజ్యం ఇటీవలే భారత్‌కు అప్పగించింది. ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీ లో ఉన్నారు.

# సుంకాల యుద్ధంలో విజేతలు ఉండరు

**బ్రిక్స్ ఘర్షణ కోరుకోవట్లేదు..**
**ట్రంప్ టారీఫ్' బెదిరింపుపై చైనా స్పందన**

**బీజింగ్(జనంసాక్షి):** బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనపు టారిఫ్‌లు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై చైనా స్పందించింది. బ్రిక్స్ గ్రూప్ ఘర్షణ కోరుకోవడం లేదని స్పష్టం చేసింది. "టారిఫ్ విధింపు విషయంలో మా స్పందనలో ఏ మార్పు లేదు. సుంకాల యుద్ధంలో విజేతలు ఉండరు. రక్షణాత్మక వైఖరితో ముందుకువెళ్లలేం" అని చైనా పునరుద్ఘాటించింది.బ్రెజిల్ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతున్నవేళ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. "బ్రిక్స్‌లో అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే ఏ దేశానికైనా అదనంగా 10శాతం టారిఫ్‌లు విధిస్తాం. ఇందులో ఎలాంటి మినహాయింపులు ఉండవు" అని స్పష్టంచేశారు. ఈ సదస్సు సందర్భంగా భారత ప్రధాని మోదీ సహా పలువురు దేశాధినేతలు, ప్రతినిధులు అమెరికా విధానాలను ఉద్దేశిస్తూ సుంకాల అంశాన్ని వారు ప్రస్తావించినట్లు వార్తలు వచ్చాయి. ఈక్రమంలోనే ట్రంప్ స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. వాణిజ్య సుంకాల విషయంలో ట్రంప్ కఠినంగా వ్యవహరిస్తోన్న సంగతి తెలిసిందే. కొన్నాళ్లక్రితం చైనా-అమెరికాల మధ్య సుంకాల యుద్ధం నడిచింది. తర్వాత రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య ట్రేడ్ డీల్ కుదరడంతో అది కొద్దిమేర సమసిపోయింది. ఇదిలాఉంటే.. బ్రిక్స్ దేశాలు డాలర్‌తో ఆటలు ఆడాలనుకుంటే తాము వాణిజ్యంతో వారికి చెక్ పెడతామని గతంలో ట్రంప్ బెదిరింపులకు పాల్పడిన సంగతి తెలిసిందే. "బ్రిక్స్ ఓ చెడ్డ ప్రతిపాదనను తీసుకొచ్చింది. చాలామందికి అది ఇష్టం లేదు. ప్రస్తుతం దానిపై మాట్లాడటానికి కూడా వారు వెనుకాడుతున్నారు. డాలర్‌తో ఆడుకోవాలనుకుంటే చర్యలు తీసుకుంటాననే నా హెచ్చరికతో వారు భయపడ్డారు. మాకు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటే.. ఆయా దేశాల దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తా. ఒకవేళ వారు అది చేయాలనుకుంటే.. టారిఫ్‌లు విధించవద్దని నా దగ్గరకు వచ్చి వేడుకుంటారు. నా బెదిరింపులతో బ్రిక్స్ అంతమైంది" అని వ్యాఖ్యలు చేశారు. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలతో ఏర్పడిన బ్రిక్స్ కూటమిలో ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలు ఆ తర్వాత చేరిన సంగతి తెలిసిందే.

# ఎన్నికలొస్తేనే జనం గుర్తొస్తారా..?

ఎరువులు, యూరియా లభించట్లేదన్నారు. ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి అమలు చేయట్లేదని విమర్శలు గుప్పించారు.

# జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక మాకు ప్రతిష్టాత్మకం

**హైదరాబాద్(జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తమకు సవాల్ లాంటిదని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. అయితే ఇక్కడ గెలుపు లక్ష్యంఅ తమ వ్యూహాలు ఉంటాయని అన్నారు. బలమైన ప్రతిపక్షం ఉంటే ఉపఎన్నికల్లో అధికార పార్టీ గెలవదన్నారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలపై భాజపా ఫోకస్ చేయలేదని చెప్పారు. ఈసారి దృష్టి సారిస్తామని.. 25 రోజుల్లో పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీని ప్రకటిస్తామని తెలిపారు. .

# గొర్రెలు.. బర్రెలు ఇస్తే నేనేం చేసుకోవాలి?..

**కరీంనగర్ (జనంసాక్షి):** తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి అసంతృప్తి వ్యక్తం చేశారు. పదేళ్లలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?"అని అన్నారు.

# తెలంగాణలో బిఆర్ఎస్‌కు దిక్కులేదు

**అందుకే సెంటిమెంట్ రెచ్చగొట్టే యత్నం**

**కెటిఆర్ తీరుపై మండిపడ్డ విప్ ఆది శ్రీనివాస్**



**హైదరాబాద్, జూలై7 (జనంసాక్షి) :** తెలంగాణలో ఇక పుట్టగతులు లేవని గ్రహించిన బిఆర్ఎస్ మరోమారు సెంటిమెట్ అస్త్రంతో ప్రజలను రెచ్చగొట్టే పనిలో పడిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన దెబ్బకు భారత రాష్ట్ర సమితి తెలంగాణ విలవిల్లాడుతోందని అన్నారు. దీంతో దిక్కుతోచక సెంటిమెంట్ అస్త్రాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తోందని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితిని విమర్శిస్తే తెలంగాణను విమర్శించినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తూ రాష్ట్రంలో బిహార్ తరహా సంస్కృతిని తీసుకువస్తున్నారని ఆక్షేపించారు. అయితే భారత రాష్ట్ర సమితి నేతల ఆటలు సాగవన్నారు. భారత రాష్ట్ర సమితి వద్ద ఉన్న అన్ని అస్త్రాలు అయిపోయాయని అందుకే తెలంగాణ సెంటిమెంట్‌ను ముందుకు తెచ్చారని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల్లో ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకరని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో చర్చకు రమ్మని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ చేస్తే కేటీఆర్ పారిపోయారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న కేటీఆర్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అసభ్య పదజాలంతో తిడుతూ మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. మంత్రిగా పనిచేసిన వ్యక్తికి మాట్లాడే తీరు రాకపోతే ఎలా అన్నారు. తిట్ల దండకం మేమూ చేయగలమని అన్నారు.


# చిన్నారి హత్యను ఛేదించిన పోలీసులు

**చిన్నమ్మే హత్య చేసినట్లు గుర్తింపు**

**జగిత్యాల, జూలై7 (జనంసాక్షి) :** జగిత్యాల జిల్లా కోరుట్లలో చిన్నారి హితీక్ష (5) హత్య కేసులో మిస్టరీ వీడింది. చిన్నమ్మ మమతనే చిన్నారిని హతమా÷-చినట్లు పోలీసులు నిర్ధరించారు. తోడికోడలిపై కోపంతోనే ఐదేళ్ల చిన్నారి గొంతు కోసి ప్రాణాలు తీసినట్లు చెప్పారు. అనంతరం మృతదేహాన్ని బాత్రూమ్‌లో పడేసినట్లు- గుర్తించారు. నిందితురాలిని అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కోరుట్లలోని స్థానిక ఆదర్శనగర్ కాలనీలో ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారి కొద్దిసేపటి తర్వాత సమీపంలోని ఓ ఇంటి స్నానాల గదిలో విగతజీవిగా కనిపించడం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. మొదట ఆ ఇంటి యజమానిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. అతడికి ఫోన్ చేయగా తాను వరంగల్ జిల్లాలో ఉన్నట్లు చెప్పారు. స్థానికంగా ఉన్న వారే హత్యకు పాల్పడి ఉండచ్చన్న కోణంలో దర్యాప్తు చేపట్టారు. శనివారం రాత్రి 11 గంటలకు ఎస్పీ అశోక్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని వేకువజామున 4 గంటల వరకు క్షుణ్ణంగా పరిశీలించారు. మృతురాలి ఇంటి వద్ద ఉన్న ఓ సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించి, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు జరిపారు. జాగిలాలు ఘటనా స్థలం నుంచి చిన్నమ్మ ఇంటికే వెళ్లి ఆగాయి. ఆ దిశగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు చిన్నారిని ఆమె చిన్నమ్మే హత్య చేసినట్లు నిర్ధరించారు.

# నీ కొడుకయితే ఇలాగే చేసే వాడివా?


**భగవంతుడిని ప్రశ్నిస్తూ యువకుడి సూసైడ్ నోట్**



**సిరిసిల్ల, జూలై7 (జనంసాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ముదిరాజ్ వీధికి చెందిన దీటి రోహిత్ (23) అనే యువకుడు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు ముందు రోహిత్ ఓ సూసైడ్ నోట్ రాసి ఉంచాడు. అందులో అతను వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొంటున్న బాధలు, విఫలమైన ఆశల గురించి విచారం వ్యక్తం చేశాడు. 'నీ కొడుకు అయితే వాని తలరాత ఇలానే రాస్తావా?' అంటూ భగవంతుడిని ప్రశ్నిస్తూ వ్రాసిన వాక్యం, నోటులోని కేంద్ర బిందువుగా నిలిచింది. ఈ మాటలు అతని జీవితంలోని నొప్పిని, అసహనాన్ని చాటిచెప్పుతున్నాయి. నా కలలు కూలిపోయాయి...అని.. ఆత్మహత్యా లేఖలో రోహిత్ పేర్కొన్నాడు.. జీవితం పట్ల గల ఆశలు తారుమారైనట్టు- తాను చెబుతున్నాడు. తాను పలు ప్రయత్నాలు చేసినా జీవితం విజయవంతంగా సాగలేదని, జీవించడానికంటే చనిపోవడమే తక్కువ నొప్పిగా అనిపిస్తోందని రాసుకున్నాడు. సూసైడ్ నోట్ చివర్లో తన తుది కోరికను కూడా వ్యక్తం చేశాడు. తన మృతదేహాన్ని వారణాసి (కాశీ) ఘాట్‌లలో దహనం చేయాలని కోరుకున్నాడు. ఈ వాక్యం అతని ఆధ్యాత్మికత, అంతిమ శరణాగతి పట్ల ఉన్న గౌరవాన్ని చూపిస్తుంది. ఇక.. సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ప్రాథమికంగా ఇది వ్యక్తిగత కారణాలతో తీసుకున్న నిర్ణయంగా భావిస్తున్నప్పటికీ, మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన వేములవాడలోని యువతలో తీవ్ర కలకలాన్ని రేపింది. ఒక విద్యావంతుడు యువకుడు ఈ స్థాయిలో మానసికంగా విసిగిపోవడం చర్చనీయాంశమైంది. మానసిక ఆరోగ్యంపై సమాజం ఇంకా స్పష్టమైన చైతన్యం కలిగి ఉండాలన్న అవసరం స్పష్టమవుతోంది.

# యువతిని చంపి యువకుడి ఆత్మహత్యాయత్నం

**ఆస్పత్రిలో చావుబతుకుల మధ్య యువకుడు**



**హైదరాబాద్, జూలై 7 (జనంసాక్షి) :** ప్రేమ వ్యవహారం ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. తనను దూరంగా పెడుతోందన్నకోపంతో యువతని ప్రేమికుడు కత్తితో దారుణంగా హత్యచేశాడు. అనంతరం తనూ కత్తితో కోసుకున్నాడు. ఈ ఘటనలో యువతి ప్రాణాలు కోల్పోగా.. యువకుడు మృత్యువుతో పోరాడుతున్నాడు. ఈ ఘటన హైదరాబాద్ శివారులోని పటాన్‌చెరు డివిజన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రామచంద్రాపురం పీఎస్ పరిధిలోని బండ్లగూడ బాలాజీ నగర్‌లో యువతి రమ్య (23) కుటుంబసభ్యులు 8 ఏళ్లుగా నివాసం ఉంటున్నారు. రమ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతోంది. గత మూడేళ్లుగా ఆ యువతి, ప్రవీణ్ అనే యువకుడు ప్రేమించుకుంటున్నారు. కులాలు వేరు కావడంతో వారి వివాహానికి యువతి తల్లిదండ్రులు అంగీకరించలేదు. ఈ నేపథ్యంలోనే గత కొంత కాలంగా రెండు కుటుంబాల మధ్య గొడవలు జరుగుతు న్నాయి. ఈ క్రమంలో సోమవారం యువతి తల్లిదండ్రులు పనికి వెళ్లిన సమ యంలో ప్రవీణ్.. రమ్య ఇంటికి వచ్చా డు. పనులు ముగించుకొని యువతి తల్లిదండ్రులు ఇద్దరూ భోజనానికి ఇంటికి వచ్చే సరికి రమ్య, ప్రవీణ్ రక్తపు మడుగులో పడి ఉన్నారు. ప్రవీణ్ కొన ఊపిరితో ఉండడంతో బీరంగూడలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీ-మ్ సా యంతో వివరాలు సేకరించారు. యువ తిని హత్య చేసిన అనంతరం యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడా? ఇంకేమైనా కారణం ఉందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

# తోటలో దాచిన గంజాయి పట్టివేత



**భద్రాచలం, జూలై7 (జనంసాక్షి) :** అశ్వరావుపేట, దమ్మపేట మండలాల సరిహద్దు గ్రామమైన అచ్యుతాపురం సమీపంలోని ఓ ఆయిల్ పామ్ తోటలో సోమవారం ఉదయం భారీగా గంజాయి ప్యాకెట్లను పట్టుకున్నారు. రవాణాకు సిద్ధం చేసి దాచిటనట్లుగా గుర్తించారు. పక్కా సమాచారంతో దాడి చేసి పట్టుకున్నారు. ఆయిల్‌పామ్ తోటను ఆనుకొని ఉన్న పంట కాలువలో గుర్తుతెలియని వ్యక్తి 44 ప్యాకెట్ల గంజాయిని దాచి ఉంచాడు. ఆదివారం రాత్రి భారీగా వర్షం కురవడంతో.. కాలువలో ప్యాకెట్లు పైకి తేలాయి. ఉదయాన్నే తోటలోకి వచ్చిన యజమాని పంట కాలువలో ప్యాకెట్లను గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అశ్వరావుపేట సీఐ నాగరాజు, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ప్యాకెట్లు అక్కడికి ఎలా వచ్చాయి? ఎవరు తీసుకువచ్చారు అనే అంశాలపై విచారణ సాగిస్తున్నారు. వీటి విలువ సుమారు రూ.50 లక్షలు ఉంటుందని తెలిపారు.

# గవర్నర్ పర్యటనతో విద్యార్థి నేతల అరెస్ట్

**వరంగల్, జూలై7 (జనంసాక్షి) :** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సోమవారం వరంగల్ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా కొంత ఉద్రిక్తత ఏర్పడింది. కాకతీయ యూనివర్సిటీ- 23వ స్నాతకోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థి సంఘాల నేతలను ముందస్తుగా వరంగల్ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. గవర్నర్ పర్యటనను అడ్డుకుంటారన్న అనుమానంతో ఆదివారం అర్ధరాత్రి పలువురు విద్యార్థి సంఘాల నేతలను అరెస్ట్ చేశారు. వారిని కాకతీయ యూనివర్సిటీలోని పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. విద్యార్థి సంఘాల నేతలను అరెస్ట్ చేయడంతో వరంగల్ జిల్లాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు మీడియాతో మాట్లాడారు. తమను అక్రమంగా నిర్బంధించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**నిర్మల్ రూరల్, జూలై7 (జనంసాక్షి) :** ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని బి జె ఎల్పి నేత,నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు.నిర్మల్ జిల్లా లక్ష్మణ్ చందా మండలం బోరీగావ్ గ్రామంలో బస్టాండ్ వెనక గల 3 ఎకరాల ప్రభుత్వ భూమిలో పల్లె ప్రకృతి వనంకు కేటాయించగా,కొందరు అధికార పార్టీకి చెందిన వ్యక్తులు రాత్రికి రాత్రి ప్రకృతి వనంలోని చెట్లను తొలగించి,కబ్జాకు పాల్పడ్డారు.విషయం తెలుసుకున్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి,సోమవారం ఘటనా స్థలాన్ని పరిశీలించారు.అనంతరం అధికారులను ఆదేశించి కబ్జాకు పాల్పడ్డ వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిన్నయ్య, నాయకులు అడ్వాల రమేష్,మాజీ ఎంపీటీసీలు ఓస రాజేశ్వర్,సురేష్, మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి, అట్ల రాంరెడ్డి,లక్ష్మణ్, పోశెట్టి,వేణు గౌడ్, మోహన్, మోహన్ రెడ్డి, గంగాధర్, ప్రవీణ్, సంతోష్, భాస్కర్,శ్రీనివాస్,అమర్ సింగ్, శ్రీను, నారాయణతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కాటమయ్య రక్షా కిట్ల ద్వారా ప్రమాదాల నివారణ

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి, జులై 7 (జనంసాక్షి) :** గీత కార్మికుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షా కిట్ల ద్వారా 80శాతం వరకు ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్రావు, హరికృష్ణ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం లతో కలిసి గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గౌడ కులస్తుల సంక్షేమంలో భాగంగా కాటమయ్య రక్షా కిట్లను పంపిణీ చేస్తుందని తెలిపారు. కాటమయ్య రక్షా కిట్ల ద్వారా 80 శాతం వరకు ప్రమాదాలు తగ్గాయని, కాటమయ్య రక్షా కిట్లపై శిక్షణ పూర్తి చేసుకొని అర్హత పొంది 19 మంది గౌడ కులస్తులకు కిట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. గౌడ కులస్తులు కాటమయ్య రక్షా కిట్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆబ్కారీ- మద్యనిషేధ శాఖ సి.ఐ. సమ్మయ్య, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సురేష్, నరేష్, శ్రీధర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతాన్ని చుట్టుముట్టిన 25వేల కేంద్ర బలగాలు

**ఛత్తీస్‌గఢ్ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో టెన్షన్ టెన్షన్**

**కేంద్ర బలగాలు వెంటనే వెనక్కిరావాలి**

**పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్**

**హైదరాబాద్, జూలై 7 (జనంసాక్షి) :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నేషనల్ పార్క్ అడవీ ప్రాంతాన్ని 25,000 మంది కేంద్ర భద్రతా బలగాలు ముట్టడించాయని, నేషనల్ పార్క్ ఏరియాలో మావోయిస్టు పార్టీ అగ్రనేత మాడవి హిడ్మ, దేవాను లక్ష్యంగా చేసుకొని బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం ఉందని పౌరహక్కుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావు తెలిపారు. కగార్ పేరుతో ఇప్పటికీ జనవరి ఒకటి నుండి 560 మందిని ఎన్‌కౌంటర్ పేర కాల్చి చంపి రాజ్యాంగ ఉల్లంఘనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాల్పడుతున్నాయని తెలిపారు. 25వేల మంది కేంద్ర బలగాలు వెంటనే వెనక్కి రావాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులు సజీవంగా పట్టుబడి ఉంటే వెంటనే కోర్టులో హాజరుపరచాలని, మాడవి హిడ్మా, దేవలను లక్ష్యంగా చేసుకుని కేంద్ర బలగాలు అడవిన్ని చుట్టుముట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, రాజ్యాంగ హక్కులను ఉల్లంఘిస్తూ పెసా, అటవీ చట్టాలను కాలరాస్తోందని, ఎవరైనా మావోయిస్టు పట్టుబడి ఉంటే వెంటనే కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేశారు.

**అక్కడ గణపతి ఉన్నాడా? : ప్రొఫెసర్ హరగోపాల్**



ఇంద్రావతి నేషనల్ పార్క్ ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతంలో 30 వేల మంది కేంద్ర పోలీసు బలగాలు, చత్తీస్గడ్ రాష్ట్ర పోలీసులు మావోయిస్టులను ఆదివాసీలకు చుట్టుముట్టి ఫైరింగ్ చేస్తున్నారని ప్రొఫెసర్ హరగోపాల్ తెలిపారు. బస్తర్ ఐజీ సుందర్ రాజ్ మావోయి స్టులను లొంగిపొమ్మని హెచ్చరికలు చేస్తున్నాడని, చావుకు సిద్ధం కండని మాట్లాడుతున్నారని, గణపతి, హిడ్మా వంటి నాయకులు ఉన్నారని ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, హక్కుల సంఘాలు వామపక్ష పార్టీలు, మేధావులు ఈ మారణహోమం పై తక్షణమే స్పందించాలని, పోలీసులు చట్టం, రాజ్యాంగం ప్రకారం మెదలకుండా ,హత్యలు చేయడం,హత్య చేస్తామని హెచ్చరించడం ప్రజాస్వామ్య వ్యతిరేకమని, రాజ్యాంగ విరుద్ధమని, వెంటనే కేంద్ర ప్రభుత్వం ఈ కాల్పులు ఆపివేయడానికి అన్ని వర్గాల వారు స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

# వందే భారత్ రైలు మంచిర్యాలలో ఆపండి

**రైల్వే జీఎంకి బీజేపీ వినతి**



**మంచిర్యాల ప్రతినిధి జూలై 7 (జనంసాక్షి) :** వందే భారత్ రైలు మంచిర్యాలలో నిలుపుదల చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే ఇంచార్జ్ జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్ కు వినతి పత్రం అందజేశారు. సోమవారం నాడు మంచిర్యాల రైల్వే స్టేషన్ కు సౌత్ సెంట్రల్ రైల్వే ఇంచార్జ్ జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్ వచ్చిన సందర్భంగా బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, బీజేపీ నాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ...సికింద్రాబాద్- నాగ్ పూర్ మధ్య నడిచే వందే భారత్ రైలుకు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఇవ్వాలని కోరారు. మంచిర్యాల రైల్వే స్టేషన్ ఎన్ఎస్‌జీ-3 కేటగిరీ లో ఉంది ఏడాదికి 23 కోట్ల రూపాయల పైగా ఆదాయం, 13 లక్షలకు పైగా ప్రయాణికులు వెళ్తున్నప్పటికీ ఇక్కడ వందే భారత్ రైలు మాత్రం స్టాప్ ఇవ్వలేదని వారికి వివరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్, ముల్కల్ల మల్లారెడ్డి, పురుషోత్తం జాజు, బియ్యాల సతీష్ రావు, తుల ఆంజనేయులు, ఆకుల అశోక్ వర్ధన్, రాపర్తి వెంకటేశ్వర్లు, జోగుల శ్రీదేవి, రాకేష్ రెన్వ, బింగి ప్రవీణ్, నాగుల రాజన్న, బోయిని దేవేందర్, అర్జకొండ శ్రీనివాస్, దేవరకొండ వెంకన్న, బింగి సత్యనారాయణ, మేడికొండ శ్రీనివాస్, తరుణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళికతో చర్యలు చేపట్టాలి

**టీబీ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి**

**తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ..**




**వరంగల్ ప్రతినిధి, జూలై 7(జనంసాక్షి):** క్షయ (టీబీ) వ్యాధి నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళికతో కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ, వరంగల్ జిల్లాలలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి నిర్మూలనకు తీసుకుంటున్న చర్యల తీరుతెన్నులపై రెండు జిల్లాల కలెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో గవర్నర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ టీబీ వ్యాధి నిర్మూలనకు ఇరు జిల్లాల కలెక్టర్లు, రెడ్ క్రాస్ సొసైటీ సమన్వయంతో పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. దేశంలో టీబీ వ్యాధి నిర్మూలననే లక్ష్యంగా ప్రధాని టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం తీసుకువచ్చారని అన్నారు. టీబీ వ్యాధి నిర్మూలనకు స్క్రీనింగ్ క్యాంపులను విస్తృతంగా నిర్వహించి టీబీ కేసులను గుర్తించాలన్నారు. ప్రజల్లో టీబీ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలన్నారు. టీబీ నిర్మూలనకు చేపడుతున్న కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలన్నారు. టీబీ నిర్మూలన కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ సొసైటీ భాగస్వామ్యం కావాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన పేషెంట్లకు దాతల ద్వారా పోషక ఆహార కిట్లను దాతల ద్వారా అందించాలన్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 2,04,979 మంది హై రిస్క్ గ్రూపులో ఉన్నారని, అందులో 5,389 మందిని ఇప్పటివరకు పరీక్షలను నిర్వహించడం జరిగిందని, ఇందులో 176 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 594 మంది క్షయ వ్యాధిగ్రస్థులను గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో జూన్ 2వ తేదీ నుండి టీబీ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌లి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో 1.98 లక్షల మంది హై రిస్క్ గ్రూపులో ఉన్నారని, వీరందరిని స్క్రీనింగ్, ఎక్స్ రే చేసి లక్షణాలు ఉన్నవారికి తెమడ పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 6923మంది కి స్క్రీనింగ్ పరీక్షలు చేయగా, ఇందులో 1389 మందికి ఎక్స్ రే పరీక్షలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎక్స్ రే పరీక్షలలో ప్రభుత్వ వైద్యశాలలతో పాటు ప్రైవేటు ఆసుపత్రులనూ భాగస్వామ్యం చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి తో పాటు పీఎంఎస్ఎస్వై , పరకాలలో ఏరియా ఆసుపత్రి, హనుమకొండలో టీబీ ఆసుపత్రి ఉన్నాయన్నారు. హనుమకొండలోని టీబీ ఆసుపత్రి, పరకాలలోని ఏరియా ఆసుపత్రిలో టీబీ నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 720మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాకు రూ. 60వేలు, వరంగల్ జిల్లాకు రూ. 40వేలను టీబీ పేషెంట్లకు పోషకాహార కిట్లను అందించేందుకు ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుడా ఛైర్మెన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, అదేవిధంగా డాక్టర్ వాసవి రాకేష్ రెడ్డి దంపతులు హనుమకొండ జిల్లాకు రూ. 50 వేలను, డాక్టర్ వంగ హేమంత్ రెడ్డి రూ.20వేలను రాష్ట్ర గవర్నర్ సమక్షంలో కలెక్టర్లకు అందజేశారు.ముందుగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్షా సమావేశానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ విచ్చేయగా హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు ఓరుగల్లు యొక్క ప్రత్యేకతను గుర్తుండేలా వరంగల్ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన జి ఐ ట్యాగ్ పొందిన చెపాట మిర్చి, కాకతీయుల కళా తోరణం దేవత ప్రతిబింబించిన ప్రసిద్ధ వరంగల్ చేనేత దర్రి జ్ఞాపికను అందచేశారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అడిషనల్ కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, హనుమకొండ వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, డిఎంహెచ్వోలు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, రెడ్ క్రాస్ సొసైటీ నుండి డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ.వి. శ్రీనివాస్ రావు, బిల్లా రమణారెడ్డి, ప్రభుత్వ వైద్య అధికారులు డాక్టర్ మోహన్ దాస్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సునీత, డాక్టర్ ఆచార్య, ఇతర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# నాలుగు దశాబ్దాల చీకటి వెలుగులు




ఉత్తర తెలంగాణలోని మారుమూల గ్రామం నుంచి తన నడక ప్రారంభించి,ఉద్యమాల వెలుగులో, బొగ్గు బాయి పనికి వచ్చాడు. బాయి మీద అధికారులు,గ్రామాలలో దొరల పెత్తనం ఒక్క తీరుగనే ఉందని తన కలం ద్వారా నాలుగు దశాబ్దాలుగా వేల్పుల నారాయ ణ అక్షరాలను సంధిస్తున్నాడు. ఇటీవల"వెలుగుల వెనుక"అంటూ మరో కథల సంపుటిని జనం పైకి వదిలాడు. పని పాట, ఆట, మాట,రచన, నటన, అనుభవం నుంచి వస్తే అద్భుతంగానూ, మనసుకు హత్తుకునేదిగాను ఉంటుంది. అదే "వెలుగుల వెనుక" కథల్లోనూ జరిగింది. మృత్యువుతో సమరం చేస్తూ... బొగ్గు ఉత్పత్తిని సాధించి, సంపద కూడ పెట్టిన బొగ్గు గని కార్మికుడికి కడుపునిండా బువ్వ, కంటి నిండా నిద్ర, శ్రమకు తగిన జీతం ఇయ్యరు. చట్టాలు అధికారులకే చుట్టాలు.

కారులో, ఫ్యాన్ కింద,ఏ సీ గదుల్లో కూర్చుని అధికారం చలాయి ంచే, బాయి దొరలకు కార్పొరేట్ సంస్థలకు దీటుగా సౌకర్యాలు ఉన్నాయి. సకల సమస్యలకు నిలయంగా కార్మిక వాడలు నిర్మించ బడి ఉన్నాయి. "మృత్యు కుహారాల్లాంటి" బొగ్గు గనుల్లో నిత్యం రక్తమోడుతూ కార్మికులు పనిచేస్తూనే ఉన్నారు. కానీ ప్రమాదాల్లో మరణాలు, అంగవైకల్యం సర్వసాధారణమే. యజమాన్యానికి కార్మికుల ప్రాణాలు, ఆరోగ్యం కంటే ఉత్పత్తిపైనే ధ్యాస ఎక్కువ. పని స్థలాల్లో ప్రమాదం పొంచి ఉందని చెప్పిన, అధికారులకు వినబడదు. గని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన సందర్భాల్లో కార్మికుల్లోంచి తన్నుకు వచ్చే ఆగ్రహం, యాజమాన్యానికి- కార్మికులకు మధ్య "అగ్గిరాజుకునే" తీరు బాగా వివరించారు.

కోల్ బెల్ట్ చుట్టూ ఉన్న గ్రామాలలో భూస్వాములు ఆధిపత్యం, అరాచకాలను ఎదిరించే ప్రజల అంతమొందించడానికి మద్యం, ధనం, స్త్రీలను ఎరవేసి పోలీసులను ఎలా లోబర్చుకునేది, "ఉద్య మ కెరటాలను" కాల్చివేసిన సంఘటనలను వివరించారు.

"మోదుకు పూలు అగ్ని పూలై"వర్షిస్తాయని చెప్పుకురావడం బాగుంది. గ్రామీణ ప్రజల జీవనం, దొరల అజమాయిషి,ప్రజల కష్టాలు, విప్లవోద్యమం, ప్రజా దర్బార్, శిక్షలు,ప్రేమ, ఎదురు కాల్పులు కళ్లకు కట్టినట్లు రాశారు. ప్రాంతం ఏదైనా విలాస వస్తువు గానే చూస్తున్నారని చీకటి కడుపులో దాక్కున్న సత్యాన్ని వివరించాడు. లాఠీ డ్యూటీ... నిజాన్ని లూటీ చేయటమే నని పోలీసుల గురించి నిర్భయంగా వ్యాఖ్యానిస్తాడు. కార్మిక హక్కులు సౌకర్యాల కోసం "సమ్మె" అవస రాన్ని చూపిస్తాడు గ్రామాలలో ప్రేమ లభించి డబ్బులకు ఇబ్బం దులు ఎదురవుతాయి. కోల్ బెల్టు లో డబ్బులు దొరికిన సుఖానికి బదులు నరకమే!

మల్లెల వాసన బదులు సారా కంపు, వెన్నెల రాత్రులు కరిగి పోయి నట్లు, జీవితం ముగిసి విధ్వంసం మిగులుతుందని ఆవే దన చెందుతాడు.

శ్రమ జీవుల్లో మాత్రమే పరిమళి ంచే మానవత్వం "వాన చినుకులు", స్త్రీలను ప్రేమ పేరిట వలవేసి వంచించే సమాజం. పురుషాధిక్యం పేరిట "దేవాలయంలో" చూపిస్తాడు. కుటుంబ బంధాలు, ఉద్యోగ హొదాలతో చెదిరిపోతున్న కలలు, ధైర్యం లేకుంటే ప్రేమ పండదనే "రవళినాదం". ప్రభుత్వ బడుల ఆవశ్య కత, ప్రైవేటు బడుల మోసం, ప్రభుత్వాల డొల్లతనం "సార్" కథలో చెబుతాడు. గతంలో దేశంలోని ఇతర భాషలను దేశ వాసులు నేర్చుకునే విధంగా ప్రభుత్వమే అధ్యాపకులకు శిక్షణ ఇచ్చేది. నేడు ఉద్వేషపు గీతలు గీస్తున్న పాలకులు, టీచర్ మనోగతం పేరిట వివరిస్తాడు.

బతుకుతెరువు కోసం బలిపీఠం ఎక్కిన జీవితాలను "కారుణ్య నియామకాల" పేరా జరుగుతున్న దగా మోసం, పైరవీలు, కార్మికు ల గోస, కుటుంబాల కన్నీళ్లు అందులో కనిపిస్తాయి.డాబూ, ధర్పం ప్రదర్శించే గని కార్మికుల అంతరంగాన్ని, జీవన పరిస్థితులను, పారిశ్రామిక ప్రాంత చుట్టూరా ఉన్న గ్రామీణ జీవన తీరుతనులను నల్లబంగారు నగిశీల వెనుక ఏమున్నదో వివరించిన తీరు బాగుంది ఈ కథల సంపుటి బొగ్గు గని పరిసర ప్రాంత ప్రజల కంటే ఇతరులను ఎక్కువగా ఆకట్టు కుంటుంది.




**మాదాసి రామమూర్తి**
సీనియర్ జర్నలిస్ట్,
సామాజిక విశ్లేషకులు

# జీవితాలను బలి తీసుకుంటున్న రుణయాప్‌లు



రోజురోజుకు రుణ యాప్ ల అరాచకాలు పెరుగుతున్నాయి.తద్వారా ఎంతోమంది బాధితులు ఈ రుణ యాప్ ల మోసాలకు బలవుతున్నారు.అధిక వడ్డీలను వసూలు చేస్తున్న ఈ అక్రమ యాప్ ల బారినపడి, అనేకమంది తమ ప్రాణాలను తీసుకోవడమే కాకుండా తీవ్ర అప్పుల పాలవుతున్నారు. గడిచిన ఐదేళ్లలో రుణ (లోన్) యాప్ ల వ్యాపారం రెట్టింపు కావడంతో వాటి నిర్వాహకుల వేధింపులు కూడా పెరిగాయి. అప్పు తీసుకున్న వారి ఫోన్ నెంబర్లు, వారి ఛాయాచిత్రాలు, వారు ఎక్కడున్నారన్న సమాచారం, వారికి సంబంధించిన వీడియోలతో పాటు,తదితర వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి,వారి నెంబర్లకు పంపించి,బాధితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.చట్టవిరుద్ధ రుణ యాప్ లు,అధిక వడ్డీ రేట్లు వసూలు చేయడం, డబ్బు రికవరీ చేయడానికి బెదిరింపులకు పాల్పడడం వంటి అంశాలపై నిత్యం వివిధ మాధ్యమాలలో ద్వారా చూస్తున్నాం.ఈ రుణ యాప్ లు చాలా ప్రమాదకరం.రుణయాప్ ద్వారా లోన్ ఇచ్చే ముందు మనకు సంబంధించిన అన్ని వివరాలు తీసుకుంటారు.వీటికి ఎలాంటి అనుమతులు ఉండవు.ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకొని, క్షణాల్లో రుణాలు అందిస్తూనే అధిక వడ్డీలు వసూలు చేస్తున్నాయి. రుణాలు చెల్లించడంలో విఫలమైన వారిపై బెదిరింపులకు పాల్పడుతూ వారి ప్రాణాలను సైతం బలి తీసుకుంటున్నాయి.ఇలా వ్యక్తిగత సమాచారం సేకరించడం,వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమే కాక భద్రతకు ప్రమాదకరమని కేంద్రం హెచ్చరిస్తున్నప్పటికిని రుణయాప్ ల దందాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చిన నివేదిక ప్రకారం 600 కు పైగా ఫేక్ రుణ యాప్ లు అందుబాటులో ఉన్నాయని, రుణాల కోసం ఏదైనా యాప్ ను డౌన్లోడ్ చేసుకునే ముందు యాప్ పేరు, దాని రేటింగ్, యాప్ స్టోర్ లో సమీక్షలు, ఇతర వివరాలను పరిశీలించాలి.భారతీయ రిజర్వు బ్యాంకు నుంచి అనుమతి పొందిన బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్ బి ఎఫ్ సి) లతో ఒప్పందం కుదుర్చుకున్న యాప్ లు రుణాలు ఇవ్వాలి. కానీ ఇక్కడ మూతపడిన ఎన్బిఎఫ్సీలతో పొత్తు పెట్టుకుని ఆన్లైన్ రుణాల పేరిట అడ్డగోలుగా దందాలు చేస్తున్నాయి. బీద, మధ్యతరగతి కుటుంబాలు, చిరు వ్యాపారులు, యువతకు ఎలాంటి హామీ లేకుండా తక్కువ అప్పులు ఇచ్చి,అధిక వడ్డీని వసూలు చేస్తున్నాయి. వడ్డీలు కట్టలేని పరిస్థితి ఉన్నప్పుడు వారు వారి అమూల్యమైనటువంటి ప్రాణాలను తీసుకుంటున్నారు.కానరాని లోకాలకు వెళ్తున్నారు.రుణ యాపుల నిర్వాహకుల వేధింపులతో 2021 లో దేశవ్యాప్తంగా 68 మంది ఆత్మహత్య చేసుకుంటే తెలంగాణలో ఈ రుణ యాపుల వేధింపులతో ఐదుగురు ఆత్మహత్య చేసుకున్నారు.ఒక్క ఏడాదిలోనే 2500 ఫిర్యాదులు పోలీస్ స్టేషన్లో నమోదు కాగా ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు విచారణ చేపట్టి వీటి వెనుక కీలక పాత్ర పోషిస్తున్న చైనా జాతీయులను కూడా అరెస్టు చేసినట్లు ప్రకటించారు.పెట్టుబడుల పేరిట మోసాలకు పాల్పడుతూ రూ. 903 కోట్లు కొట్టేసి అడ్డదారిలో చైనాకు పంపిన ఇద్దరిని పట్టుకున్న ఉదాంతం హైదరాబాదులో వెలుగు చూసింది. ఇలా 2025 సంవత్సరంలో ఇది మరింతగా పెరిగింది. రోజురోజు రుణ యాపులతో ఎక్కడో ఒకచోట భవిష్యత్తు ఉన్నటువంటి యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నాడు. ఇలా రోజురోజుకు రుణ యాపు నిర్వహించే వ్యక్తుల వేధింపులు ఎక్కువవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆన్ లైన్ లో రుణ యాపుల కార్యకలాపాలు 10% ఉండగా,భారత్ లో 45%, చైనాలో 28%, ఫిలిప్పీన్స్, మలేషియా,థాయిలాండ్లలో 10% ఉన్నాయి. యూట్యూబ్ వీడియోల లింకుల ద్వారా, ప్లే స్టోర్ ల ద్వారా, ఈ యాప్లు పంపించి కొన్ని కోట్లు కొల్లగొట్టిన వారు ఉన్నారు. వారిలో అధిక శాతం చైనా దేశానికి చెందినవారు.ఆన్లైన్ మోసాలు రుణయాపుల ద్వారా సంపాదించిన డబ్బులను దొంగ పత్రాలతో ఏర్పాటు చేసిన కంపెనీల ద్వారా విదేశాలకు తరలించి, అక్కడి నుండి చైనాకు తరలిస్తున్నారు. రుణ యాపుల ద్వారా అప్పు తీసుకున్న వారు మీ ఇంట్లో కుటుంబ సభ్యులు గాని, తల్లిదండ్రులకు గాని, భార్యాబిడ్డలకు గాని తెలియజేయాలి.ఒత్తిళ్లకు తలొగ్గి అగాయిత్యాలు చేసుకోకుండా, రుణయాప్ ల వారు ఒత్తిడి తెస్తే పోలీస్ వారిని,సైబర్ క్రైమ్ వారిని, సంప్రదించి ఫిర్యాదు చేయాలి. రుణయాప్ ల ద్వారా అప్పులు తీసుకోవడం మాని, ఆర్బీఐ నిబంధనల ప్రకారం పని చేసే సంస్థల వద్ద మాత్రమే అప్పు తీసుకోవాలి. ఇంత సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఈ కాలంలో జాతీయ సైబర్ నేరాల ఫోరెన్సిక్ సేవలు, సైబర్ క్రైమ్ పోలీసులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఆన్లైన్ మోసాలను నియంత్రించడంలో పాత్ర వహిస్తున్నారు. ప్రాణం ఉంటే అప్పు ఈరోజు కాకపోతే రేపు కూడా తీర్చవచ్చు కానీ ఆత్మస్థైర్యాన్ని కోల్పోయి, అఘాయిత్యాలు చేసుకోకుండా, మనోర్ధైరంతో ఉండి మీ కుటుంబానికి బాసటగా నిలవండి.

# పొల్యూషన్‌తో అమ్మ పోరాటం?



## "గర్భిణులకు పౌష్టికాహారం అందని ద్రాక్షే..!

ఆధునిక టెక్నాలజీ ద్వారా శీఘ్ర ప్రగతి అంటూ పరుగు లోవైపు, మరోవైపు అంతర్జాతీయ ఆదిపత్యం కోసం మానవ వినాశకర అణుబాంబులతో యుద్ధాలకు పాల్పడుతు న్నారు. ఈ విపరీత ధోరణితో మానవుడు సృష్టించలేని సహజ సంపదలని కలుషితం (ధ్వంసం) చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితిల్లో మారుతున్న వాతావరణ పరిస్థితులు గర్భిణులపై తీవ్ర దుష్ప్రభావాలు చూపే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు.గత ఐదేళ్లలో భూ ఉష్ణోగ్రతలు ప్రమాదకర స్థాయిలో పెరుగుదల చోటుచేసుకుంటున్నట్లు "క్లైమెట్ సెంట్రల్ " తాజా అధ్యయనంలో వెల్లడైంది. దీనివల్ల మాతాశిశు ఆరోగ్యానికి సమస్యలుఎదురవుతాయని సంస్థ స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా 90 శాతం దేశాల్లోని 63 శాతం నగరాల్లో పరిస్థితు లు ప్రమాద కరంగా ఉన్నాయి. భారత్‌లోనూ ఈ వాతావరణం ఉందని "క్లైమెట్ సెంట్రల్" తన అధ్యయన పత్రంలోహెచ్చరించారు.గత ఐదేళ్లలో అధిక ఉష్ణోగ్రతలు నమోదుఅనూహ్యంగా పెరుగు తుంది.మనదేశంలో ఏప్రిల్ మే నెలలో 37-45 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉంటాయి. కొన్నిసార్లు 49 డిగ్రీల వరకు కూడా నమోదు అవుతాయి. సగటున 30 రోజులు ఈ తరహా ఎండలు ఉంటాయి. తాజా అధ్యయనంలో 37 డిగ్రీల కంటే అధిక ఉష్ణోగ్రతలు ఎండా కాలంలోనే కాకుండా ఇతర సీజన్లోనూ ఉన్నట్లు గుర్తించారు. 2020-24 వరకు ఐదేళ్లపాటు 247 దేశాలలో, 940 నగరాల్లో ఈ సంస్థ రోజువారి ఉష్ణోగ్రతలను విశ్లేషించింది. 2020కి ఐదేళ్ల ముందు వాతావరణంలో మార్పులు, ఉష్ణోగ్రతల నమోదు, గర్భిణుల ఆరోగ్యం ,ముందస్తు జననాలు తదితర అంశాలను కూడా పరిశీలించి ంది. వాతావరణంలోని మార్పుల వల్ల గర్భిణులకు ముప్పు దాదాపు రెట్టింపు అయినట్లు పరిశోధనలో గుర్తించారు. ఇలా క్రమంగా భూ వాతావరణం వేడెక్కుతోంది. ఏడాది పొడవునా ఉక్కపోత వాతావ రణం ఉంటుంది. మరోవైపు అకాల వర్షాలు ఎక్కువయ్యాయి.

మన దేశం లోనూ అధిక ఉష్ణోగ్రతల ప్రభావం వారిపై తీవ్రంగానే ఉంది. పనాజీ(గోవా)లో 39 రోజులు, తిరువనంతపురంలో 36,సిక్కింలో 32,ముంబాయిలో 26 చెన్నై ,బెంగళూరు పూణే నగరాల్లో అదనం గా7 రోజులు గర్భిణులు అధిక ఉష్ణోగ్రతలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇవన్నీ కూడా గత పది ఏళ్లలోనే చోటు చేసుకున్నాయి."ముప్పును తగ్గించడం ఎలా?" అడవులను ఇష్టానుసారంగా నరికి వేయకుండా, సంరక్షణ చర్యలు చేపట్టాలి. గ్రామాలు, పట్టణాల్లోనూ చిన్నపాటి వనాలను పెంచాలి. కర్బన ఉద్గారాలను తగ్గించాలి.. గాలి, నీటి కాలుష్యం అరికట్టాలి. కాలుష్య రహిత పరిశ్రమలను, వాహనాల ను ప్రోత్సహించాలి.ఇంతగా పొల్యూషన్ పెరుగుతున్న పరిస్థితిలో గర్భిణీ దశ నుంచి ప్రసవం వరకూ.. సాధారణం కంటే ఒక్క డిగ్రీ ఎక్కువ ఉష్ణోగ్రత నమోదైన ఆ ప్రభావం మనపై ఖచ్చితంగా పడుతుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా గర్భిణులపై అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా కూడా దుష్ప్రభావం ఉంటుంది. గర్భిణిగా ఉన్నప్పుడే కాదు, ప్రసవం తర్వాత కూడా డిహైడ్రేషన్, కండరాలు పట్టేయడం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఈ ప్రభావం కడుపులో పెరుగుతున్న శిశువుపై కూడా ఉంటుంది. ముందస్తు జననాలకు కారణం అవుతుంది. వాయు కాలుష్యంలోని కార్బన్ డైయాక్సైడ్,

### కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్,సల్ఫర్ డయాక్సైడ్

తదితర ప్రమాదకరమైన వాయువులే కాకుండా.. 10మైక్రో మీటర్ కంటే తక్కువ పరిమాణం ఉన్న ధూళికణాలు వంటివి కూడా గర్భిణులకు సమస్యలు కలగజేస్తాయి.అదిక రక్తపోటు, మధుమేహం ఆసుపత్రుల్లో చేరాల్సి రావడం. తొలి మూడు నెలల్లోనే గర్భస్రావం,తల్లికి తీవ్ర అనారోగ్యం, తల్లి మరణం మృత శిశువు జననం, ముందస్తు జననం తక్కువ బరువుతో, అవయవ లోపాలతో పుట్టడం వంటి సమస్యలు ఎదురవుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి.

ఇదే కాకుండా" మూల్గే నక్కపై తాటి పండు పడ్డట్టూ" మరోవైపు గర్భిణులు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారు. అప్పుడే మన భావి భారతం ఆరోగ్యంగా ఎదుగుతుంది. ఇది ఎవరు కాదనలేని వాస్తవం. కానీ మన దేశంలో పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నం.దేశంలో 15 నుంచి 49 ఏళ్ల లోపు గర్భిణుల్లో సగానికన్నా ఎక్కువమంది రక్తహీనతతో బాధపడుతున్నారని అనేక గణాంకాలు చెబుతున్నాయి.ఐదో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (2019-21) ప్రకారం మన దేశంలో గర్భం ధరించిన మహిళల స్థితిపై పై విధంగా ఉందని చెప్పింది.అలాగే మన తెలుగు రాష్ట్రాల్లో కూడా రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూనే ఉంది. తెలంగాణ మహిళల్లో రక్తహీనత ఎక్కువగా ఉంటుందని చెప్పారు.15 నుంచి 45 ఏళ్ల గల మహిళలు రాష్ట్రంలో 57.6శాతం ఉండగా,వీరిలో అత్యధిక శాతం పౌష్టికాహార లోపం, రక్తహీనతతో బాధపడుతున్నారని తెలిపింది. గర్భిణీ దశలో పోషకాహార లోపం వల్ల తల్లి బిడ్డలపై దుష్ప్రభావం చూపుతోందని ఎన్నో నివేదికలు చెబుతున్నాయి. పైన చెప్పినట్లు నేడు మారుతున్న వాతావరణ పరిస్థితులు కారణంగా గర్భిణుల ఆరోగ్యం మరింత అద్వాన్నంగా తయారవుతోంది.మానవ జాతి సృష్టికర్తలైన గర్భిణీ స్త్రీల ఆరోగ్యం బాగుంటేనే భావి తరం ఆరోగ్యవంతంగా ఉంటుంది. కావున పాలకులు సమస్యల మూలాల్లోకి వెళ్లి పరిష్కారం కోసం తక్షణం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. అప్పుడే ఆరోగ్య భారతం నిర్మిత మవుతుంది.పై సమస్యల తీవ్రత దృష్ట్యా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో తక్షణ చర్యలు చేపట్టాలి. ఈ పరిణామాలను నిర్లక్ష్యం చేస్తే,నేటి పాలకులు రేపటి తరం దృష్టిలో దోషులవుతారు.



**మేకిరి దామోదర్**
సామాజిక విశ్లేషకులు
వరంగల్ 9573666650

# సోల్ సాఫ్ట్‌వేర్‌తో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు



సోల్ (సాఫ్ట్‌వేర్ ఫర్ యూనివర్సిటీ లైబ్రరీస్) అనేది భారతదేశంలోని ఇన్‌ఫ్లిబ్‌నెట్ సెంటర్ అభివృద్ధి చేసిన ఓపెన్ సోర్స్ ఇంటిగ్రేటెడ్ లైబ్రరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐఎల్ఎంఎస్), గ్రంథాలయ సమాచా ర వనరులను సమర్థవంతంగా నిర్వహించడానికి రూపొందించ బడింది. లైబ్రరీ సైన్స్ విద్యార్థులకు ఈ సాఫ్ట్‌వేర్‌లో నైపుణ్యం ఉద్యో గ అవకాశాలను పొందడానికి కీలక అర్హతగా మారింది. సోల్ గ్రంథాలయ నిర్వహణను ఆటోమేట్ మరియు డిజిటలైజ్ చేయడం ద్వారా విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పరిశోధనా సంస్థలు, ప్రజా గ్రంథాలయాలలో సమాచార వనరులను సులభంగా నిర్వహించ డానికి సహాయపడుతుంది. ఇది సిబ్బంది పనిభారాన్ని తగ్గించి, వినియోగదారులకు త్వరిత సేవలను అందిస్తుంది. ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ కావడంతో, దీనిని ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు సంస్థల అవసరాలకు అనుగుణంగా మార్పులు చేయవచ్చు.

సోల్ ద్వారా గ్రంథాలయ నిర్వహణ సులభతరం అవుతూ, సమాచార సాంకేతికతను ఉపయోగించి సేవలను ఆధునీకరిస్తుంది. ఇది పుస్తకాలు, జర్నల్స్, థీసిస్‌లు, రిపోర్టులను డిజిటల్ ఫార్మాట్‌లో నిర్వహిస్తుంది, ఎంఆర్ సీ 21, 39.50 వంటి అంతర్జాతీయ ప్రమాణాలతో కేటలాగింగ్ . ఆన్‌లైన్ పబ్లిక్ యాక్సెస్ కేటలాగ్ (ఓపాక్) ద్వారా వినియోగదారులకు సమాచారం సులభంగా అందు బాటులో ఉంటుంది. సర్క్యులేషన్, సీరియల్ నిర్వహణ, సముపార్జన వంటి కార్యకలాపాలను ఆటోమేట్ చేస్తుంది. ఇన్‌ఫ్లిబ్‌నెట్ నెట్‌వర్క్ ద్వారా దేశవ్యాప్త గ్రంథాలయాలను అనుసంధానించి, వనరుల భాగస్వామ్యాన్ని సులభతరం చేస్తుంది.


సోల్ పుస్తకాల జారీ, సేకరణ, రిజర్వేషన్‌లను సరళీకరిస్తుంది, MARC 21 ప్రమాణాలతో కేటలాగింగ్ చేస్తుంది, ద్వారా ఆన్‌లైన్ శోధనను అనుమతిస్తుంది, జర్నల్ సబ్‌స్క్రిప్షన్‌లను ట్రాక్ చేస్తుంది, మరియు గ్రంథాలయ ఉపయోగం, స్టాక్, సర్క్యులేషన్ గణాంకాలను రిపోర్ట్‌ల రూపంలో అందిస్తుంది. దీని ఓపెన్ సోర్స్ స్వభావం చిన్న గ్రంథాలయాలకు ఆర్థిక భారం లేకుండా ఉపయోగించే అవకాశం కల్పిస్తుంది. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ వంటి బహుళ భాషల సపోర్ట్, Z39.50 ద్వారా బిబ్లియో గ్రాఫిక్ డేటా దిగుమతి, వెబ్ ఆధారిత ఇంటర్‌ఫేస్, మరియు మాడ్యూలర్ డిజైన్ వంటి లక్షణాలు దీనిని ప్రత్యేకం చేస్తాయి.

సోల్ నైపుణ్యం లైబ్రరీ సైన్స్ విద్యార్థులకు విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, ప్రజా గ్రంథాలయాలలో లైబ్రేరియన్‌గా, కార్పొరేట్ సంస్థలు, పరిశోధనా సంస్థలలో ఇన్‌ఫర్మేషన్ మేనేజర్‌గా, సాఫ్ట్‌వేర్ శిక్షకుడిగా, సాంకేతిక సపోర్ట్ స్పెషలిస్ట్‌గా, డిజిటల్ లైబ్రేరియన్‌గా ఉద్యోగ అవకాశాలను అందిస్తుంది. ఇన్‌ఫ్లిబ్‌నెట్ సెంటర్ నిర్వహించే శిక్షణ కార్యక్రమాలు, ఆన్‌లైన్ ట్యుటోరియల్స్, డాక్యుమెంటేషన్ ద్వారా విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాలేషన్, కాన్ఫిగరేషన్, కేటలాగింగ్, సర్క్యులేషన్, OPAC ఉపయోగంలో నైపుణ్యం సంపాదించవచ్చు.సోల్ సాఫ్ట్‌వేర్ గ్రంథాలయ నిర్వహణలో విప్లవాత్మక సాధనంగా నిలుస్తూ, ఓపెన్ సోర్స్ స్వభావం, బహుళ భాషల సపోర్ట్, సమర్థవంతమైన ఫీచర్స్‌తో గ్రంథాలయాలకు అనువైన ఎంపికగా మారింది. ఈ సాఫ్ట్‌వేర్‌లో లోతైన అవగాహన, ఆచరణాత్మక జ్ఞానం సంపాదించడం ద్వారా లైబ్రరీ సైన్స్ విద్యార్థులు గ్రంథాలయ రంగంలో విజయవంతమైన కెరీర్‌ను నిర్మించుకోవచ్చు.ల



**డాక్టర్ రాధికా రాణి,**
అసిస్టెంట్ ప్రొఫెసర్,
హెడ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్,
కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

# పనిగంటలు పెంచితే- కార్మిక, ఉద్యోగ సంక్షేమం సాధ్యమా!?



పనిగంటలు పెంచడం ద్వారా ఉత్పాదకతను మెరుగుపరచవచ్చనే ఆలోచన పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలలో ఒక వివాదాస్పద అంశంగా నిలిచింది. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి 2023లో 70 గంటల పనివారం అవసరమని సూచించడం, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు పనిగంటలు పెంచే జీవోలు జారీ చేయడం ఈ చర్చను మరింత తీవ్రతరం చేసింది. కార్మిక సంఘాలు మరియు వామ పక్ష పార్టీలు ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా యి, ఇది కార్మికుల శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని వాదిస్తున్నాయి. ఈ వ్యాసం చారిత్రక సందర్భం, ఆధునిక అధ్యయనాలు అలాగే నైతిక దృక్కోణం నుంచి ఈ సమస్యను విమర్శనాత్మకంగా విశ్లేషిస్తుంది.

19వ శతాబ్దంలో ఉద్యోగ, కార్మిక విప్లవ సమయంలో, కార్మికులు రోజుకు 12-16 గంటలు అమానుష పరిస్థితులలో పనిచేసేవారు. ఈ అధిక పనిగంటలు కార్మికుల ఆరోగ్యం, కుటుంబ జీవనం మరియు సామాజిక శ్రేయస్సుపై తీవ్ర ప్రభావం చూపాయి. 1817లో రాబర్ట్ ఓవెన్ ప్రతిపాదించిన 8-8-8 సూత్రం8 గంటలు పని, 8 గంటలు విశ్రాంతి, 8 గంటలు వ్యక్తిగత జీవనయ కార్మిక ఉద్యమాల ఫలితంగా 20వ శతాబ్దంలో అమల్లోకి వచ్చింది. ఈ విభజన శాస్త్రీయంగా కార్మికుల సామర్థ్యం మరియు శ్రేయస్సు ను పెంపొందించింది. అయితే, ఆధునిక పెట్టుబడిదారీ విధానంలో లాభాల కోసం ఈ సూత్రాన్ని విస్మరించే ప్రయత్నాలు కనిపిస్తున్నాయి.

**నారాయణ మూర్తి సూచనలు, ప్రభుత్వ విధానాలు:**
నారాయణ మూర్తి 70 గంటల పనివారం సూచన భారతదేశంలో ఉత్పాదకత పెంచడానికి ఉద్దేశించబడినప్పటికీ, ఇది కార్మిక సంక్షే మాన్ని విస్మరించినట్లు విమర్శలు వచ్చాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని రంగాలలో పనిగంటలు పెంచడానికి జీవోలు జారీ చేయడంతో, కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, వామ పక్షాలు దీనిని లాభ దృష్టితో కూడిన మొండి విధానంగా గుర్తించా యి. ఈ నిర్ణయాలు కార్మికుల ఆరోగ్యం, కుటుంబ జీవనం అలాగే సామాజిక సమతుల్యతపై ప్రతికూల ప్రభావం చూపుతాయని వారు వాదిస్తున్నారు.

**శాస్త్రీయ ఆధారాలు: పనిగంటల ప్రభావం:**
ఇటీవలి అధ్యయనాలు పనిగంటలు పెంచడం వల్ల ఉత్పాదకతలో తాత్కాలిక పెరుగుదల కనిపించినప్పటికీ, దీర్ఘకాలంలో ఇది ప్రతికూల ఫలితాలను తెస్తుందని సూచిస్తున్నాయి. 2019లో నిర్వహించిన ఒక మెటా-విశ్లేషణ ప్రకారం, వారానికి 48 గంటలకు మించి పనిచేసే కార్మికులు శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు, నిద్ర లోపం, మరియు వృత్తిపరమైన గాయాలకు గురవుతారు. ఈ అధ్యయనం ప్రభుత్వాలు మరియు యజమానులు పనిగంటలను పరిమితం చేయాలని, కార్మికుల ఆరోగ్యాన్ని రక్షించాలని సిఫార్సు చేస్తుంది.

మరోవైపు, తక్కువ పనిగంటలు లేదా నాలుగు రోజుల పనివారం వంటి ప్రత్యామ్నాయ షెడ్యూల్‌లు కార్మికుల ఆరోగ్యం, సంతృప్తి మరియు ఉత్పాదకతను మెరుగుపరుస్తాయని అధ్యయనాలు చూపిస్తున్నాయి. 2023లో యూకేలో నిర్వహించిన నాలుగు రోజుల పనివారం ప్రయోగం 92 శాతం కంపెనీలు దీనిని శాశ్వతంగా అమలు చేయడానికి మొగ్గు చూపాయి, ఎందుకంటే ఇది ఉద్యోగుల సంతృప్తిని పెంచడమే కాకుండా, ఆదాయాన్ని 8 శాతం పెంచింది. ఈ ప్రయోగం కార్మికుల ఒత్తిడి తగ్గించి, కుటుంబ జీవనానికి మరింత సమయం కేటాయించడానికి వీలు కల్పించింది.

**ఆర్థిక దృక్కోణం: లాభాలు వర్సెస్ సంక్షేమం:**
పెట్టుబడిదారీ విధానంలో, లాభాలు పెంచడం కోసం కార్మికులపై అదనపు ఒత్తిడి విధించడం సర్వసాధారణం. మార్క్స్ లేబర్ వాల్యూ థియరీ ప్రకారం, కార్మిక శక్తి వినియోగం కాపిటలిస్ట్ లాభాలకు ప్రధాన వనరుగా ఉంటుంది, కానీ దీనిని "అదృశ్యం" చేయడం ద్వారా కార్మికుల సహకారాన్ని తక్కువ చేస్తారు. నారాయణ మూర్తి వంటి పారిశ్రామికవేత్తలు ఎక్కువ పనిగంటలు ఆర్థిక వృద్ధికి దోహదపడతాయని వాదిస్తున్నప్పటికీ, ఇది కార్మికుల ఆరోగ్యం మరియు దీర్ఘకాల ఉత్పాదకతను దెబ్బతీస్తుందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.

ఉదాహరణకు, ఒక కాల్ సెంటర్ అధ్యయనం ప్రకారం, పని గంటలు 1 శాతం పెరిగితే, ఉత్పాదకత కేవలం 0.9 శాతం మాత్రమే పెరుగుతుంది, ఇది అలసట వల్ల సామర్థ్యం తగ్గుతుందని సూచిస్తుంది. ఇది లాభాల కోసం కార్మికుల సంక్షేమాన్ని త్యాగం చేయడం దీర్ఘకాలంలో ఆర్థికంగా నష్టదాయకమని చూపిస్తుంది.

**సామాజిక. నైతిక దృక్కోణం:**
ఎక్కువ పనిగంటలు కార్మికుల కుటుంబ జీవనంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. యూరోపియన్ సోషల్ సర్వే (2022) ప్రకారం, ఎక్కువ పనిగంటలు జీవన సంతృప్తిని తగ్గిస్తాయి, ముఖ్యం గా ఆరోగ్యం మధ్యవర్తిగా ఉన్నప్పుడు. నాలుగు రోజుల పనివారం వంటి విధానాలు కార్మికుల ఒత్తిడిని తగ్గించి, సామాజిక సమతు ల్యతను పెంపొందిస్తాయని ఈ అధ్యయనం సూచిస్తుంది. పెట్టుబడిదారీ విధానంలో కార్మికుల సంక్షేమాన్ని విస్మరించడం నీతి పరమైన ప్రశ్నలను లేవనెత్తుతుంది. లాభ దృష్టితో కార్మికుల ఆరోగ్యం, కుటుంబ జీవనాన్ని పణంగా పెట్టడం న్యాయబద్ధమా? కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు ఈ విధానాలను "అమానుష" మని విమర్శిస్తున్నాయి, ఎందుకంటే ఇవి కార్మికుల హక్కులను కాలరాస్తాయి.

**ప్రత్యామ్నాయాలు - సిఫార్సులు:**
అధ్యయనాలు తక్కువ పనిగంటలు లేదా సౌకర్యవంతమైన షెడ్యూల్ లు ఉత్పాదకత మరియు కార్మిక సంక్షేమాన్ని మెరుగుపరుస్తాయని సూచిస్తున్నాయి. ఉదాహరణకు, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (2023) నివేదిక ప్రకారం, సౌకర్యవంతమైన పని ఏర్పాట్లు ఉద్యోగు ల సంతృప్తిని పెంచుతాయి మరియు ఉత్పాదకతను మెరుగుపరు స్తాయి. ప్రభుత్వాలు పని గంటలను పరిమితం చేసే చట్టాలను బలోపేతం చేయాలి, మరియు కంపెనీలు కార్మికుల ఆరోగ్యం, జీవన సంతృప్తిని పరిగణనలోకి తీసుకోవాలి. పనిగంటలు పెంచడం ద్వారా లాభాలు సాధించాలనే పెట్టుబడిదారీ విధానం దీర్ఘకాలంలో కార్మికుల సంక్షేమాన్ని, ఉత్పాదకతను దెబ్బతీస్తుంది. 8-8-8 సూత్రం చారిత్రకంగా కార్మికుల హక్కులను రక్షించింది, మరియు ఆధునిక అధ్యయనాలు తక్కువ పనిగంటలు లేదా సౌకర్యవంతమైన షెడ్యూల్‌లు మెరుగైన ఫలితాలను ఇస్తాయని చూపిస్తున్నాయి. ప్రభుత్వాలు మరియు పరిశ్రమలు లాభాలతో పాటు కార్మికుల ఆరోగ్యం, సామాజిక శ్రేయస్సును పరిగణనలోకి తీసుకోవాలి. నైతిక దృష్టితో, సమతుల్య విధానం అవలంబి ంచడం ద్వారా సమాజం మరియు ఆర్థిక వ్యవస్థ రెండూ ప్రయోజనం పొందగలవు.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
9849328496.

# పట్లూరు బాలుర హాస్టల్ ప్రారంభం

- "జనం సాక్షి ఎఫెక్ట్"
- మొదటి రోజే 30 మంది విద్యార్థుల చేరిక
- హాస్టల్ ఎత్తివేతను విరమించుకున్న అధికారులు
- హాస్టల్లో తనిఖీ చేసిన మర్పల్లి ఎంపీడీవో రాజ మల్లయ్య



**వికారాబాద్ జిల్లా బ్యూరో, జూలై 7 (జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం పట్లూరు గ్రామానికి చెందిన సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ఎత్తివేసే ఆలోచన అధికారులు విరమించుకున్నారు. హాస్టల్ వార్డెన్ తుల్జారాం కృషితో 30 మంది విద్యార్థులతో తిరిగి హాస్టల్ ను ప్రారంభించారు. తిరిగి ప్రారంభమైన మొదటి రోజుననే మర్పల్లి ఎంపీడీవో రాజ మల్లయ్య హాస్టల్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ హాస్టల్లో ప్రభుత్వం సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రయత్నిస్తుందని అన్నారు. ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని విద్యార్థులంతా తమ స్నేహితులను హాస్టల్లో చేరే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల హాస్టల్లో విద్యార్థులకు అవసరమయ్యే పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు బట్టలు తోపాటు ఇతర చిరుధాన్యాలు విద్యార్థులకు అందిస్తున్నారని వాటిని ఉపయోగించుకొని మేధాశక్తిని పెంచుకోవడమే కాకుండా పుష్టికరమైన ఆహారాన్ని తీసుకొని విద్యార్థులంతా ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు. దశాబ్దాల చరిత్ర కలిగిన హాస్టల్ లో విద్యార్థులు చేరని కారణంగా హాస్టల్ ను మూసి వేశారని అన్నారు. విద్యార్థులు చేరని కారణంగా ఇప్పటికే మర్పల్లి ఎస్సీ బాలుర హాస్టల్ సిరిపురం బీసీ బాలుర హాస్టల్లో ఎత్తివేశారు. ప్రభుత్వ భవనం సకల సౌకర్యాలు ఉన్న పట్లూర్ హాస్టల్ మూతపడకుండా చేయాలనే ఉద్దేశంతో గత మూడు రోజులుగా వివిధ గ్రామాల్లో పర్యటించి 30 మంది విద్యార్థులను హాస్టల్లో చేర్పించి తిరిగి హాస్టల్ ను ప్రారంభించామని వార్డెన్ తుల్జారాం తెలియజేశారు. మరిన్ని గ్రామాలు పర్యటించి మరి కొంతమంది విద్యార్థులను హాస్టల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మర్పల్లిలో ఎస్సీ బాలుర హాస్టల్ లేదని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులను పట్లూర్ హాస్టల్లో చేర్పించే విధంగా వారి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులందరికీ ఎలాంటి లోటు లేకుండా సకల సౌకర్యాలు కల్పిస్తూ వారు ఉన్నత స్థానానికి ఎదిగే విధంగా తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తే ఖర్చులు పెరుగుతాయని తల్లిదండ్రులకు ఆర్థిక భారం అవుతుందని అదే ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్లో చేర్పిస్తే అన్ని ఉచితాలతో పాటు విద్యార్థికి ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన వివరించారు. విద్యార్థి పై ఒత్తిడి పెంచే విద్య ఎక్కడ ఉండదని ఆటపాటలతో ఆరోగ్యవంతమైన వాతావరణంలో విద్యార్థి విద్యను అభ్యసించవచ్చునని సూచించారు. పట్లూర్ హాస్టల్ ను మూసి వేస్తున్న వైనాన్ని వెలుగులోకి తెచ్చి తిరిగి ప్రారంభించడానికి కృషి చేసిన జనం సాక్షి గ్రామస్తులు అధికారులు అభినందించారు.

## ఎస్సీ వర్గీకరణకు పోరాటం చేసే సాధించిన యోధుడు మందకృష్ణ మాదిగ

- గజ్వేల్ బి ఆర్ఎస్ ఇన్చార్జి ప్రతాపరెడ్డి



**తూప్రాన్, జూలై 7 (జనం సాక్షి) :** ఎస్సీలను ఏబిసిడి వర్గీకరణ చేయాలంటూ 31 సంవత్సరాలు పోరాటం చేసిన యోధుడు మందకృష్ణ మాదిగ తెలుగు రాష్ట్రాల కే కాక దేశానికి మహా నాయకుడైనాడని గజ్వేల్ బిఆర్ఎస్ ఇన్చార్జి ప్రతాప్ రెడ్డి అన్నారు. తూప్రాన్ లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మరియు మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ పథకం చేసి అనంతరం ఆయన మాట్లాడారు మాదిగల నాయకుడిగా అన్నగారు పోతున్న మాదిగలకు అండగా నిలవాలని ఉద్దేశంతో ఎమ్మార్పీఎస్ స్థాపించ ఏబిసిడి వర్గీకరణ చేయాలని ఉద్యమాలు చేశారని ఆయన ఉద్యమ ఫలితంతో సుప్రీంకోర్టు తీర్పుతో సాధించారని అన్నారు .ఆయన చేసిన పోరాటం తెలుగు రాష్ట్రాలకు గాక దేశవ్యాప్తంగా అమలు చేయడానికి దేశవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ పథకాయవిష్కరణలకు స్వీకారం చుట్టాడని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి కృష్ణారెడ్డి చెంది శీను నరసింహులు దశరథ రాములు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను జిల్లా అధికారులు త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, జూలై 7 (జనం సాక్షి) :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 60 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. నేటి వరకు వివిధ శాఖలలో అర్జీలు అపరిష్కృతంగా ఉన్న వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శిశువును రక్షించిన అంకుర హాస్పిటల్

- అరుదైన వైరల్ మయోకార్డిటిస్‌తో బాధపడుతున్న చిన్నారి

**ఖైరతాబాద్, జూలై 7 (జనం సాక్షి) :** అంకురా హాస్పిటల్‌లోని వైద్యుల సకాలంలో వైద్యం అందిం చి 11 నెలల మాస్టర్ గజర్ల మోక్షిత్ ప్రాణాంతక మైన తీవ్రమైన ఫుల్మినెంట్ వైరల్ మయోకార్డిటిస్ అనే గుండె వ్యాధి నుండి ప్రాణాలు కాపాడామని కూకట్ పల్లి అంకురా హాస్పిటల్‌లోని సీనియర్ పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ తంజిలా తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ జూన్ 2న జలుబు, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో మోక్షిత్ స్థానిక ఆసుపత్రిలో చేరాడు, అక్కడ అతనికి అసాధారణ గుండె లయతో తీవ్రమైన గుండె వైఫల్యం గుర్తించి వైద్యం అందించాలని అన్నారు. సీనియర్ పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్‌లైన డాక్టర్ సుజిత్ టి, డాక్టర్ నవీద్ కూడా ఈ కేసును నిర్వహించిన క్రిటికల్ కేర్ బృందంలో సభ్యులుగా ఉన్నారు. తీవ్రమైన గుండె వైఫల్ ఈ కేసును పిల్లల గుండె ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించిన నిపుణులైన పీడియాట్రిక్




కార్డియాలజిస్టులు డాక్టర్ నితిన్ రావు, డాక్టర్ రాజేష్‌లతో కూడా చర్చించా రు. ఈసీఎంఓ(ఎక్స్‌ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్) అనేది లైట్-సేవింగ్ టెక్నాలజీ, ఇది కృత్రిమ గుండె, ఊపిరితిత్తులుగా పనిచేస్తుంది, రోగి శరీరం విశ్రాంతి తీసుకోవడానికి, ఈ అవయ వాలను నయం చేయడానికి వీలు కల్పిస్తుందని ఈ ప్రక్రియను నిర్వహించిన డాక్టర్ థామస్ మ్యాట్ కార్డియోథొరాసిక్ సర్జన్ వివరించారు. ఐదు రోజుల పాటు ఈసీఎంఓ మద్దతుతో ఉన్నట్లు తెలిపారు.

## హైడ్రా ప్రజావాణికి 49 ఫిర్యాదులు



**హైదరాబాద్, జూలై 7 (జనం సాక్షి) :** ఇంటి ఎదురుగా రోడ్డు ఉంటే కలిపేయడం.., పార్కు ఉంటే ఆక్రమించేయడం.. కాలువ పైనే నిర్మాణం చేసేయడం.. కబ్జాలకు ఏదీ అడ్డు రావడంలేదని పలు ఫిర్యాదులను బట్టి అర్థమౌతోంది. ఎదురుగా ఉన్న ప్లాట్‌కు దారి లేకుండా మరీ కబ్జా చేసేస్తున్నారంటూ పలువురు హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదు చేశారు. రహదారులను ఆక్రమించడం, అడ్డంగా గోడ కట్టేయడంతో దారి లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఆఖరుకు 20 గజాల స్థలాన్నికూడా వదలడంలేదని, గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్ వద్ద కబ్జా రుజువు చేస్తోంది. నాలాలు పైన ఉన్న వెడల్పు కిందకు వచ్చేసరికి విస్తరించాల్సిందిపోయి.. కుంచించుకు పోయిన దృశ్యాలు అనేకం ఉన్నాయి. ఇలా సోమవారం హైడ్రా నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 49 ఫిర్యాదులు రాగా.. అందులో ఎక్కువ శాతం రహదారులు, పార్కుల ఆక్రమణలపైనే ఉన్నాయి. ఈ ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. గూగుల్ మ్యాప్స్ ద్వారా క్షేత్రస్థాయి పరిస్థితిని తెలుసుకున్నారు. సంబంధిత అధికారులకు ఆ సమస్య పరిష్కార బాధ్యతలు అప్పగించారు.

## నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, జూలై 7 (జనం సాక్షి) :** నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం శంషాబాద్ మండల పాలమాకుల గ్రామంలో దాదాపు రూ.2 కోట్ల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి భవన నిర్మాణానికి, గ్రామంలోని వివిధ బస్తీలలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల పరిధిలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, శంషాబాద్ ఎమ్మార్వో,పాల్మకుల గ్రామ ప్రత్యేక అధికారి రవీందర్



దత్ , ఉప సర్పంచ్ ప్రవీణ్, ఎంపీటీసీలు రవి, గుడాల కృష్ణయ్య, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యకలాపాలు పారదర్శకంగా నిర్వహించాలి



**కొల్చారం, జూలై 7 (జనం సాక్షి) :** రెవెన్యూ కార్యకలాపాలు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కొల్చారం మండలం తాసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. పలు రికార్డులను పరిశీలించారు. మండలంలో భూ సర్వే రికార్డులు సర్వేపై ఆరా తీశారు. రికార్డు రూమ్ పరిశీలించి రికార్డులను భద్రపరిచే విధానం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శక రెవెన్యూ పాలన లక్ష్యంగా ప్రజలకు సుపరిపాలన అందించే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో తీసుకున్న దరఖాస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత తాసిల్దార్ శ్రీనివాసాచారి, డిప్యూటీ తాసిల్దార్ నాగావర్ధన్, ఆర్ఐ ప్రభాకర్, సిబ్బంది నాగరాజ్, ధరణి ఆపరేటర్ దేవేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో ముఖ్యమంత్రికి కాంగ్రెస్ శ్రేణుల సన్మానం



**రాజేంద్రనగర్, జూలై 7 (జనం సాక్షి) :** రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీలో నిర్వహించిన వన మహోత్సవంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్, డప్పు నవీన్ సంజయ్ యాదవ్ , ధనుంజయ్, సానెం శ్రీనివాస్ గౌడ్, కాలేద్, ఇస్మాయిల్, గణేష్ నాయక్, రమేష్, అశోక్ అంజన్న, రాముల నాయక్, రవి నాయక్, రఘు కృష్ణ, నరసింహ ముదిరాజ్, దేవేందర్ కుమార్ సంజు, జగదీష్, శ్రీనాథ్, ప్రభు, శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మండల కమిటీ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధాన రోడ్లకు మరమత్తులు చేయించండి

- ఆర్ అండ్ బి ఏఈకి వినతిపత్రం అందించిన బిజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు కె. సంజీవ రెడ్డి



**తాండూరు, జూలై 7 (జనంసాక్షి) :** ప్రధాన రోడ్లుకు మరమత్తులు చెయించాలని కిసాన్ మోర్చా అధ్యక్షులు కె. సంజీవ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆర్ అండ్ బి ఎఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు కె. సంజీవ రెడ్డి మాట్లాడుతూ తాండూరు ముండలం సంగం కలాన్ గ్రామం ప్రధాన రోడ్డు దారుణంగా మారిందన్నారు. వర్షం పడితే ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియని పరిస్థి నెలకొందని తెలిపారు. వెంటనే రోడ్లుకు తాత్కాలిక మరమత్తులు చెయించి సమస్యను పరిషరించాలని కోరారు. ఆర్ అండ్ బి ఏ ఈ స్పందించి కాంట్రాటర్ ను పిల్పించి వివరణ కోరగా త్వరలోనే పనులు ప్రారంబిస్తామని తెలపడం జరిగిందన్నారని వెల్లడించారు. రోడ్ కొరకు ఒక కోటి 72 లక్షలు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రవితోపాటు తదితరులు ఉన్నారు.

## చర్లపల్లి పారిశ్రామికవాడ సమగ్ర అభివృద్ధికి చర్యలు

**కాప్రా, జూలై 7 (జనంసాక్షి) :** పారిశ్రామికవేత్తల సహకారంతో చర్లపల్లి పారిశ్రామికవాడను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రోల్ మాడల్ గా తిర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నమని నూతనంగా ఎన్నికైన చర్లపల్లి ఐలా చైర్మాన్ కె.గోవిందరెడ్డి, సిఐఎ అధ్యక్షుడు డి. శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. చర్లపల్లి ఐలా, సిఐఎ కమిటీలకు నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ప్రతినిదులు సోమవారం సిఐఎ భవన్ లో విలేకర్లతో మాట్లాడారు. ఈసందర్భంంగా గోవిందరెడ్డి మాట్లాడుతు చర్లపల్లి రైల్వే స్టేషన్ కు రద్దీ పెరిగిన దృష్ట్యా పారిశ్రాకవాడలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రాహదారులను 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. అలాగే పారిశ్రామికవాడలోని ఐదు ఫేజులలో సీవరేజ్ ప్లాంట్లు భూగర్భ డ్రైనేజీ, ఒపెన్ డ్రైనేజీల అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. పారిశ్రామికవాడలో పని చేసే కార్మికుల కోసం మహిళలు, మగా వారి కోసం ప్రత్యేకంగా హస్టల్ నిర్మాణం, కార్మికుల కోసం క్యాంటిన్ నిర్మాణానికి ప్రణాలికలు రూపొందించినట్టు తెలిపారు. రక్షణ వ్యవస్థను పరిష్టపరిచేందుకు పోలీసు వారితో కలసి సిసి కెమెరాల ఏర్పాటుచేస్తామని తెలిపారు. సిఐఎ అధ్యక్షుడు డి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల అరోగ్య పరిరక్షణ కోసం ఈఎస్ఐ ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపర్చడంతో పాటు ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్మికులకు ఇన్సూరెన్స్ తో పాటు వివిద




పరిశ్రమలలో పని చేసేందుకు యువతకు శిక్షణ కల్పించి స్కిల్ డెవలప్మెంట్ చేస్తామని తెలిపారు. ముఖ్యంగా మహిళ కార్మికులకు సరైన సౌకార్యలు కల్పించేందుకు మహిళ పారిశ్రామికవేత్తలతో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. బ్యాంకర్ల సమావేశమై పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతులు, లోన్లు వంటి పలు అంశాలపై పని చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఐలా కార్యదర్శి జి.రఘువయ్య, ఉపాధ్యాక్షుడు తాటి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి పి.సురేష్, కోషాధికారి ఇ.మల్లిఖార్జున్ రెడ్డి , సీఐఎ వై. సుధాకర్ రెడ్డి కార్యదర్శి పిఎస్ మోహన్, సంయుక్త కార్యదర్శి ఎమ్.గంగాధర్ బాబు, కోషాధికారి ఎన్.శ్రీనివాన్, పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఎర్రజెండా ఎగిరినప్పుడే ప్రజలకు మేలు

- సిపిఐ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు

**మల్దకల్, జూలై 7 (జనంసాక్షి) :** మండల పరిధిలోనివితలాపురం గ్రామంలో సోమవారంచెన్నయ్య అధ్యక్షతన జరిగిన నూతన మండల కమిటీ ఏర్పాటుకు ముఖ్యఅతిథిగా బి ఆంజనేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వాల్మీకి కమ్యూనిటీ హాల్ లో జులై 23న జరిగే సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచంలో 150 దేశాలలో సమ సమాజ కోసం పీడిత తాడిత ప్రజల కోసం ప్రజల సమస్యలపై నిరంతరం నిస్వార్థంగా ప్రశ్నిస్తున్నటువంటి పార్టీ ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐఅని కొనియాడారు.ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాదని ఆయన ధ్వజమెత్తారు.ఈ దేశంలో కుబేరులు చేస్తున్నటువంటి మోసపూరితమైన వ్యాపారాలు రాజకీయాల గురించి ఆయన ప్రజలకు తెలియజేశారు.మతం ముసుగులో మతం మత్తుతో ప్రజలలో మనస్పార్థాలను పెంచుతూ ఐక్యతకు తావు లేని సమాజాన్ని తయారు చేస్తూ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ భారతదేశంలోని ప్రజల అనుబంధాలను చిన్నా భిన్నం చేస్తూ ఈరోజు కొంతమంది రాజకీయాలు చేయడం ఎంత వరకు సమంజసం



అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. మల్దకల్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మల్దకల్ మండల కార్యదర్శిగా గుంటన్నగారి రంగన్న ఎల్కూర్,సహాయ కార్యదర్శులుమద్దలబండ తిమ్మప్ప,విటలాపురం చెన్నయ్య,కమిటీ సభ్యులు గొంగడి వెంకటేష్, తిమ్మప్ప,రాజు,కిష్టన్న, రత్నం,రాముడు,చిన్న ఆంజనేయులు,ఉదయ్ కుమార్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# రోడ్డు వెడల్పు పేరుతో ప్రజల జీవితాలు ఆగం చేయొద్దు

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్
- 5 ఫీట్ల వెడల్పు పెంచడాన్ని నిరసిస్తూ చేర్యాలలో ఆందోళన
- పలువురి అరెస్టు స్టేషన్‌కు తరలింపు




**చేర్యాల, జూలై 7 (జనంసాక్షి) :** రోడ్డు వెడల్పు పేరుతో ప్రజల జీవితాలలో ఆగం చేయొద్దని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్ అన్నారు. అదనపు డ్రైనేజీ నిర్మాణం పేరుతో రోడ్డు వేయడానికి మార్కింగ్ చేయడాన్ని నిరసిస్తూ సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజారులో జాతీయ రహదారిని నిర్బంధించి ఆందోళన చేపట్టారు. చేర్యాల ఎస్సై వేముల నవీన్ సంఘటన స్థలానికి చేరుకొని పై అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. న్యాయం జరిగేంత వరకు వెళ్లేది లేదని రోడ్డుపై బైఠాయించడంతో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్, యజమానుల సంఘం నాయకుడు అయిత సంపత్ ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారి కళ్యాణ్ చక్రవర్తికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత సంవత్సరం క్రితం సూర్యాపేట నుండి దుద్దెడ క్రాసింగ్ వరకు నిర్మించిన జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా రోడ్డు మధ్యలో నుండి ఇరువైపులా 45 ఫీట్ల చొప్పున మార్కింగ్ చేసి రోడ్డు నిర్మాణంతో పాటు డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టారని, నాడు ఎంతో విలువైన షాపులు, ఇండ్లు, పార్కింగ్ స్థలం సైతం సర్వస్వం కోల్పోయినా ఎలాంటి పరిహారం తీసుకోకుండా ఆర్అండ్ బి, మున్సిపల్ అధికారులకు ఇంటి యజమానులుగా అన్ని విధాల సహకరించామని అన్నారు. సంవత్సరం క్రితమే డ్రైనేజీ, మిషన్ భగీరథ పైపు లైన్, టెలిఫోన్ వైరింగ్ తో పాటు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. రోడ్డు పనులు పూర్తయ్యాయని భావించి రోడ్డు వెడల్పులో తొలగించగా మిగిలిన అసంపూర్తి నిర్మాణాలను ఎంతో కష్టపడి ఫైనాన్స్, అప్పులు తీసుకొచ్చి పునర్నిమించుకొని ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న క్రమంలో చేర్యాలలో ఇప్పటికే తాలూకాకేంద్రం, డివిజన్, పెద్ద మండలం కోల్పోయి వ్యాపారాలు సక్రమంగా నడవకపోవడంతో ఎంతోమంది తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో నేడు సంవత్సరం గడిచిన తర్వాత మరో డ్రైనేజీ అవసరం లేకున్నా అదనంగా డ్రైనేజీ కాలువ నిర్మాణం పేరుతో మరో 5 ఫీట్లకు మార్కింగ్ పెట్టి కూల్చివేస్తామని భయభ్రాంతులకు గురిచేయడం తగదన్నారు. వెంటనే అదనపు డ్రైనేజీ కాలువ నిర్మాణం, విస్తరణ పనులను ఆపివేసి ఇంటి యజమానులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో చేర్యాల పట్టణ ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంటి యజమానుల సంఘం నాయకులు శేరి బాలనారాయణ, కందుకూరి కృష్ణమూర్తి, తాళ్లపల్లి రమేష్, వీరబత్తిని రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్, కందుకూరి శ్రీనివాస్, ఉప్పల చంద్రమౌళి, పెద్ది అంజయ్య, శేరి ప్రసాద్, సామల మహేందర్, తేరాల శంకర్, మురళి గౌడ్, వీరికి సిపిఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు కర్క తిరుపతిరెడ్డి, యువజన సంఘం మండల నాయకుడు అరుట్ల లింగం, తదితరులు మద్దతు ప్రకటించారు.

# విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట




**వనపర్తి బ్యూరో, జూలై 7 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం గోపాల్పేట మండలం బుద్ధారం గండి వద్దగల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో రూ. 13.50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థులు ఆటపాటలతో ఘనంగా స్వాగతం పలికారు.ప్రభుత్వం విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని, ఈ క్రమంలోనే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచి విద్యార్థుల ఇబ్బందులను తొలగించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మునుపెన్నడూ లేని విధంగా నేడు విద్యా సంవత్సరం ప్రారంభ దశలోనే పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, పంపిణీ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులు అనేక అంశాలను నేర్చుకోవచ్చునని ఉన్నత చదువుపై దృష్టి సారించి కన్న తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో టీజీ ఈ డబ్ల్యు ఐ డి సి ఈ రామచంద్రం, డి ఈ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉద్యోగ కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలి




**మాగనూర్, జూలై 7 (జనం సాక్షి) :** కార్మికులకు నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్ లను రద్దు చేయాలని కార్మిక చట్టాలను రక్షించాలని కోరుతూ జులై 9 దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు కోరారు. సోమవారం ఎంఆర్సి కార్యాలయంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంఈఓ మురళీధర్ రెడ్డి కి అందజేశారు, ఈ సందర్భంగా పుంజ నూర్ ఆంజనేయులు మధ్యా హ్న బోజన కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ ఈ చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశా రు .రాష్ట్ర వ్యాప్తంగా జరిగే సమ్మెలో మాగనూరు మండ లం మధ్యాహ్న భోజన కార్మి కులు క్షేత్రస్థాయికులు పాల్గొం టున్నారని తెలిపారు. కార్మికులకు నష్టం కలిగించే విధానాలను పాలకులు వెనక్కి తీసుకోవాలని డిమాం డ్ చేశారు.ఈ వినతి పత్రం అందజేసిన వారిలో మధ్యా హ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు ప్రమీల సంతోషి గౌసియా నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకు ఉద్యమించిన ఎమ్మార్పీఎస్



**బిజినేపల్లి, జూలై 7 (జనం సాక్షి) :** మాదిగ, మాదిగ ఉపకులాల హక్కుల సాధనకై ఉద్యమించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కరిగల దశరథం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లామాట్లాడుతూ కరిగళ్ల దశరథం మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాలు తమ హక్కుల సాధనకై పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించడం జరిగిందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల ఫలాలు మాదిగ, మాదిగ ఉప కులాలు వినియోగించుకొని విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు. మాదిగల 30 యేండ్ల పోరాటంలో మాదిగ బిడ్డల ప్రాణాల సైతం, జీవిత త్యాగాలు, అన్ని వర్గాల ప్రజల మద్దతు, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కులసంఘాల మద్దతుగాను యావత్తు మాదిగ, మాదిగ ఉపకులాలు గుండెలో పెట్టుకుంటామని, గత 40 సంవత్సరాల జీవిత ప్రయాణంలో సామాజిక పోరాటాలు చేసి మాదిగలకు ఆత్మ గౌరవం, హక్కులు సాధించి, రాజ్యాధికార ప్రయాణం చేస్తున్నా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన దినం యావత్తు సమాజం జరుపుకుంటుందని మాదిగలతో ఈ సమాజనికి అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం కోసం పోరాటాలు చేస్తున్నందుకు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ జెండా మోస్తున్నందుకు గర్వపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరిగల రాజు,దుబ రాము, మండల ఉపాధ్యక్షుడు, కార్యదర్శి మంగి రాజేష్,జిల్లా కళా నేత బోనాసిరాజు, మంగి అంజి, ముల్గర శ్రీను, గౌరరం కృష్ణయ్య, మొల్గరా రాములు, మేతరి సత్యం, ముల్గర పవన్, గుంపాల శ్రీకాంత్, గుంపాల వినోద్, కరిగెళ్ళ బాలకృష్ణ, గుంపాల కృష్ణ, బోట్కా శ్రీకాంత్, గుడిసే పవన్, కట్నాల శివ, గుడ్ల పవన్, కరిగాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో, జూలై 7 (జనం సాక్షి) :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదు లకు ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సమావేశ మంది రంలో సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమానికి 30 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదా రులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీల ను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్పెషల్ ఆఫీసర్ లు మండలం లో మధ్యన భోజనం తనకి చేయాలని సూచించారు. మండలం లో రివ్యూ నిర్వ హించలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం



**మెదక్, జూలై 7 (జనం సాక్షి) :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 ఫిర్యాదులు అందాయి. భూ సమస్యలు- 29. ఇందిరమ్మ ఇండ్ల కొరకు -07, పింఛన్లు -04, ఇతర సమస్యలు -21 జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ నగేష్, డి.ఆర్.ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం




**మక్తల్, జూలై 07 (జనంసాక్షి) :** జులై 9న కార్మిక, కర్షకుల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరిగే సమ్మె విజయవంతం చేద్దామని సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బల్ రామ్, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ పిలుపునిచ్చారు. సోమవారం మక్తల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాలుగా కార్మికులపై రైతులపై సామాన్య ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్నదని విమర్శించారు. రైతును వ్యవసాయని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి పద్ధతికి నిరసనగా దేశవ్యాప్తంగా జూలై 9 కార్మికులు రోడ్లపైకి వచ్చి నిరసన తెలియజేయనున్నారని తెలిపారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో కార్మికులు కర్షకులు ఐక్యంగా నిరసన ర్యాలీలలో సభలలో పాల్గొనాలని కార్మిక కర్షక వ్యతిరేక విధానాల పైన నిరసన వ్యక్తం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# బాధితులకు సత్వర న్యాయం అందించాలి

- ఎస్పి యోగేష్ గౌతం



**నారాయణపేట జిల్లా బ్యూరో, జూలై 7 (జనం సాక్షి) :** బాధితులకు సత్వర న్యాయం అందించాలనీనారాయణపేటఎస్పి.యోగేష్ గౌతం అధికారులను ఆదేశించారు.ప్రతి సోమవా రం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 మంది అర్జీదారు లతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యా దులపై తక్షణ చర్యలు తీసు కొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యా దగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యా దులపై క్షేత్ర స్థాయిలో పరిశీ లించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగు తోందని ఎస్పి తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురా వద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యా దుకు సంబంధించిన విష యాలు తెలపాలని ఎస్పి తెలిపారు. ప్రజలు అత్యవ సర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# మహిళ రైతు ఆత్మహత్యాయత్నం



**ఊర్కొండ, జూలై 7 (జనం సాక్షి) :** మండలంలోని ఊర్కొండపేట గ్రామ శివారులో సర్వే నంబర్ 220లో ఏ.3.39 గుంటలు భూమి మా తాతల కాలం నుండి మా స్వాధీనంలో ఉందని శశికళ, శేఖర్ రెడ్డిలు తెలిపారు. వాటిలో కోళ్ల ఫారం పెట్టుకొని జీవనోపాధి పొందుతున్నాము. మా అవసరాల కోసం బ్యాంకు లోన్ తీసుకొని వన్ టైం సెటిల్ మెంట్ చేసుకొని పూర్తిగా చెల్లించామని అన్నారు. బ్యాంకు వారు మా భూమి విడుదల చేసినట్లుగా మా వద్ద అన్ని రకాల రశీదులు ఉన్నాయన్నారు. బ్యాంకు వారికి మా మధ్య కోర్టులో కేసులు 3 సంవత్సరాలుగా నడుస్తుండగా మధ్యలో ఓ కాంగ్రెస్ ఎంపీ పిఏ బంధువులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మా భూమిని పట్టా చేసుకున్నారు. నేడు తిరిగి వేరేవాళ్ళకు రిజిస్ట్రేషన్ చేస్తున్నారని తెలిసి తహసీల్దార్ కార్యాలయం చేరుకోని మా స్వాధీనంలో ఉన్న భూమి ఇలా చేతులు మారుకుంటు పోతే మా జీవనోపాధి ఎలా అని మనస్తాపం చెంది వెంట తెచ్చుకున్న పెట్రోల్ ను మీద వేసుకుంటున్న క్రమంలో పోలీసులు జోక్యం చేసుకొని రైతు నుండి పెట్రోల్ డబ్బాను లాక్కొన్నారు.


# ఘనంగా తిరుమలగుట్ట వెంకటేశ్వరస్వామి జాతర



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూలై 7 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని బహార్ పేటలో ఉన్న శ్రీ తిరుమల గుట్ట వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆషాఢ శుద్ధ ఏకాదశి సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే జాతర మహోత్సవాలు ఘనంగా జరిగాయి.సందర్భంగా సోమవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి,బిజెపి నాయకులు అపిరెడ్డిపల్లి రాము,దత్తు, ఫౌండేషన్ సభ్యులు, దేవాలయ నిర్వాహకులు, భక్తులతో కలిసి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. జాతర సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వ రస్వామి ఆశీస్సులు అందరి పై ఉండాలని కోరారు. శ్రీ తిరుమల గుట్ట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అసంపూర్తిగా అనేక పనులు ఉన్నాయని దేవాలయ నిర్వా హకులు తన దృష్టికి తీసుకప చ్చారని, ఆయా పనులను పూర్తి చేసేందుకు త్వరలోనే ప్రణాళికలు రూపొందించి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. అనంతరం దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ రెడ్డిని శాలువలతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, మన్నె గోపాల్, హన్మంతు ముదిరాజ్, నర్సింహనా యుడు, వై.సంతోష్, నర్సింహ, ఎం.సంతోష్, అశోక్, నందుకుమార్, నాగురావు, కృష్ణ యాదవ్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పోలేపల్లి గ్రామపంచాయతీ అక్రమాలపై ఎమ్మెల్యే ఆగ్రహం

- డిపిఓ నిర్లక్ష్యంపై అనిరుధ్ రెడ్డి ఆగ్రహం
- గ్రామస్తుల నిరసనకు స్పందించిన ఎమ్మెల్యే
- తక్షణం చర్యలు తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసిన ఎమ్మెల్యే




**జడ్చర్ల, జూలై 7 (జనం సాక్షి) :** మండల పరిధిలోని పోలేపల్లి పంచాయతీలో జరిగిన రూ.1.73 కోట్ల నిధులు దుర్వినియోగంపై తక్షణం చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ విషయంలో డిపిఓ నిర్లక్ష్యం పట్ల ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. డిపిఓ నిర్లక్ష్యం కారణంగానే పోలేపల్లి అక్రమాలపై చర్యలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోందని అభిప్రాయపడ్డారు. పోలేపల్లి గ్రామ పంచాయతీలో జరిగిన అక్రమాలు నిధుల దుర్వినియోగంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడం, ఈ విషయంలో డి.ఎల్.పి.ఓ తో అధికారులు విచారణ జరిపించడంతో పోలేపల్లి పంచాయతీలో రూ.1.73 కోట్ల మేరకు నిధులు దుర్వినియోగం అయ్యాయని పోలేపల్లి సర్పంచ్ జనంపల్లి చేతన రెడ్డి, అప్పట్లో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి ఈ అక్రమాలకు పాల్పడ్డారని డి.ఎల్.పి.ఓ నివేదిక ఇవ్వడం అందరికీ తెలిసిందే. అయితే ఇది జరిగిన కొన్ని నెలలు కావస్తున్న డిపిఓ ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. డి.ఎల్.పి.ఓ విచారణలో అక్రమాలు జరిగాయంటూ స్పష్టమైన నివేదిక ఇచ్చినప్పటికీ ఈ అంశాన్ని మరోసారి విచారించాలంటూ డి.ఆర్.డి.ఏ పిడి, పి.ఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జడ్చర్ల ఎంపీడీవోలతో త్రిమెన్ కమిటీని ఏర్పాటు చేయడం, ఆ కమిటీ తమ విచారణను పూర్తి చేసి 3 నెలలు కావస్తున్నా నివేదికను సమర్పించకపోవడం పట్ల అనిరుధ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే పోలేపల్లి గ్రామస్తులు సోమవారం నిరసన దీక్షలు ప్రారంభించి నిధుల దుర్వినియోగంపై తక్షణ చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. ఈ విషయంగా స్పందించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో ఫోన్ లో మాట్లాడి పోలేపల్లి అక్రమాలపై తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. డిపిఓ నిర్లక్ష్యం కారణంగానే అక్రమార్కులపై చర్యలు తీసుకోవడం ఆలస్యం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కమిటీ నివేదికను తెప్పించుకొని రూ.1.73 కోట్లు అక్రమాలకు పాల్పడిన వారి నుండి ఆ మొత్తాన్ని రికవరీ చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ విషయం గురించి వెంటనే చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద**

**ప్రజావాణికి జిల్లా అధికారులు ఖాదీ వస్త్రాలు ధరించి హాజరు కావాలి**



**వరంగల్ ప్రతినిధి, జూలై 7(జనంసాక్షి):** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి,ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఉమారాణి లు పాల్గొని ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 78 దరఖాస్తులు రాగా ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి 37, కలెక్టరేట్ కు 6, జిల్లా పంచాయతీ శాఖకు సంబంధించిన 6 దరఖాస్తులు, మిగతా శాఖలకు సంబందించిన దరఖాస్తులు 29 స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఖాదీ కార్మికుల ప్రోత్సాహించేందుకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా ఖాదీ వస్త్రాలు ధరించి హాజరు కావాలన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవన భృతి పెంపొందించుటకై స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులు ఆయా స్టాల్స్ సందర్శించి వస్తు సామాగ్రి, తినుబండారాలను కొనుగోలు చేసినచో స్వయం సహాయక సంఘాలను ప్రోత్సాహం కల్పించివచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

**గోడ పత్రి ఆవిష్కరణ..**

ఇండస్ట్రియల్ జి యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్చేయింజ్ తెలంగాణ గోడ పత్రికను జిల్లా కలెక్టర్ సత్య శారద చే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు, నైపుణ్యం కలిగిన వ్యక్తులకు శుభవార్తగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగలు పొందడానికి వీలుగా ఉచిత నమోదు చేసుకోవాలని నమోదుకై గోడ పత్రికలో సూచించిన స్కానర్ తో మొబైల్ ద్వారా స్కాన్ చేసి బయోడేటా నమోదు చేసినట్లయితే ప్రవేటు ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిబిసిడివో పుష్పలత, కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వప్రసాద్ వరంగల్, ఖిలా వరంగల్ తహసిల్దార్లు ఇక్బాల్,నాగేశ్వర్ రావు, సంబంధిత శాఖల అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిర్మల్ ఐటిఐకి రాష్ట్రస్థాయి ఎక్సలెన్స్ అవార్డు

**మంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకున్న ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి**




**నిర్మల్ బ్యూరో, జూలై 07 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని శాంతినగర్ లో గల రాజీవ్ గాంధీ ఐటిఐ రాష్ట్రంలోనే ఉత్తమ కళాశాలగా ఎక్సలెన్స్ అవార్డును అందుకుంది. డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయ్మెంట్, ట్రైనింగ్, గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉత్తమ కళాశాలగా ఎంపిక చేశారు. ఈ మేరకు హైదరాబాదులోని శాఖ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనా శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతులమీదుగా నిర్మల్ ఐటిఐ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి పురస్కారాన్ని అందుకున్నారు. నిర్మల్ జిల్లాకేంద్రంలో ఎగ్జిబిషన్ సొసైటీ ద్వారా ఏర్పాటుచేసిన రాజీవ్ గాంధీ ఐటిఐ ఎంతోమంది యువతి, యువకులకు ఉద్యోగ, స్వయం ఉపాధి కోర్సులను నేర్పించడంతోపాటు ఉపాధిని ఇచ్చేందుకు దోహద పడిందని నిర్వాహకులు కొనియాడారు. తమ కళాశాలకు రాష్ట్రస్థాయి ఎక్సలెన్స్ అవార్డు దక్కడంపై ఎగ్జిబిషన్ సొసైటీ చైర్మన్ ఆదిత్య మార్గం, కార్యదర్శి చంద్రశేఖర్, పాలకమండలి సభ్యులు, ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజా ఫిర్యాదులను నిర్లక్షం చేయొద్దు

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** ప్రజా ఫిర్యాదుల్లో నిర్లక్షం చేయవద్దని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని లు హాజరై అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఫిర్యాదులను అందజేయడానికి ఆర్జీ దారులు తరలి వచ్చారు. ఆయా మండలాల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.



# గుర్తింపు లేని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ట్రస్మా జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్**

**నిర్మల్ బ్యూరో, జులై 07 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లాలోని గుర్తింపు లేని పాఠశాలలను వెంటనే రద్దు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ట్రస్మా జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్వర్ రావుల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం పిర్యాదు విభాగంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత 5 సంవత్సరాల నుండి కొన్ని పాఠశాలలో కేవలం 7వ తరగతి వరకే అనుమతులు ఉన్న 10వ తరగతి క్లాస్ లు నిర్వహిస్తున్నారని, సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగ క్లాసులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు.. ఇప్పటికే పలుమార్లు డియివో కి వినతులు సమర్పించిన ఎటువంటి చర్య తీసుకోవడం లేదని అన్నారు. విద్యార్థులు అనుమతులు లేని పాఠశాల్లో చదవడం వల్ల వారి సర్టిఫికెట్స్ పొందడం లో ఇబ్బంది అవుతున్నారు.నేటి కాలంలో విద్యార్థికి సర్టిఫికెట్స్ అనేవి యెంత ముఖ్యమో ఆలోచించి విద్యార్థి భవిషత్తు దెబ్బతీయద్దని కోరుతూ ,ఈ విషయమై వచ్చే వారం లోపు చర్యలు తీసుకోనట్టయితే జిల్లాలోని రెండు ట్రస్మాల ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నిర్మల్ జిల్లా బాధ్యులు, టౌన్ బాధ్యులు చంద్ర గౌడ్ ,శ్రీధర్, పద్మనాభగౌడ్ ,శ్యామ్ ప్రకాష్ ,అబ్బాస్ ,షబ్బీర్ ,ప్రమోద్ రావు ,వినోద్ ,శ్రీనివాస్ ,సిద్దార్థ్ రెడ్డి ,సాయన్న గౌడ్,ఖాలిక్, వివిధ పాఠశాలల కరెస్పాండంట్ లు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే..**



**జయశంకర్ భూపాల పల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజల సమస్యలు పరిష్కరించడానికి పోలీసు అధికారులు కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ వివిధ రకాల సమస్యలతో వచ్చిన 18 మంది బాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా, పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలనీ ఎస్పీ పేర్కొన్నారు.

# నవోదయలో దరఖాస్తులకు ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అడ్మిషన్ల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. దరఖాస్తుల చివరి తేది జూలై 29 వరకు ఉన్నట్లు చెప్పారు. జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశం కోసం 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆన్లైన్ దరఖాస్తుల్ని ఆహ్వానిస్తున్నారని, ఈ నోటిఫికేషన్ను నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేయు విద్యార్థులు https://navodaya.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన సూచించారు. విద్యార్థులు స్థానిక జిల్లా వాసులై ఉండాలని, 2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ఉండాలని, 2014 మే 1 నుండి 2016 జూలై 31 మధ్య జన్మించినవారు మాత్రమే అర్హులని చెప్పారు. ప్రభుత్వ, లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 3, 4వ తరగతులు పూర్తిచేసి ఉండాలని, అన్ని పాఠశాలలకు సమాచారం అందించి విద్యార్థులు దరఖాస్తు చేయు విధముగా అవగాహన కల్పించాలని డీఈఓ కు సూచించారు. పరీక్షా నిర్వహణ డిసెంబర్ 13న ఉంటుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఉత్తమ విద్యా బోధన కలిగిన నవోదయ విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర సమాచారం కొరకు 9110782213, 7993263431 హెల్ప్ లైన్ నంబర్ల కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జవహర్ నవోదయ కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణిమ, డీఈఓ రాజేందర్, నవోదయ కళాశాల మాథ్స్ ఉపాధ్యాయులు సురేష్, లైబ్రేరియన్ లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఏపీవో మృతి

**మూడు నెలలుగా వేతనాలు లేక మనోవేదన**





**పాలకుర్తి, జూలై 07(జనంసాక్షి) :** మూడు మాసాలుగా వేతనాలు అందడంలేదు.. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన దేవరుప్పుల ఏపీవో గుండెపోటుతో మృతి చెందిన ఘటన సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన కమ్మగాని శ్రీనివాస్ రెండు దశాబ్దాల కాలంగా ఎస్ఆర్ఈజీఎస్ లో ఏపీవోగా పని చేస్తున్నాడు. ప్రస్తుతం శ్రీనివాస్ దేవరుప్పుల మండల ఏపీవోగా విధులు నిర్వహిస్తున్నాడు. గత మూడు మాసాలుగా వేతనాలు అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. గత కొద్ది రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో శ్రీనివాస్ మనోవేదనకు గురయ్యాడు. రోజు విధులకు హాజరవుతు న్నప్పటికీ ముభావంగా ఉండేవాడు శ్రీనివాస్. సోమవారం రోజు రోజువారి లాగానే మండల కేంద్రంలోని జనగాం రోడ్డులో వాకింగ్ కు వెళ్ళాడు. వాకింగ్ కు వెళ్లిన శ్రీనివాస్ గుండె బరువుగా కల్వర్టుపై కూర్చున్నాడు. ఒక్కసారిగా కార్డియాక్ అరెస్ట్ కావడంతో గుండె అగిపోయి అక్కడే కుప్పకూలాడు. స్థానికులు గమనించి హుటాహుటిన మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. శ్రీనివాస్ మృదు స్వభావిగా పేరొందాడు. అందరిని అప్యాయంగా పలకరించేవాడని స్థానికులు గుర్తు చేసుకున్నారు. వాకింగ్ కు వెళ్లిన వ్యక్తి తిరిగి విగత జీవిగా రావడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు కన్నీరు మున్నీరయ్యారు.

**ఈజీఎస్ సిబ్బంది నిరసన**

మూడు మాసాలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో మనోవేదనకు గురై శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందాడని, ఆయన కుటుంబానికి ఆన్యాయం చేయాలని జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన ఈజీఎస్ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు మృతదేహాన్ని అంత్యక్రియలకు తీసుకెళ్లమని స్పష్టం చేశారు. అనంతరం ఘటన స్థలానికి డీఆర్డీవో పీడీ వసంత చేరుకొని ఆర్థిక సాయం అందచేశారు. అనం తరం అంత్యక్రియలు సజావుగా జరిగాయి.

# ఆడబిడ్డల పెండ్లికి ఆర్థిక చేయూతే కళ్యాణలక్ష్మి

**స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**స్టేషన్ ఘన్పూర్, జూలై 07 ( జనం సాక్షి ) :** పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు పెళ్లి భారం తగ్గించి ఆర్థిక చేయూత అందించాలనే ఉదేశ్యంతో అమలు చేస్తున్న పథకం కల్యాణ లక్ష్మి పథకమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఒక్క స్టేషన్ ఘనపూర్ మండలంలోనే ఇప్పటివరకు 2వేల 721మంది లబ్ధిదారులకు సుమారు 23కోట్ల 71లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం పై 8లక్షల కోట్ల అప్పులు ఉన్నా, పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటి నుం డి పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తుందని అన్నారు. మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలను అందిస్తు న్నట్లు వెల్లడించారు. రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పేదలందరికి ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో ఇళ్ల నిర్మాణానికి 22వేల 500కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొని యాడారు. అందులో భాగంగానే నియోజకవర్గానికి 3500 ఇల్లు వచ్చాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా వస్తాయని హామీ ఇచ్చారు. సంక్షేమపథకాల అమలులో ఎలాంటి అవినీ తికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఎవరూ కూడా పథకాల అమలులో ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షే మ ప్రభుత్వంగా పని చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ లు శ్రీకాంత్, సతీష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నల యూరియా కష్టాలు

**యూరియా బస్తాల కోసం బారులు తీరిన రైతులు**

**నల్లబెల్లి, జులై 07 (జనంసాక్షి):** యూరియా బస్తాల కోసం రైతులు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు సోమవారం భారలు తీరారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి యూరియా వచ్చిందన్న సమాచారాన్ని తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో మండల కేంద్రానికి చేరుకొని యూరియా కోసం పడి కాపులు కాచారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున రైతులు వ్యవసాయ పనులతో బిజీగా ఉన్నారు. ఈ తరుణంలో యూరియా కోసం పనులు మానుకొని గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడవలసిన దుస్థితి ఏర్పడిందని రైతులు ఆందోళనను వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని రైతుల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నీటిని ఎత్తిపోసే అవకాశమున్నా నిర్లక్ష్యం చేస్తుండ్లు

**కన్నెపల్లి మోటార్లతో వరద ప్రవాహాన్నిఎత్తిపోయచ్చు**

**ఈ ప్రాంత రైతుల గోసను పట్టించుకోని మంథని ఎమ్మెల్యే**

**సర్కారు స్పందించకపోతే పోరాటం తప్పదు**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్..**



**కాళేశ్వరం, జూలై 07 (జనంసాక్షి) :** వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రస్తుతం మహారాష్ట్ర నుంచి వస్తున్న వరద ప్రవాహాన్ని కన్నెపల్లి మోటార్ల ద్వారా ఎత్తిపోసే అవకాశమున్న రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం చేసి, రైతులను మోసం చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టు కన్నెపల్లి పంపుహౌజ్ ను ఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. మేడిగడ్డ బ్యారేజ్ గేట్లు వేసి నీటి నిల్వ చేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీటినీ ఎత్తిపోసే అవకాశముందని అన్నారు. వర్షాలు లేకపోవడంతో గోదావరి పరిహాక ప్రాంతాల్లో చెరువులు, కుంటలు, కాలువలు నీరు లేక ఎండిపోయి రైతులు వరి నారుమడులు అలికే పరిస్థితులు కనబడడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ను రేవంత్ సర్కార్ తో కలిసి స్థానిక శాసనసభ్యుడు, మంత్రి శ్రీధర్ బాబు నిర్లక్ష్యం చేశారన్నారు. గద్ద తన పిల్లలను తానే చంపుకుని తిన్న చందంగా మంథని ప్రజల పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలు నీరు లేక ఎండిపోతున్న దృశ్యం కనబడుతుందన్నారు. భూగర్భ జలాలు వట్టిపోయాయని, మత్స్య సంపదకు ఆటంకాలు ఏర్పడ్డాయన్నారు. హరీష్ రావు చెప్పినట్టు గోదావరిలో ప్రస్తుతం ఉన్న నీటిని కన్నెపెల్లి పంప్ హౌస్ మోటార ద్వారా వాడుకోవచ్చుని ,వాటిని వినియోగిస్తే తెలంగాణకు సుమారు 15 జిల్లాలకు నీరు అందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ స్పందించి మోటర్లు ఆన్ చేసి నడిపించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం తప్పదన్నారు.

# పోడు భూముల సమస్యలు పరిష్కరించాలి

**తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్**




**ఏటూరునాగారం, జులై 07(జనంసాక్షి) :** ఐటిడిఏ పరిధిలోని వెంకటాపురం వాజేడు, కన్నాయిగూడెం ఏటూరు నాగారం మండలాలలో పోడు భూముల వారసత్వ సమస్యలు పరిష్కరించాలని, పోడు భూములకు వ్యవసాయ బోర్లు, కరెంటు సౌకర్యం, పోడు భూముల పట్టాలకు బ్యాంకు రుణాలు ఇప్పించాలని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పిఓ చిత్ర మిశ్రా కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దామోదర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న రెవెన్యూ పోడు భూముల వివాద సమస్య వెంటనే జాయింట్ సర్వే నిర్వహించి సమస్య పరిష్కరించాలని, సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పోడు భూముల వారసత్వ సమస్యల తోపాటు ప్రతి ఎకరానికి రైతుబంధు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గొంది రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు ఇర్ప శ్రీను, కోరం చిరంజీవి, కోటే కృష్ణారావు, తోలం కృష్ణయ్య పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
08 జూలై 2025

# ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా స్పందన కరువు

- మూడు నెలలు గడిచినా పరిష్కారం నిల్

**ఖమ్మం, జూలై 7 (జనం సాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నారు. స్వయంగా జిల్లా కలెక్టర్ కు తమ గోడు వెళ్లపోసుకుంటే ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ప్రజలు కోటి ఆశలతో ప్రజావాణి కి వస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో ఆయా విభాగాల అధికారులు అంతగా చొరవ చూపడం లేదు. ఫలితంగా బాధితుల బాధలు తీర్చే నాధుడే కరువయ్యాడు.



**మూడు నెలలు గడిచిన స్పందన లేదు**

ముదిగొండ మండలం మాదాపురం గ్రామానికి చెందిన పడిశాల మధుసూదన్ రావు 2023 సంవత్సరం అక్టోబర్ నెలలో సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేశాడు. నేటి వరకు దానికి సంబంధించిన బిల్లు విడుదల కాలేదు. ఇదేమిటని ఆరా తీసేందుకు పలుమార్లు సంబంధిత కార్యాలయానికి మధుసూదన్ రావు వెళ్లగా అధికారుల నుండి సరైన సమాధానం రాలేదు. దీంతో విసిగి వేసారిన బాధితుడు సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని అడిగాడు. అయినప్పటికీ అధికారులు సరియైన సమాచారం ఇవ్వకుండా చేతులు దులుపుకున్నారు. దీనిపై మరింత సమగ్రంగా లోతుగా వివరాలు సేకరించగా అసలు ఆ వర్కు ఇంకా స్టార్ట్ చేయని జాబితాలో అధికారులు చేర్చారు. ఇది పంచాయతీరాజ్ అధికారుల తీవ్ర నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం. పని పూర్తి చేసి మూడేళ్లు గడిచినప్పటికీ అసలు పని స్టార్ట్ కాలేదు అని చూపించడం, ఇదేమని ప్రశ్నించిన బాధితుడిని పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తూ కార్యాలయం చుట్టూ తిప్పుతూ వేధిస్తున్నారని బాధితులు పేర్కొన్నాడు. దీంతో మరింత మనోవేదనకు గురైన మధుసూదన్ రావు 2025 మార్చి నెల 17వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణిలో సమస్యపై ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును స్వీకరించిన అడిషనల్ కలెక్టర్ సంబంధిత ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయానికి ఫిర్యాదును పరిశీలించి న్యాయం చేయాలని ఆదేశించారు. ఫిర్యాదు చేసి మూడు నెలలు గడిచినప్పటికీ నేటికీ మధుసూదన్ రావుకు న్యాయం జరగలేదు. స్వయంగా జిల్లా ప్రజావాణిలోనే ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయం జరగకపోవడంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలోకి బాధితుడు చేరుకున్నాడు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వాటి స్థితిగతులు తెలుసుకొని మధుసూదన్ రావు లాంటి బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పని పూర్తయినప్పటికీ అసలు పనే ప్రారంభించలేదని జాబితాలో చేర్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

# కబ్జా నుంచి గ్రామ కంఠం భూమిని కాపాడండి

- ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు
- కార్యదర్శి సర్వే చేసి గ్రామ కంఠంగా నిర్ధారణ
- ఎంపీవో, ఎంపీడీవో, తహసిల్దార్ లకు రిపోర్ట్
- ఆక్రమణ ను ఫిర్యాదు చేసి మాల కులస్తులపై కత్తులతో దాడి
- ఆక్రమణల వెనకాల అధికారుల హస్తం
- ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కు స్థలంను కేటాయించాలి



**భూదాన్ పోచంపల్లి, జూలై 7 (జనం సాక్షి) :** కబ్జా కోరుల నుంచి గ్రామ కంఠం భూమిని కాపాడాలని సుంకరి రవికుమార్, సుంకరి కృష్ణ స్వామి లు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణిలో భూదాన్ పోచంపల్లి మండలం కప్రాయిపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 169, 170 పట్టా భూమి పక్కన, గ్రామ కంఠం భూమిని ఆక్రమణకు గురి చేశారని పేర్కొన్నారు. సుమారు 1000 గజాల భూమిని ఎర్రబోతు మధుసూదన్, ఎర్రబోతు నరసింహ, ఎర్రబోతు ప్రభాకర్ అక్రమంగా ఆక్రమించి ఫెన్సింగ్ చేశారని , ఇట్టి విషయం మండల ,డివిజన్ ,జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినందుకు మాలల పై కక్ష కట్టి కత్తులతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని తెలిపారు. భూమి విషయమై మండల, జిల్లా స్థాయి అధికారులకు పలు మార్లు ఫిర్యాదు మేరకు ఎట్టకేలకు గ్రామపంచాయతీ కార్యదర్శి సర్వే చేయించి గ్రామ కంఠం భూమి గా నిర్ధారించారని, గ్రామ రెవెన్యూ సదస్సులో ప్రకటించినట్లు వివరించారు. ఆక్రమణకు గ్రామ మండల స్థాయి అధికారుల ప్రమేయం ఉన్నట్లుగా అనుమానం వ్యక్తం చేశారు. పలుమార్లు జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టి పట్టనట్లు గా వ్యవహరించడం తీరు చూస్తే కబ్జా దారులకు వత్తాసు పలుకు తున్నట్లు గా ఉంది అన్నారు. ఎస్సీ ల ఇళ్లకు సమీపంలో ఉన్న గ్రామ కంఠం లో కమ్యూనిటీ హాలు నిర్మించాలని కోరారు. గ్రామంలో ఎక్కడ స్థలం లేని కారణంగా కమ్యూనిటీ హాల్ నిర్మించడం కొరకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## రాజవరం ఫీల్డ్ అసిస్టెంట్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు



**తిరుమలగిరి (సాగర్), జూలై 7 (జనంసాక్షి) :** ఉపాధి హామీ పనులలో అవకతవకలకు పాల్పడిన రాజవరం ఫీల్డ్ అసిస్టెంట్ కప్పల సైదులు పై చర్యలు తీసుకోవాలని, సోమవారం ప్రజావాణిలో సిపిఎం తిరుమలగిరి (సాగర్) మండల కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.. 2024 నుండి గ్రామంలో ఉపాధి హామీ పనులు దూర ప్రాంతాలలో చేయిస్తూ , అక్కడికి ప్రజలను తన సొంత ట్రాక్టరు పై తీసుకువెళ్లి ,చార్జీలు వసూలు చేస్తూ, అక్కడ పనులు జరిపించారని , ఈ క్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ,టెక్నికల్ అసిస్టెంట్లు ఇద్దరూ కలిసి ప్రజల వద్ద నుండి ఒక్కొక్కరి వద్ద వారానికి 200 రూపాయల చొప్పున వసూలు చేశారని, ఈ క్రమంలో దాదాపు 3 లక్షల రూపాయల వరకు అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు .వారిపై తగు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వేములకొండ పుల్లయ్య, నల్లబెల్లి జగదీష్, రవీందర్ లు ఉన్నారు.

## సమస్యల వలయంగా మొండిచింత కాలనీ

- పట్టించుకోని మున్సిపల్ కమిషనర్



**చేర్యాల, జూలై 7 (జనంసాక్షి) :** చేర్యాల మున్సిపాలిటీలోని మొన్న చింతల కాలనీలో నీటి సమస్య ఏర్పడి అనేక నెలలు గడుస్తున్న, అనేకసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోకపోవడంతో సిద్దిపేట కలెక్టరేట్ ముందు కానీ నీటి బిందెలతో కాలనీవాసులు ధర్నా చేశారు.మొండి చింత కాలనీలో ప్రాథమిక పాఠశాల, పోచమ్మ గుడి ఉంది. ఆ కాలనీ లో ఒక సైడు నివసించే త్రాగు నీటిఅవసరాలకోసం ఒకే బోరు ఉండి అది చెడిపోయి నెలలు గడుస్తున్నా చేర్యాల మున్సిపల్ కమిషనర్ కి పలుమార్లు ఫిర్యాదుల ద్వారా తెలిపిన పట్టించుకోకపోవడంతో కాలనీ సమస్య తీరలేదు. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక మురుగనీరు ఎక్కడికక్కడ పేరుకుపోయి దోమల బెడదవోలతో కాలనీవాసులు అనారోగ్యానికి గురి అవుతున్నారు. పనులలో నిర్లక్ష్యం వహిస్తున్న కమిషనర్ ను సస్పెండ్ చేసి అలాగే బోరు మోటర్ రిపేరు చేయించి కాలనీ నీటి సమస్యను తక్షణమే తీర్చాలి అని సిద్దిపేట కలెక్టరేట్ ఆఫీస్ ముందు కాలనీవాసులు ధర్నాకు దిగారు.

# జర్నలిస్టులు ఇండ్లు, ఇండ్ల స్థలాలను కోరడం న్యాయమైనదే..

- వర్షం కురుస్తున్నా టిడబ్ల్యూజేఎఫ్ దీక్షలు కొనసాగింపు



**కొల్లాపూర్/నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, జూలై 7 (జనంసాక్షి) :** జర్నలిస్టులు ఇండ్లు ఇండ్ల స్థలాలను కోరడం న్యాయబద్ధమైన కోరికను ప్రభుత్వ పాలకులు నెరవేర్చాలని జిల్లా వాల్మీకి సంఘం నాయకులు భోగ్యం రామచందర్ కె.వి.ఆర్ గ్రూప్ నాయకులు విజయ్ కుమార్ తెలిపారు.సోమవారం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం నిర్వహిస్తున్న దీక్షలు 13 వ రోజుకు చేరుకున్నాయి ఈ దీక్షలో టిడబ్ల్యూజేఎఫ్ ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ జిల్లా అధ్యక్షులు రామచంద్రం కొల్లాపూర్ తాలూకా కన్వీనర్ జలక మద్దిలేటి జిల్లా నాయకులు మల్లికార్జున సాగర్ సీనియర్ జర్నలిస్టులు బచ్చలకూర కురుమయ్య కారంగి గోవిందు భాను ప్రకాష్ రామకృష్ణ జల్లాపూర్ సురేందర్ రాము దీక్షలు చేపట్టారు అనంతరం ఆర్డీవో బన్సీలాలకు కొల్లాపూర్ నియోజక వర్గం పట్టణ జర్నలిస్టులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.జిల్లా వాల్మీకి నాయకులు భోగ్యం రామచందర్ విజయ్ కుమార్ కురుమయ్యలు దీక్షలకు మద్దతు ప్రకటించి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు పట్టుదలతో 13 రోజులుగా దీక్షలు కొనసాగిస్తున్నారు వర్షం కురిసిన కూడా పట్టు విడవకుండా దీక్షలు చేపడుతున్నారన్నారు కార్మికులు రైతులు నాయకులు ప్రభుత్వ అధికారులు విరు దీక్షలను ప్రభుత్వ సమాచారాలను ప్రభుత్వ పథకాలను సమస్త ప్రజానీకానికి తెలిపే విధంగా వార్తలు రాస్తున్నారు కొల్లాపూర్ లో గత 40 ఏళ్ల నుండి విలేకర్లే రోడ్లపైకి వచ్చి దీక్షలు చేపట్టడం నేను మొదటిసారిగా చూస్తున్నాను అన్నారు వీరికి న్యాయం చేయలేని ప్రజా నాయకులు ప్రభుత్వాలు సాధారణ ప్రజలను ఏం పట్టించుకుంటాయని వారు తెలిపారు ,వీరి దీక్షలు ముందు ముందు ఉధృతం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి ఇప్పటికైనా మంత్రి జూపల్లి కృష్ణారావు వీరి సమస్యలను పరిష్కరించేందుకు సానుకూలంగా ముందుకు రావాలని సమస్యను పరిష్కరించాలని వారు తెలిపారు.

## తక్షణ న్యాయం అందించడమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే



**జడ్చర్ల, జూలై 7 (జనం సాక్షి) :** బాధితులకు తక్షణ న్యాయం అందించడమే లక్ష్యంగా, ప్రజల సమస్యలకు చట్ట పరమైన పరిష్కారాలు కల్పించేందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే కార్యక్రమం ఓ విశ్వసనీయ వేదికగా మారుతోందని జిల్లా ఎస్పీ డి. జానకి అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఎస్పి డి. జానకి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పౌరుల నుండి మొత్తం 12 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును సవివరంగా పరిశీలించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి, బాధితుల సమస్యలను వేగంగా, చట్టపరంగా పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలనీ, ఫిర్యాదు దారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను ప్రామాణికంగా స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి, బాధితులకు తక్షణ న్యాయం అందించాలన్నదే మా ఉద్దేశం అని చెప్పారు. ప్రతి ఫిర్యాదు ఆన్‌లైన్‌లో నమోదు చేయబడి, వాటి పరిష్కార స్థితిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, ఫిర్యాదుదారులకు సమర్థ వంతమైన సేవలు అందించేందుకు పోలీసు శాఖ కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకు రావడానికి గ్రీవెన్స్ డే వేదికగా నిలుస్తోందని, వీలైనంత త్వరగా పరిష్కారం చూపించేందుకు పోలీసు యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ఏర్పాట్లు చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి, జూలై 7 (జనంసాక్షి) :** నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంను ప్రారంభించుటకు సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 14న తిరుమలగిరికి వస్తున్న సందర్భంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ పవార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకి సంబంధించి అధికారులకి కేటాయించిన భాద్యతలు సక్రమంగా నిర్వహించి,సీఎం పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు.అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి, వేగవంతంగా ఆర్జిదారులకి సరియైన సమాధానం ఇవ్వాలని అన్నారు. ప్రజావాణి దరఖాస్తులలో భూ సమస్యలపై 47, ఎంపిడిఓలకు 13, డిపిఓకు 10, ఇతర శాఖలకు సంబందించినవి 25, మొత్తం 95 దరఖాస్తులు వచ్చాయని,వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు పంపించటం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, డిపిఓ యాదగిరి, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఈఓ అశోక్, సిపిఓ కిషన్, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస నాయక్, జగదీశ్వర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**శేరిలింగంపల్లి, జూలై 7 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని శేరిలింగంపల్లి సిఐటియు కార్యదర్శి కొంగరి కృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం శేరిలింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు చందు, దానయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ, పెత్తందారులకు వత్తాసు పలుకుతుందని, ఇందుకు నిరసనగా ఈ నెల 9వ తేదీన సిఐటియు, ఇతర ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె కి పిలుపునివ్వడం జరిగిందన్నారు. ప్రతి కార్మికుడు, అసంఘటిత రంగ కార్మికులు ఈ నెల 9వ తేదీన చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తప్పకుండా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి ముక్తకంఠంతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన దరిమిలా ప్రతి కార్మికుడు విధిగా సమ్మెలో పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలను అమలు చేయించుకోవాలని కొంగర కృష్ణ తదితరులు తెలియజేశారు. కేంద్రంలో మూడోసారి అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మతోన్మాదులకు అనుకూలంగా పనిచేస్తుందని, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తున్నదని వారు ఆరోపించారు. కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం కోసం కేంద్ర సర్కారు ప్రయత్నం చేస్తున్నదని, తద్వారా శ్రామిక వర్గానికి ఉపాధి లేకుండా చేయాలన్నదే వాళ్ళ కుటిల తత్వానికి పరాకాష్టగా వారు అభివర్ణించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని న్యాయస్థానమే నెత్తి నోరు కొట్టుకొని చెబుతున్నా పని గంటలు పెంచి కార్మికుల శ్రమను మరింత దోచుకుంటుంది తప్ప, కార్మికుల సంక్షేమం కోసం ఏనాడు ఆలోచించడం లేదని వారు ఎద్దేవా చేశారు. అందుకే 9 న జరగబోయే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేస్తూ యావత్తు ప్రజలు సమ్మెలో పాల్గొనాలని వామపక్ష కార్మిక సంఘాల ఐక్యవేదికలో పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తుకారం నాయక్, రాంబాబు, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి


**చౌటుప్పల్, జూలై 7 (జనం సాక్షి) :** మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ కేంద్రంలో మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో తల్లి ప్రేమకు మించినదేదీ లేదన్నారు. అమ్మల్లాంటి మహిళలు తమ కుటుంబాల కోసం జీవితాన్ని త్యాగం చేస్తారని తెలిపారు. మహిళలు యుద్ధ విమానాలు నడుపుతున్నారు, యుద్ధాల్లో పాల్గొంటున్నారన్నారు. వారికి అవసరమయ్యే సమయంలో నేను అండగా నిలుస్తానన్నారు. మహిళలపట్ల హింసకు, అన్యాయాలకు సమాజంలో స్థానం ఉండకూడదని, భర్త తప్పు చేస్తే ధైర్యంగా నిలదీయాలని, వినకపోతే తనకు చెప్పాలని ఆయన సూచించారు. మహిళలు తమ భర్తల వైఖరిని మార్చే శక్తి కలిగి ఉండాలన్నారు. కుటుంబం యొక్క విలువను అర్థం అయ్యేలాగా చెప్పగలిగితే మార్పు సాధ్యమేనని తెలిపారు. ఈ శిక్షణలో 67 శాతం మహిళలు పాల్గొనేట్లు సహకరించిన సంధ్యా రెడ్డి సేవలు అభినందనీయమన్నారు. మహిళలు ఉచితాలు కోరడం లేదు. తమ కాళ్లపై నిలబడి జీవితాన్ని గౌరవంగా గడపాలనే ప్రయత్నం చేస్తున్నారని అదే నేను కోరేదీ అనిపేర్కొన్నారు. మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపులను మూసివేత నిర్ణయంతో మహిళలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. తన తల్లి పేరుతో ఏర్పాటు చేసిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా రూ.15 కోట్లతో వృద్ధాశ్రమాన్ని నిర్మించానని, కోవిడ్ సమయంలో కోట్లాది రూపాయల విలువైన నిత్యావసర సరుకులను పంపిణీ చేశానన్నారు. విద్యలో ప్రతిభ చూపిన విద్యార్థులకు రూ.25 లక్షల నగదు బహుమతులు అందించామన్నారు. వలిగొండ రోడ్డులోని ఒక ఎకరం భూమిని స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం కోసం కేటాయించామనీ, అవసరమైతే రూ.5 కోట్లు ఖర్చు చేసి భవనం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మదర్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






## యువత కోసం కొత్త యులిప్ పథకం

**జనంసాక్షి:**యువతకు దీర్ఘకాలంలో సంపద సృష్టికి దోహదపడేలా ఐసీఐసీఐ ప్రూ స్మార్ట్ ఇన్సూరెన్స్ ప్లాన్ ప్లస్ పేరిట మార్కెట్ ఆధారిత యులిప్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్. దీన్ని నెలవారీగా రూ. 1,000 ప్రీమియంకే కొనుగోలు చేయొచ్చని సంస్థ తెలిపింది. ఇటు లైఫ్ కవరేజీతో పాటు అటు దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాల సాధనకు కూడా ఇది ఉపయోగపడుతుందని కంపెనీ చీఫ్ ప్రోడక్ట్, డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అమిత్ పల్టా తెలిపారు. వీలైనంత ముందుగా ఇన్వెస్ట్‌మెంట్ మొదలుపెట్టి దీర్ఘకాలం కొనసాగించేలా యువతకు యులిప్ ప్లాన్‌లు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. జీవిత బీమా సంస్థ బజాజ్ అలియాంజ్ లైఫ్ తాజాగా నిఫ్టీ 500 మల్టీఫ్యాక్టర్ 50 ఇండెక్స్ ఫండ్ పేరిట న్యూ ఫండ్ ఆఫర్‌ను (ఎన్‌ఎఫ్‌వో) ప్రకటించింది. దీన్ని తమ యులిప్ పాలసీల కింద అందిస్తుంది. ఇది నిఫ్టీ 500 మల్టీఫ్యాక్టర్ %హీుఙూం% 50 ఇండెక్స్‌ను ట్రాక్ చేసే విధంగా ఉంటుంది. పాలసీదారులకు ఇటు లైఫ్ కవరేజీతో పాటు అటు మల్టీఫ్యాక్టర్ ఆధారిత ఈక్విటీ ఇండెక్స్‌లో ఇన్వెస్ట్ చేసే అవకాశాన్ని కూడా ఇస్తుంది. ఎన్‌ఎఫ్‌వో జూలై 14తో ముగుస్తుంది.




# ఏఐ ఉండగా ఉద్యోగాలొస్తాయా?

సాంకేతిక పరిశ్రమలో పెరుగుతున్న కృత్రిమమేధ కోడింగ్ భవిష్యత్తుపై సందేహాలు కలిగిస్తోంది. 'ఏఐ ఇప్పటికే తన కోడ్‌ను తానే వేగంగా, తక్కువ ఖర్చుతో, మరింత నాణ్యతతో రాయగలుగుతోంది. అలాంటప్పుడు పిల్లలకు ఈ నైపుణ్యం నేర్పించాల్సిన అవసరం ఏమిటి?' అనే ఆందోళన ప్రస్తుతం తల్లిదండ్రుల్లో అధికమవుతోంది. ఇంజినీరింగ్ కళాశాలల్లో టెక్ విద్య కోసం పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు తల్లిదండ్రులు అపారమైన సమయం, డబ్బు, శ్రమ, భావోద్వేగాలను పెట్టుబడిగా పెడుతున్నారు. ఇది కేవలం విద్యగా మాత్రమే కాకుండా ఉన్నత జీవనానికి నాందిగా చూస్తున్నారు. ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయి. ఏఐ వాడకం పెరుగుతోంది. దాంతో తల్లిదండ్రుల్లో భయం పేరుకుపోతోంది. పిల్లల చదువు పూర్తయి ఉద్యోగాలు చేసే సమయానికి వారు ప్రస్తుతం నేర్చుకునే నైపుణ్యాలకు అప్పటి మార్కెట్‌లో గిరాకీ ఉంటుందా? అనే సందేహం కలుగుతోంది. దానికి సమాధానం సంక్లిష్టమైనది. కానీ నిరాశ చెందాల్సిన అవసరం లేదు. ఏటా భారతదేశంలో సుమారు 15 లక్షల ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు పట్టాపొంది బయటకు వస్తున్నారు. కానీ 2025 నాటికి, వారిలో కేవలం 10% మందికే అర్థవంతమైన ఉద్యోగాలు దక్కుతున్నాయంటూ అంచనాలు వెలువడుతున్నాయి. అంతేకాకుండా, గ్రాడ్యుయేట్లలో సగానికి పైగా, పోస్ట్ గ్రాడ్యుయేట్లలో దాదాపు 40% మంది నిరుద్యోగులుగా ఉన్నారు. దీనికి కోడింగ్ డిమాండ్ లేకపోవడం కారణమేమీ కాదు. మనం బోధిస్తున్న కోడింగ్ విధానం, ముఖ్యంగా ఆలోచనా సరళి మార్కెట్‌కు తగిన విధంగా లేదు. ఇది కంటెంట్ సంక్షోభం కాదు, ఊహాత్మక సంక్షోభమే. మళ్లీ ఒక్కసారి వెనక్కి వెళదాం. కాలిక్యులేటర్




ప్రాచుర్యంలోకి వచ్చినప్పుడు గణితం బోధించటం ఆపామా? గూగుల్ వచ్చినప్పుడు రాయడం నేర్పించటం మానామా? కాదుకదా. మనం బోధించే విధానాన్ని మార్చుకున్నాం. పఠనం కాకుండా అర్థం చేసుకోవడంపై దృష్టి పెట్టాం. కోడింగ్లో కూడా ఇదే మార్పు అవసరం అవుతుంది. భవిష్యత్తులో సరైన ప్రశ్నలు అడగడం, మానవులకు అనుగుణంగా ఉండేలా కోడింగ్ రూపొందించడం, బాధ్యతాయుతంగా మెలగడం, మెషీన్ వ్యవస్థలు ఎక్కడ తక్కువ పడుతున్నాయో అర్థం చేసుకోవడం ముఖ్యమవుతుంది. ఇది ఆరోగ్య సంరక్షణ, ఎన్విరాన్‌మెంట్, డిజైన్, గవర్నన్స్, సాహిత్యం ఇంకా అనేక రంగాల్లో విస్తరించనుంది. కోడింగ్ కనుమరుగవ్వదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. అయితే భవిష్యత్తులో రాబోయే కోడింగ్ కేవలం సూచనలను అనుసరించే వారికే పరిమితం కాదు. ఇది విమర్శనాత్మకంగా ఆలోచించే, త్వరగా స్వీకరించే, సృజనాత్మకంగా రూపొందించే వ్యవస్థలకు విస్తరిస్తుంది. కాబట్టి ప్రస్తుతం అనుసరిస్తున్న లెర్నింగ్ విధానాలు, పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం అనే లక్ష్యాలు ఇకపై సరిపోవు. ఇంజినీరింగ్ డిగ్రీ వల్ల పిల్లలకు ఉద్యోగం రాకపోవచ్చనే తల్లిదండ్రుల ఆందోళన తప్పేమీ లేదు. కానీ అందుకు పరిష్కారం కోడింగ్‌ను వదిలేయడం కాదు. విజయాన్ని నిర్వచించే సంకుచిత ప్రమాణాల నుంచి బయటపడటమే అసలు పరిష్కారం. విద్యను కేవలం ఉపాధి సాధనంగా పరిగణించే దశ దాటిపోయింది. ఇప్పుడు అంచనాలను పెంచాల్సిన సమయం వచ్చింది. 'ఎలా?' అని మాత్రమే కాదు, 'ఎందుకు?' అని కూడా ప్రశ్నించే ధోరణి, ఆసక్తిని పిల్లల్లో పెంపొందించాలి. కోడింగ్‌ను సాహిత్యం, సంగీతం, తత్వశాస్త్రం, మనస్తత్వశాస్త్రం లేదా భాషాశాస్త్రంతో కలిపి అన్వేషించాలనుకుంటే వారికి ప్రోత్సాహం అందించాలి. భవిష్యత్తులో వీటికి గిరాకీ ఏర్పడే అవకాశం ఉంటుంది. 'ఇంటెలిజెన్స్' అంటే ఫార్ములాలను జ్ఞాపకం చేసుకోవడం, పరీక్షలు పాస్ అవడం కాదు. ఇవి పిల్లల తెలివితేటలకు సూచికలు కావు. కేవలం క్రమశిక్షణకు సంకేతాలు మాత్రమే. అయితే, నిజమైన మేధస్సు అనేది వివరణాత్మకమైనది. ఇది మనం నేర్చుకునే అంశాలను లోతుగా ఆలోచించమని, మెషీన్లు చేయలేని పనులను పూర్తి చేయాలని తెలుపుతుంది. ఇప్పటికే ఏఐ తెలిసిన అంశాలను క్షణాల్లో ముందుంచుతుంది. క్రియేటివిటీతో ఎవరికీ తెలియని కొత్త అంశాలను అన్వేషించేలా నైపుణ్యాలు మలుచుకోవాలి. క్రియేటివిటీతో తెలియని సమస్యలకు అసలైన పరిష్కారాలు కనుగొనాలి. ఇప్పటివరకు ఎవ్వరూ రూపొందించని దాన్ని డిజైన్ చేయాలి. జర్మనీలోని ఆర్‌డబ్ల్యూటీహెచ్ ఆచెన్ విశ్వవిద్యాలయం, ఇంజినీరింగ్‌ను భాషాశాస్త్రం, మీడియా అధ్యయనాలతో మిళితం చేస్తోంది.

## ఫ్లాట్‌గా ముగిసిన మార్కెట్ సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో మన మార్కెట్లు కూడా ఓ మోస్తరు శ్రేణిలో కదలాడాయి. రిలయన్స్, ఎఫ్‌ఎంసీజీ షేర్లు రాణించగా.. మీడియా, డిఫెన్స్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఉదయం 83,398.08 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,432.89) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 83,262.23- 83,516.82 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 9 పాయింట్ల లాభంతో 83,442.50 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 25,461 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.88గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ట్రెంట్, రిలయన్స్, ఐటీసీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బీఈఎల్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, మారుతీ సుజుకీ, ఎటర్నల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.72 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,318 డాలర్ల వద్ద కొనసాగుతోంది.






## సొంతంగా ఫ్లైఓవర్ కట్టుకుంటున్న రియల్‌ఎస్టేట్ కంపెనీ


**జనంసాక్షి:**సాధారణంగా ఎక్కడైనా ఫ్లైఓవర్లు ప్రభుత్వాలు నిర్మిస్తాయి. కానీ బెంగళూరులో మాత్రం ఓ రియల్ ఎస్టేట్ కంపెనీ సొంతంగా ప్రైవేట్ ఫ్లైఓవర్ నిర్మాణానికి పూనుకుంది. ఇందుకు ప్రభుత్వమూ అనుమతిచ్చింది. అయితే ఒక్కటే షరతు...బెంగళూరుకు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ప్రెస్టీజ్ గ్రూప్ బెళ్లందూర్‌లో నిర్మాణంలో ఉన్న తమ టెక్ పార్క్‌ను ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్‌ఆర్)తో అనుసంధానం చేయడానికి 1.5 కిలోమీటర్ల ఫ్లైఓవర్ ను నిర్మించనుంది. ఈ ఫ్లైఓవర్ పబ్లిక్ రోడ్డు పక్కగా, వర్షపునీటి కాలువ మీదుగా వెళ్తుంది. ఈ ప్రాజెక్టుకు బృహత్ బెంగళూరు మహానగర పాలికె (బీబీఎంపీ) ఆమోదం తెలిపింది. అదే సమయంలో ప్రభుత్వ భూమిలో ఫ్లైఓవర్ నిర్మించుకుంటున్నందుకు గానూ దీనికి బదులుగా కరియమ్మన అగ్రహార రోడ్డు



వెడెల్పునకు ప్రెస్టీజ్ గ్రూప్ ముందుకు వచ్చినట్లు తెలిసింది. అలాగే ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా తామే సొంతంగా నిధులు సమకూర్చడానికి ఈ రియల్ ఎస్టేట్ సంస్థ కట్టుబడి ఉందని 'హిందూస్థాన్ టైమ్స్' వార్తా సంస్థ కథనం పేర్కొంది. ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రెస్టీజ్ గ్రూప్ మొదట 2022 ఆగస్టులో బెంగళూరు బెంగళూరు మహానగర పాలికెకు ప్రతిపాదనను సమర్పించింది. తరువాత 2023 నవంబర్ లో సవరించిన అభ్యర్థనను సమర్పించింది. తమ ప్రైవేట్ క్యాంపస్ కు ప్రత్యేక ఫ్లైఓవర్ అవసరాన్ని చెప్పేందుకు ఎమలూరు, కరియమ్మన అగ్రహార రోడ్డు మీదుగా ఓల్డ్ ఎయిర్ పోర్ట్ రోడ్డులో తీవ్రమైన ట్రాఫిక్ రద్దీని కంపెనీ కారణంగా పేర్కొంది. రాబోయే ప్రెస్టీజ్ బీటా టెక్ పార్క్ లో 5,000 మందికి పైగా ఉద్యోగులు పనిచేసేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే వీరి రాకపోకలకు సౌకర్యంగా ఉంటుంది. కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ ఏడాది ఏప్రిల్‌లో ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభించినట్లు సమాచారం. కొత్త ఫ్లైఓవర్‌పై కేవలం ప్రెస్టీజ్ ఉద్యోగులకే కాకుండా సాధారణ ప్రజల రాకపోకలకూ అవకాశం ఉండాలని బీబీఎంపీ అధికారులు షరతు విధించారు. అన్ని చట్టపరమైన ప్రమాణాలను చేరుకుంటే, రహదారి విస్తరణ కోసం అప్పగించిన భూమికి బదులుగా సంస్థ బదిలీ చేయదగిన అభివృద్ధి హక్కులకు (టీడీఆర్) కూడా అర్హత కలిగి ఉంటుంది. టెక్ పార్క్ బిల్డింగ్ ప్లాన్‌కు అనుమతులు వచ్చిన దాదాపు ఏడాది తర్వాత ఫ్లైఓవర్ నిర్మాణానికి ఆమోదం లభించడం గమనార్హం. 70 ఎకరాలున్న ఈ స్థలానికి 2023 సెప్టెంబరులో బెంగళూరు డెవలప్మెంట్ అథారిటీ (బీడీఏ) నుంచి ప్రాథమిక అనుమతి లభించింది. బెంగళూరు స్మార్ట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ టెక్నికల్ డైరెక్టర్ ఈ ప్రాజెక్టు ఆమోదాన్ని ధృవీకరించారు. ఫ్లైఓవర్‌తో పాటు 40 అడుగుల వెడల్పుతో కనెక్టింగ్ రోడ్‌కు కూడా ప్రెస్టీజ్ సంస్థ నిధులు సమకూర్చనుంది. ఈ రోడ్డుతో సక్రా హాస్పిటల్ రోడ్డుకు ప్రయాణ దూరం 2.5 కిలోమీటర్లు తగ్గుతుంది. మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం కోసం విస్తృత కృషిలో భాగంగానే ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించినట్లు ఆయన తెలిపారు.

# అద్భుతం.. ఆమోఘం

### వహ్.. శుభాంశు శుక్లా! కుపోలా విండో ఎందుకంత స్పెషల్?



**జనంసాక్షి:**భారతదేశపు వ్యోమగామి.. గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా మరో అదరుదైన ఫీట్ సాధించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లోని ప్రసిద్ధ కుపోలా విండో వద్ద నుంచి భూమిని వీక్షిస్తూ ఫొటోలకు ఫోజులిచ్చ ప్రస్తుతం ఇందుకు సంబంధించిన దృశ్యం నెట్టింట వైరల్ అవుతోంది. నాసా-ఇస్రో జాయింట్ మిషన్ యాక్సియమ్ మిషన్ 4లో భాగంగా శుభాంశు శుక్లా %ఞూ% చేరుకున్న సంగతి తెలిసిందే. తద్వారా ఆ ఘనత సాధించిన తొలి భారతీయుడిగా ఆయన చరిత్రకెక్కారు. ఈ మిషన్‌లో భాగంగా.. శుక్లా కమాండర్ పెగ్గీ విట్సన్, స్లావోస్ ఉజ్నాన్స్కీ, టిబోర్ కాపులతో కలిసి శాస్త్రీయ పరిశోధనలు నిర్వహిస్తున్నారు. మైజెనెసిస్, స్ప్రౌట్స్ ప్రాజెక్ట్, మైక్రో ఆల్గీ ప్రయోగాలు వంటి అనేక శాస్త్రీయ ప్రయోగాల్లో పాల్గొంటున్నారు. తాజాగా.. ఐఎస్ఎస్‌లోని కుపోలా నుంచి ఆయన చిత్రాలను నాసా రిలీజ్ చేసింది. కుపోలా మాడ్యూల్ అనేది ఐఎస్ఎస్‌లోని అత్యంత ప్రత్యేకమైన భాగం. అంతరిక్షం నుంచి భూమిని ప్రత్యక్షంగా చూడటానికి రూపొందించిన ఒక విండో గ్యాలరీలా ఉంటుంది. భూమి, నక్షత్రాలు, అంతరిక్ష నౌకలు వంటి వాటిని పరిశీలించేందుకు, ఫోటోలు తీయడానికి,



రోబోటిక్ ఆర్మ్‌ను నియంత్రించేందుకు ఉపయోగిస్తారు. ఇది ఏడు విండోలతో కూడిన గుండ్రటి ఆకారంలో ఉంటుంది. ప్యానోరమిక్ వ్యూ (360 డిగ్రీల దృశ్యం) అందించగల సామర్థ్యం ఉంది. దీనిని ఇటలీ అంతరిక్ష సంస్థ రూపొందించి, నాసాకి అందించింది. 2010లోకి ఇది జత చేయబడింది. కుపోలా ద్వారా భూమిని చూడటం అనేది చాలా భావోద్వేగపూరితమైన అనుభవంగా ఉంటుంది. ఈ విండో గుండా తీసిన భూమి చిత్రాలు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి పొందాయి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోని విండో టు ది వరల్డ్‌గా దీనిని వ్యవహరిస్తారు. ఇదిలా ఉంటే.. శుభాంశు శుక్లా ఐఎస్ఎస్‌లో పరిశోధనలతో పాటు సాంకేతిక ప్రదర్శనలు, విద్యార్థులతో అవగాహన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ప్రధాని మోదీతో వీడియో కాల్‌లో మాట్లాడుతూ.. అంతరిక్షం నుంచి భూమిని చూస్తే ఎలాంటి సరిహద్దులు కనిపించవు, అందులో భారతదేశం ఎంతో విశాలంగా కనిపిస్తుంది అని చెప్పారు. అలాగే.. జూలై 3, 4 తేదీల్లో తిరువనంతపురం, బెంగళూరు, లక్నోలో విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. షెడ్యూల్ ప్రకారం.. జులై 10వ తేదీతో శుక్లా బృందం అంతరిక్ష యాత్ర ముగియాల్సి ఉంది.

## మెట్రో'లో జనం కిటకిట..

### తొక్కిసలాట భయంలో..

**జనంసాక్షి:**మహారాష్ట్రలోని ముంబై మెట్రోలో సోమవారం ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. ముంబై మెట్రో అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సాంకేతిక లోపం కారణంగా మెట్రో రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నందున ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. వెర్సోవా ఘట్కోపర్ లైన్ వన్‌లో మెట్రో రాకపోకల్లో జాప్యం జరుగుతున్నదన్నారు. ప్రయాణికుల విపరీతమైన రద్దీ కారణంగా ఘట్కోపర్ స్టేషన్‌లో తొక్కిసలాట తరహా పరిస్థితి ఏర్పడిందని, త్వరగా చర్యలు తీసుకోవాలని ఒక యూజర్ 'ఎక్స్' ప్లాట్‌ఫారంలో కోరారు. దీనిపై అధికారులు స్పందిస్తూ మెట్రో కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకున్నాయని అధికారులు తెలిపారు. ముంబై మెట్రో రద్దీపై సోషల్ మీడియా యూజర్స్ పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. కొందరు ఈరోజు ఆఫీసుకు వెళ్లలేమని, వర్క్ ఫ్రమ్‌హోమ్ కావాలని బాస్‌లకు మెసేజ్ పెట్టామని తెలిపారు. ప్రభుత్వం ముంబైలోని రైలు సేవలపై దృష్టి సారించాలని పలువురు కోరారు.

### అదృశ్యమైన రైతు.. భారీ కొండచిలువ కడుపులో..

జకార్తా: ప్రపంచంలో జరిగే కొన్ని ఘటనలు మనల్ని ఆశ్చర్యానికి గురిచేస్తుంటాయి. ఇండోనేషియాలో ఇటువంటి ఘటనే చోటుచేసుకుంది. పొలంలో అదృశ్యమైన ఒక రైతు 26 అడుగుల భారీ కొండచిలువకు చిక్కి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఆగ్నేయ సులవేసిలోని దక్షిణ బుటన్ జిల్లాలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై సౌత్ బుటన్ ప్రాంతీయ విపత్తు నిర్వహణ సంస్థ (బీపీబీడీ) అత్యవసర, లాజిస్టిక్స్ విభాగం హెడ్ లావోడ్ రిసావల్ మాట్లాడుతూ ఒక రైతు శుక్రవారం ఉదయం తన తోటకు వెళ్లి తిరిగి రాలేదు. తరువాత అతనిని భారీ కొండచిలువ మింగినట్లు స్థానికులు గుర్తించారని తెలిపారు. తోటలో ఆ కొండచిలువ ఇబ్బంది పడటాన్ని చూసి, ఏదో భారీ జంతువును మింగి ఉంటుందని భావించి, దానిని చీల్చివేశారన్నారు. అప్పుడు వారు దాని కడుపులో రైతు మృతదేహాన్ని చూసి షాకయ్యారన్నారు. ఈ ప్రాంతంలో ఒక కొండచిలువ మనిషిని మింగడం ఇదే మొదటిసారని లావోడ్ రిసావల్ తెలిపారు. కాగా 2017లోనూ ఇండోనేషియాలో ఇలాంటి ఘటన చోటుచేసుకుంది. అప్పట్లో 23 అడుగుల కొండచిలువ ఉబ్బిపోయి కనిపించడంతో, స్థానికులు దానిని చీల్చి చూడగా, దానిలో 25 ఏళ్ల యువకుని మృతదేహం ఉంది. ఈ తరహా భారీ కొండచిలువలు ఇండోనేషియా, ఫిలిప్పీన్స్‌లలో కనిపిస్తుంటాయి. ఇవి చిన్నచిన్న జంతువులపై దాడి చేస్తుంటాయి. మనుషులను మింగేందుకు అరుదుగా ప్రయత్నిస్తాయని సంబంధిత అధికారులు తెలిపారు.



## పడుతున్న పసిడి ధరలు

ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా భారీగా పెరిగిన బంగారం ధర ఈ రోజు వినియోగదారులకు ఊరట కల్పించింది. క్రితం ముగింపుతో పోలిస్తే సోమవారం బంగారం ధర తగ్గింది. దేశంలోని ప్రధాన నగరాల్లో ఈరోజు బంగారం ధరలు ఎలా ఉన్నాయో కింద తెలుసుకుందాం.

## మరో పొరపాటుకు నో ఛాన్స్

### జేన్‌స్ట్రీట్ ఉదంతంపై స్పందించిన సెబీ చీఫ్




**జనంసాక్షి:**దేశీయ స్టాక్ మార్కెట్‌లో అక్రమ పద్ధతుల ద్వారా వేల కోట్లు ఆర్జించిన అమెరికా హెడ్జ్ ఫండ్ జేన్ స్ట్రీట్ వ్యవహారంపై సెబీ ఛైర్మన్ తుహిన్ కాంత పాండే స్పందించారు. అలాంటి ఉదంతాలు 'మరోసారి జరగబోవు' అని పేర్కొన్నారు. నిఘా వ్యవస్థల బలోపేతంపై దృష్టి సారించినట్లు తెలిపారు. ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంలో జేన్‌స్ట్రీట్ గురించి ప్రశ్న ఎదురైంది. దీనికి బదులిస్తూ.. ఈ తరహా మోసాలు జరగనివ్వబోమని పేర్కొన్నారు. ఇందులో నిఘా వ్యవస్థ లోపం కూడా ఉందని పేర్కొన్నారు. మన స్టాక్‌మార్కెట్లో చట్టవ్యతిరేక విధానాలకు పాల్పడిన అమెరికాకు చెందిన జేన్ స్ట్రీట్ గ్రూపు అనే సంస్థపై మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ శుక్రవారం నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ సంస్థ దాదాపు రూ.44,358 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు సెబీ నిర్ధారించింది. అదే సమయంలో స్టాక్ ఫ్యూచర్స్‌లో రూ.7,208 కోట్లు, ఇండెక్స్ ఫ్యూచర్స్‌లో రూ.191 కోట్లు, నగదు విభాగంలో రూ.288 కోట్లు పోగొట్టుకుంది. ఈ నష్టాలను మినహాయిస్తే, నికరంగా రూ.36,671 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు గుర్తించారు. అందులో రూ.4,843 కోట్ల సొమ్మును జరిమానాగా చెల్లించాలని సెబీ ఆదేశించింది. దేశీయ స్టాక్‌మార్కెట్ల చరిత్రలో సెబీ ఇంత పెద్దమొత్తాన్ని పెనాల్టీ రూపంలో రాబట్టాలని నిర్ణయించటం ఇదే ప్రథమం. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## పాక్ ఉగ్రవాద మద్దతుదారు

చేశాయి. 'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్థావించలేదు.

## నటితో అసభ్య ప్రవర్తన..

### మద్యం మత్తులో ప్రముఖ నేత కుమారుడి వీరంగం

**జనంసాక్షి:**ముంబై: ముంబైలో కలకలం. మద్యం మత్తులో మహారాష్ట్ర నవనిర్మాణ సేన నాయకుడు జావేద్ షేక్ కుమారుడు రాహిల్ జావేద్ వీరంగం సృష్టించాడు. పీకల దాకా మద్యం సేవించి నటి రాజశ్రీ మోరే పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమె కారును ఢీకొట్టి దూర్భలాడాడు. తనతో ఎందుకు ఇలా అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ప్రశ్నిస్తే.. ఇదిగో కావాలంటే డబ్బులు తీసుకో అంటూ నటిని బెదిరిస్తున్న వీడియోలో వెలుగులోకి వచ్చాయి. గత ఆదివారం (జూలై 6న) ముంబైలోని అంధేరి ప్రాంతంలో రాహిల్ మోతాదుకు మించి మద్యం సేవించాడు. అంధేరి నుంచి మరో ప్రాంతానికి వెళుతుండగా.. మార్గం మధ్యలో నటి రాజశ్రీ మోరే కారును ఢీ కొట్టాడు. దీంతో రాజశ్రీ.. రాహిల్‌పై వాగ్వాదానికి దిగింది. అర్ధ నగ్నంగా ఉన్న రాహిల్ ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. మా నాన్న ఎవరో నీకు తెలుసా? మహారాష్ట్ర నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు జావెద్ షేక్ అని బెదిరించాడు. ఇరువురి వాగ్వాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. అదుపులోకి తీసుకునేందుకు



ప్రయత్నించిన పోలీసులతో రాహిల్ ఘర్షణకు దిగారు. తాజా సమాచారం ప్రకారం.. రాహిల్‌పై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల మరాఠీ భాషను బలవంతంగా తమపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆమె చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఎంఎన్ఎస్ కార్యకర్తలు తనని లక్ష్యంగా చేసుకున్నారని రాజశ్రీ ఆరోపించారు. ఘటన తాలూకు వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ప్రస్తుతం ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మహారాష్ట్రలో భాషా వివాదం రాజుకుంది. ముంబైలో నివసించే వారు మరాఠీని తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం లేదంటూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) సీనియర్ నాయకుడు సురేశ్ భయ్యాజీ జోషి చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగింది. దీనిపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా శివసేన(యూబీటీ) శ్రేణులు నిరసనలు చేపట్టాయి. దీంతో మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ వెంటనే అప్రమత్తమయ్యారు. ముంబైతోపాటు మహారాష్ట్ర భాషగా మరాఠీని ఆయన అభివర్ణించారు. ఇక్కడ నివసించే ప్రతి ఒక్కరూ మరాఠీని నేర్చుకుని మాట్లాడి తీరవలసిందేనంటూ స్పష్టంచేశారు. మీ మాతృభాషను మీరు ప్రేమించి, గౌరవిస్తే ఇతర భాషల పట్ల కూడా మీరు అలాగే వ్యవహరిస్తారు అని ఫడ్నవీస్ చెప్పారు.

**నటి రాజశ్రీ మోర్సేపై విమర్శలు**

ఈ వివాదంపై నటి రాజశ్రీ మోరే స్పందించారు. మహారాష్ట్రలో మరాఠీ భాషను తప్పనిసరి చేయడంపై సోషల్ మీడియా వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. ఓ వీడియోను విడుదల చేశారు. ఆ వీడియోలో.. మరాఠీలు ఎక్కడ ఉన్నా కష్టపడి పనిచేస్తారు. కానీ భాషను రద్దు ప్రయత్నం చేయడం వల్ల వలసదారులు నగరం విడిచిపెడతారని అన్నారు. అదే జరిగితే ముంబైలోని స్థానిక మరాఠీ సమాజం పరిస్థితి మరింత దిగజారిపోతుందని ఆమె హెచ్చరించారు. ఈ ప్రకటనల తర్వాత, నటి రాజశ్రీ మోర్సేపై విమర్శలు వెల్లువెత్తాయి. నేపథ్యంలో, రాజశ్రీ బహిరంగంగా క్షమాపణలు చెప్పారు. మరాఠా భాషపై స్పందించిన వీడియోను డిలీట్ చేశారు.

# ప్రజాధనంతో ఫాంహౌస్‌కు రోడ్లు.. సిగ్గుచేటు

- జుక్కల్ నియోజకవర్గానికి వరాల జల్లు కురిపించిన మంత్రి
- టీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పేదలను మోసం చేసింది
- రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 07 (జనం సాక్షి) :** తెలంగాణ ప్రజల సొమ్ముతో ఫాంహౌస్ చుట్టూ రూ.750 కోట్లతో నాలుగు లైన్ల రహదారిని నిర్మించు కుని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వ్యక్తి కేసీఆర్ అని రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఇలాంటి చర్యలు సిగ్గుచేటని, పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకున్న వారిని ప్రజలు నమ్మవద్దని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ రాజ్యం స్థాపన కోసం పనిచేస్తోందని ఆయన పేర్కొ న్నారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండల కేంద్రంలోని బందయప్ప ఫంక్షన్ హాల్‌లో నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ పాలనను గుర్తుచేసేలా తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యాన్ని నెలకొల్పుతామని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ కాంగ్రెస్ అయినప్పటికీ, కేసీఆర్ నాటకాలు ఆడి పదేళ్లు అధికారం చేపట్టి, పేదలను మోసం చేశారని, అధికార మదంతో ప్రజలను పట్టించుకోకుండా కేవలం కొడుకు, కూతురు, అల్లుడిని బాగుపరచడంపైనే దృష్టి సారించారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టామని గొప్పలు చెప్పుకుంటున్నారని, కానీ జుక్కల్ నియోజకవర్గంలో అలాంటి ఇండ్లు ఎక్కడ కట్టారో చూపించాలని ఆయన సవాల్ విసిరారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి రాకపోయినా ఎప్పుడూ బాధపడలేదని, కానీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి నిరుద్యోగులను విస్మరించిందని, కేసీఆర్ తన కూతురు ఎంపీగా ఓడిపోయిన వెంటనే ఆమెకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి, రాష్ట్ర ప్రజలను పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు.

రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, త్వరలోనే రాష్ట్రంలో నిరుద్యోగం లేకుండా చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. జుక్కల్ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశామని, రానున్న రెండేళ్లలో ఇల్లు లేని నిరుపేదలు లేకుండా చేస్తామని తెలిపారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించిన ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్రవ్యాప్తంగా కనిపిస్తున్నా యని ఆయన గుర్తు చేశారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ, గత 15 ఏళ్లుగా జుక్కల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హనుమంతు షిండే అధికారంలో ఉండి, నియోజకవర్గాన్ని అభివృద్ధిలో వెనుకబాటు చేశారని విమర్శించారు. నీటిపారుదల, రోడ్లు, విద్య, వైద్యం వంటి రంగాల్లో జుక్కల్ వెనుకబడిందని, కానీ ఇప్పుడు ఎమ్మెల్యేగా తోట లక్ష్మీకాంతరావు రావడం నియోజకవర్గ ప్రజల అదృష్టమని అన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని జుక్కల్, నారాయణఖేడ్, జహీరాబాద్ నియోజకవర్గాలు మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దుల్లో ఉండడంతో, తెలుగు, మరాఠీ, కన్నడ భాషలు మాట్లాడే ప్రజలు మూడు రాష్ట్రాల సంస్కృతిని పాటిస్తారని, ఈ మూడు నియోజకవర్గాల అభివృద్ధికి మంత్రి చొరవ చూపాలని కోరారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తనకు మంత్రి మాత్రమే కాదు, దైవసమానుడని, తన రాజకీయ ప్రవేశానికి సహకరించిన వారిలో ఆయన ఒకరని కొనియాడారు. తెలంగాణ సాధన కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన కోమటిరెడ్డికి రాష్ట్ర ప్రజలు రుణపడి ఉన్నారని పేర్కొన్నారు.

బిచ్కుందలో రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం మంజూరు చేయాలని, నిజాంసాగర్ ప్రాజెక్టు కేవలం 3,000 ఎకరాలకు మాత్రమే నీరు అందిస్తుందని, లెండి, నాగమడుగు ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయడానికి సహకారం అందించాలని మంత్రిని కోరారు. అలాగే, విద్యుత్ సబ్‌స్టేషన్, వైద్య సిబ్బంది నియామకం కోసం చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, రాష్ట్ర ఫిల్మ్ ఇండస్ట్రీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, డిసిసి డెలిగేట్ విట్టల్ రెడ్డి, మల్లికార్జున అప్ప షెట్కార్, ఏఎంసీ చైర్మన్లు సౌజన్య, కవిత, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మోసపోతే గోస పడతాం!

- ఐక్యమత్యంతో సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
- జేపీసీ కన్వీనర్ కోట రవీందర్ రెడ్డి

మంథని, (జనంసాక్షి) : అర్జీ త్రి ఏరియాలోని ఎఎల్పీ, ఓసిపి వన్, టూలలో సింగరేణి కార్మిక యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో జులై 9 వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయుటలో భాగంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా ఎఎల్పీలో జరిగిన గేట్ మీటింగ్‌లో జేఏసీ కన్వీనర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి సమ్మె విషయంలో మోసం పోతే గోస పడతామని, దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల కార్మికులు చేస్తున్న సమ్మె అని గుర్తుచేసుకోవాలని తెలిపారు. సమ్మె విచ్చిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్న వారు భవిష్యత్తులో జరిగే విధ్వంసానికి కారణం అవుతారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు మరియు నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు చేయాడమే ప్రధాన డిమాండ్ అని తెలిపారు. లేబర్ కోడ్స్ వల్ల కార్మికుని వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులు కోసం పని చేసే పలు కార్మిక చట్టాలు రద్దు అవుతున్నాయి, కార్మికుడు కోసం పనిచేసే దాదాపు 44 చట్టాలను ఏకపక్షంగా రద్దుచేసి లేబర్ కోర్టులను రూపొందించింది. ఇట్టి నిర్ణయం వల్ల కార్మికుల తమ ప్రాథమిక హక్కులు కోల్పోవడం జరుగుతుంది. కాంట్రాక్ట్ కార్మికుల జీతం పెంపు, పర్మినెంట్ చేయాలని కోరడం జరుగుతుంది. సింగరేణి కార్మిక యూనియన్ లేబర్ కోడ్స్ లను వెంటనే రద్దు చేయాలని జేఏసీ తరుపున కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఇలా మరెన్నో కార్మికుల హక్కులు కాల రాస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జులై 9 వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఓవైసీ కుటుంబానికి వత్తాసు పలుకుతున్న కాంగ్రెస్

- కేంద్ర హెూం శాఖ సహాయమాత్యులు బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్



**మేడిపల్లి (జనంసాక్షి):** ఉమ్మడి మేడిపల్లి మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్స వంలో భాగంగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం పార్టీతో కలిసి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఓవైసీకి చెందిన కళాశాలల జోలికి వెళ్ళబోమని ఎలా ట్విట్ చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ అధికారి సొంత నిర్ణయం లేక ప్రభుత్వ నిర్ణయం కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. మూసి పరివాహక ప్రాంతాల్లో అనేకమంది పేదల ఇండ్లు గుడిసెలు తొలగించినప్పుడు గుర్తురాని మానవత్వం ఇప్పుడిలా గుర్తు వచ్చిందని చురకలాంటించారు. తాము విద్యార్థులకు అన్యాయం చేయాలని అనడం లేదని నిబంధనలు పాటించకుండా నిర్మించిన ఓవైసీ కుటుంబానికి చెందిన కళాశాలలకు ఈ ఏడాది ఎలా పర్మిషన్ ఇచ్చారని ప్రభుత్వాన్ని నిలదీశారు. భీమారం మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మొక్కలను నాటారు. కొండాపూర్ గ్రామంలో బిజెపి నాయకుడు చందా రమేష్ తండ్రి చిన్న గంగరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, కోరుట్ల ఆర్డిఓ జి వాకర్, పార్లమెంట్ కో కన్వీనర్ క్యాతం దశరథ్ రెడ్డి, మాజీ బిజెపి మండల అధ్యక్షుడు ముంజ శ్రీనివాస్ గౌడ్, మేడిపల్లి బిజెపి మండల అధ్యక్షుడు చిట్యాల సురేష్, భీమారం మండల అధ్యక్షుడు నాగం శివకుమార్, నాయకులు ఎస్ఎన్ రెడ్డి, అన్నాడి జలపతి రెడ్డి, కె. మధుకర్, రాజు, మనోజ్ రెడ్డి, తౌటి తిరుపతిరెడ్డి, ధర్మారెడ్డి, మధు, కాటిపల్లి జగన్ రెడ్డి, నాయకులు, అధికార బృందం, పాల్గొన్నారు.

# ప్రపంచమే గర్వపడేలా క్రీడల్లో రాణించాలి







కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 07 (జనం సాక్షి): ప్రపంచమే గర్వపడేలా కరీంనగర్ రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు క్రీడల్లో రాణించి, రాష్ట్రంలో అత్యుత్తమ ప్రతిష్ఠ సాధించాలని క్రీడలు, పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకటి శ్రీహరి పేర్కొన్నారు. విద్యార్థుల్లో అద్భుతమైన ప్రతిభ ఉందని, క్రీడలపై పూర్తి దృష్టి సారించి ఒలింపిక్స్‌లో పతకాలు సాధించేలా శిక్షణ పొందాలని సూచించారు. సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి కరీంనగర్‌లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. కరీంనగర్‌లోని పాత ఆర్ట్స్ కాలేజీ వద్ద రూ.36 లక్షలతో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదుల భవనాన్ని మంత్రులు ప్రారంభించారు. అనంతరం డా. బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో ఇండోర్ స్టేడియం, గ్రౌండ్, వాకింగ్ ట్రాక్‌లను పరిశీలించి, వాటిని అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని, విద్యార్థులకు ఒలింపిక్-స్థాయి శిక్షణ ఇవ్వాలని మంత్రి శ్రీహరి ఆదేశించారు. మంత్రి పొన్నం స్టేడియం అభివృద్ధి కోసం వినతి పత్రం సమర్పించారు. ఉజ్వల పార్క్ సమీపంలో చేప పిల్లల పెంపకాన్ని మంత్రులు పరిశీలించారు. లోయర్ మానేరు డ్యాం సమీపంలోని సప్తగిరి కాలనీ వాకింగ్ ట్రాక్ వద్ద వనమహోత్సవం కార్యక్రమంలో 2,000 మందికి పైగా మహిళలు పాల్గొనగా, మంత్రులు మొక్కలు నాటారు. రీజనల్ స్పోర్ట్స్ స్కూల్‌లో రూ.26 లక్షలతో నిర్మించిన స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించి, విద్యార్థుల స్విమ్మింగ్ ప్రదర్శనను పరిశీలించారు. జిమ్నాస్టిక్స్ కోర్టులో విద్యార్థుల ప్రదర్శనకు కితాబు ఇచ్చి అభినందించారు. సింథటిక్ ట్రాక్ వద్ద రూ.10 లక్షలతో లైటింగ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. స్పోర్ట్స్ స్కూల్‌ను ఇంటర్మీడియట్ స్థాయి వరకు అప్‌గ్రేడ్ చేస్తామని మంత్రి శ్రీహరి హామీ ఇచ్చారు. స్కూల్ తెలంగాణలో రోల్ మోడల్‌గా నిలవాలని, విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించి రాష్ట్రానికి గౌరవం తేవాలని ఆకాంక్షించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్‌లో 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, సైక్లింగ్ వెలోడ్రోమ్, హ్యాండ్‌బాల్, వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ కోర్టులు, పెవిలియన్ భవన పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 2036 ఒలింపిక్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించేలా విద్యార్థులు శ్రమించాలని పేర్కొన్నారు. మత్స్య శాఖను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిన ఈ శాఖలో అవినీతిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీహరి తెలిపారు. కరీంనగర్‌లో కోల్డ్ స్టోరేజీ, ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి, 82 కోట్ల చేప పిల్లలను చెరువులు, ప్రాజెక్టులలో విడుదల చేస్తామని, తెలంగాణను చేపల ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలపడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ, గతంలో మత్స్య శాఖలో అవినీతి కారణంగా చేప పిల్లల పంపిణీ ఆలస్యమైందని, ఇప్పుడు నాణ్యతతో సరఫరా చేస్తున్నామని, కరీంనగర్ జిల్లాలో లోయర్ మానేరు, మిడ్ మానేరు, ఎల్లంపల్లి, గొలుసుకట్టు చెరువుల నుండి చేపల ఉత్పత్తిని పెంచి, ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నామని తెలిపారు. మత్స్యకార్మికులకు మోపెడ్‌లు, బండ్లు, కోల్డ్ స్టోరేజీలు అందించి, ఎగుమతులకు సహకారం అందిస్తామని చెప్పారు. మొక్కలు నాటడం మానవ మనుగడకు కీలకమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షించాలని మంత్రులు పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల వద్ద ఐదు రకాల మొక్కలు నాటాలని, పుట్టినరోజులు, పెళ్లిరోజుల వంటి సందర్భాల్లో మొక్కలు నాటడం ఉత్సవంగా జరపాలని సూచించారు. కాలుష్య రహిత తెలంగాణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ప్రతి గ్రామంలో, వార్డులో మొక్కలు నాటాలని, మహిళా సంఘాలు, నాయకులు, అధికారులు ఈ బాధ్యతలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, శాట్ చైర్మన్ శివసేన రెడ్డి, శాట్ ఎండీ బాల సోనీ దేవి, కలెక్టర్ పమేలా సత్పతి, సుడా చైర్మన్ కొమటి రెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ గౌడ్, సీపీ గౌస్ ఆలం, శాతవాహన వీసీ ఉమేశ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో కే మహేశ్వర్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, మత్స్య శాఖ అధికారి భారతి, డీఎఫ్ఓ బాలమణి, వివిధ శాఖల అధికారులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మసాజ్ పేరుతో మోసం

**దోపిడీకి పాల్పడిన ముగ్గురు అరెస్ట్.. మరొకరి కోసం గాలింపు : సీఐ నిరంజన్ రెడ్డి**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 07 (జనం సాక్షి):** కరీంనగర్‌లో సెక్సువల్ మసాజ్ యాప్ ద్వారా యువకులను ట్రాప్ చేసి, బెదిరించి డబ్బులు దోచుకున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. రూరల్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆపరేషన్‌లో ముస్తాఫా ఏ ఇమ్రాన్, మహ్మద్ అమీర్, ఎస్.కె. షాబుద్దీన్ ఏ సాదాబ్‌లను విజయనగర్‌లో పట్టుకున్నారు. నిజామాబాద్ జిల్లా తాళ్ళపల్లి గ్రామానికి చెందిన పిపావత్ నగేశ్ (21), కరీంనగర్‌లో డిగ్రీ చదువుతూ రాంనగర్ ఎస్సీ హాస్టల్‌లో ఉంటున్నాడు. హైదరాబాద్‌లో స్పా మసాజ్ నేర్చుకున్న నగేశ్, 'గ్రైండర్' డేటింగ్ యాప్ ద్వారా హెూమో సెక్సువల్ మసాజ్‌లు అందించడం ప్రారంభించాడు. ఈ నెల 4న, యాప్ ద్వారా ఒక వ్యక్తి నగేశ్‌ను పెద్దపల్లి రోడ్డులోని ఎఫ్.ఎం. రేడియో స్టేషన్ వద్దకు రమ్మని పిలిచాడు. అక్కడికి రాపిడో బైక్‌లో వెళ్లిన నగేశ్‌ను ఒక వ్యక్తి చెట్ల పొదల్లోకి తీసుకెళ్లాడు. అక్కడ మరో ఇద్దరు వ్యక్తులు చేరి, నగేశ్‌ను దూషిస్తూ కొట్టి, చంపేస్తామని బెదిరించారు. భయపడిన నగేశ్ ఫోన్‌పే ద్వారా రూ.15,000, జేబులోని రూ.2,000 నగదు, వాచ్‌ను ఇచ్చాడు. డబ్బులు తీసుకుని నిందితులు పారిపోయారు. జులై 6న నగేశ్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు, ఫోన్‌పే నంబర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టి, సాంకేతికత సాయంతో ముగ్గురు నిందితులను పట్టుకున్నారు. వారి నుండి రూ.14,000 నగదు, మూడు సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు నేరం ఒప్పుకోగా, పరారీలో ఉన్న బషీర్ కోసం గాలింపు జరుగుతోంది. నిందితులను రిమాండ్‌కు తరలించారు. సెక్సువల్ యాప్‌ల ద్వారా మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, యువకులు, విద్యార్థులు ఇటువంటి యాప్‌లకు దూరంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం గోప్యంగా ఉంచి పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ ఆపరేషన్‌లో సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై లక్ష్మా రెడ్డి, పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్

**నిజామాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయకనగర్‌లో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్‌కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, విజయేందర్ తదితరులు ఉన్నారు.

# 240 విద్యార్థులకు.. నలుగురే ఉపాధ్యాయులు

- గురువు లేక. సక్రమంగా సాగని విద్యబోధన
- విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళన



**గంభీరావుపేట జూలై 7 (జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిగా నిర్మించబడిన, కేజీ టు పీజీ ఆవరణలో గల ప్రాథమిక పాఠశాలలో 240 విద్యార్థులుండగా నలుగురే ఉపాధ్యాయులు ఉండడంవల్ల పిల్లలకు నాణ్యమైన విద్య అందిస్తామని ప్రభుత్వ పాఠశాలలో బడిబాటలో కార్యక్రమంలో భాగంగా మా స్కూల్లో చేర్పించండి, అని ప్రచారం చేశారు, దానిలో భాగంగా ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో అధిక సంఖ్యలో విద్యార్థులు చేరారు, కానీ వారికి నాణ్యమైన విద్య అందక ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, పేరుకే కేజీ టు పీజీ, ఉపాధ్యాయులు లేక నాణ్యమైన విద్య అంధక, పిల్లలు నానా అవస్థలు పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు, జిల్లాలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉన్నా.. ఉపాధ్యాయులు లేక బోధన సక్రమంగా సాగడం లేదు. ప్రధానంగా ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకపోవడంతో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు.

**విద్యార్థులు ఉన్నారు.. ఉపాధ్యాయులే లేరు!**

మండలంలోని, ప్రాథమికపాఠశాలలో విద్యార్థులు ఉన్నా.. ఉపాధ్యాయులు లేనిదృశ్యం, సక్రమంగా సాగని విద్యబోధన విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళన పడుతున్నారు అసలు ఉపాధ్యాయులే లేకపోతే తమ పిల్లల చదువులు ఎలా సాగుతాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందు తున్నారు, ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు ఆటలకే పరిమిత మవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇదిలా ఉంటే ఇదే ఆసరాగా చేసుకుంటున్న ప్రైవేటు విద్యాసంస్థలు, వైపు విద్యార్థుల తల్లిదండ్రులు మొగ్గు చూపెడుతున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధ్యాయులను భర్తీ చేయాలని పిల్లల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

## రాజన్న జోన్ స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు ఘనంగా ప్రారంభం

- పోలీసుల నైపుణ్యం, సామర్థ్యం, ప్రతిభను గుర్తించేందుకు ఈ పోటీలు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 07 (జనంసాక్షి):** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంగా రాజన్న జోన్ స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పోలీసు వృత్తిలో నైపుణ్యం, సామర్థ్యం, ప్రతిభను మరింత పెంపొందించేందుకు ఈ డ్యూటీ మీట్‌ను నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. నేర దర్యాప్తులో శాస్త్రీయత, నైపుణ్యం కనబరిచేలా ఈ పోటీలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్‌ను జూలై నెలలో వరంగల్‌లో నిర్వహించనున్నారు. డీజీపీ ఆదేశాల మేరకు, రాజన్న జోన్ పరిధిలోని కరీంనగర్, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్లు, మెదక్, కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది కోసం కరీంనగర్‌లో ఈ జోన్ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్ గౌష్ ఆలం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విధుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేర దర్యాప్తులో శాస్త్రీయ విధానాలను అవలంబించేందుకు ఈ డ్యూటీ మీట్ ఉపయోగపడుతుందన్నారు. క్షేత్రస్థాయిలో నేర విచారణలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు ప్రదర్శన ద్వారా మెలకువలు నేర్చుకునే అవకాశం ఉంటుందని వివరించారు. సోమవారం రాజన్న జోన్ పరిధిలోని అధికారులు, సిబ్బందికి వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్: ఫోరెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్, ఓరల్ టెస్ట్, లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్‌బిట్స్, ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ (ప్రాక్టికల్, ఓరల్ టెస్ట్), క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ (ప్రాక్టికల్), పోలీస్ పోర్ట్రైట్ (ప్రాక్టికల్, రాత పరీక్ష), అబ్జర్వేషన్ టెస్ట్ (ప్రాక్టికల్, రాత పరీక్ష).

యాంటీ సబాటేజ్ చెక్: వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్. కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్: కంప్యూటర్ అవేర్నెస్, ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ. డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్: ట్రాకింగ్, ఎక్స్‌ప్లోజివ్, నార్కోటిక్స్, సెర్చ్. పోలీస్ ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ కాంపిటీషన్: ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారు వరంగల్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌కు ఎంపికవుతారని కమిషనర్ తెలిపారు.

సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్, ఫింగర్ ప్రింట్ ఇన్వెస్టిగేషన్ కోసం సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెలకువలు నేర్చుకోవడం, పోలీసు నైపుణ్యాల ప్రదర్శన, సంక్లిష్ట కేసుల పరిష్కారం, ఆలోచనల మార్పిడి, వృత్తిపరమైన పనితీరు మెరుగుదలకు ఈ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు. ప్రతిభ చూపిన వారు రాష్ట్ర, జాతీయ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లలో వివిధ ప్రాంతాల పోలీసు అధికారులతో సహకారం, ప్రోత్సాహం పొందుతారని పేర్కొన్నారు. పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించి, రాజన్న జోన్ తరపున జాతీయ స్థాయి పోటీలలో రాష్ట్రానికి, కరీంనగర్ కమిషనరేట్‌కు మంచి పేరు తీసుకురావాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఏసీపీలు శ్రీనివాస్, జి. విజయ్ కుమార్, వాసాల సతీష్, వేణుగోపాల్, యాదగిరి స్వామి, రంగ నాయక్, పోలీసు అధికారులు, సిబ్బంది, బీడీ టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించిన రాష్ట్ర అబ్జర్వర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ల సంఖ్యను పెంచడా నికి మరియు విద్యార్థుల డ్రాప్స్ఔట్స్ తగ్గించడానికి అకాడమిక్ మానిటర్ చేయడానికి ఇంటర్మీడి యట్ కమిషనర్ కృష్ణ ఆదిత్య వివిధ అబ్జర్వర్లను నియమించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకి అబ్జర్వర్ రమణరావు సోమవారం వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తో, వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను తెలుసుకున్నారు. ప్రథమ సంవత్సర అడ్మిషన్లు పెరిగే విధంగా మరియు డ్రాప్ ఔట్స్ ని తగ్గించే విధంగా తగిన సూచనలను సలహాలను అందచేశారు. విద్యార్థులకు ఉత్తమమైన విద్యాబోధన అందజేయాలన్నారు. ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి వై. శ్రీనివాస్, వేములవాడ ప్రిన్సిపల్ సిహెచ్ శరత్ కుమార్, ఇల్లంతకుంట ప్రిన్సిపల్ దేవరాజం, సిరిసిల్ల బాయ్స్ కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్, బాలికల కళాశాల ప్రిన్సిపాల్ వనజా కుమారి, కొనరావుపేట ప్రిన్సిపాల్ కేదారేశ్వరు, ముస్తాబాద్, గంభీరావుపేట్, చందుర్తి, రుద్రంగి ఇన్చార్జి ప్రిన్సిపల్స్ మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుదారులను ఇబ్బంది పెట్టొద్దు కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణికి వచ్చే పిర్యాదుదారులను ఇబ్బంది పెడితే సహించే ప్రసక్తే లేదని, ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 126 ఫిర్యాదులు అందాయని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ సమర్పించారు.

# ఐసీసీ కొత్త సీఈఓగా సంజోగ్ గుప్తా



అంతర్జాతీయ క్రికెట్ మండలిసంజోగ్ గుప్తాను తమ కొత్త సీఈఓగా నియమించింది. సోమవారం ఆయన దుబాయ్‌లోని ఐసీసీ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఐసీసీ హిస్టరీలో ఈ పదవిని చేపట్టిన ఏడో వ్యక్తిగా ఆయన నిలిచారు. సంజోగ్ గుప్తా ఇంతకు ముందు జియోస్టార్ స్పోర్ట్స్, లైవ్ ఎక్స్‌పీరియన్స్ విభాగం సీఈఓగా ఉన్నారు. ఈ కీలక పరిణామంలో ఐసీసీ సంజోగ్‌ను తమ వైపునకు తిప్పుకుంది. ఐసీసీకి ఏడవ సీఈఓగా సంజోగ్ గుప్తా బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆస్ట్రేలియాకు చెందిన జెఫ్ అలార్డైస్ నాలుగేళ్లు సీఈఓగా పనిచేశారు. జనవరిలో అతను రాజీనామా చేసిన తర్వాత ఆ పదవి ఖాళీగా ఉంది.ఐసీసీ సీఈఓ స్థానం కోసం 25 దేశాల నుండి 2,500 కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. ఐసీసీ ఉపాధ్యక్షుడు ఇమ్రాన్ ఖవాజా నేతృత్వంలోని నామినేషన్స్ కమిటీ 12 మంది అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసింది. ఆ తర్వాత సీఈఓ స్థానానికి సంజోగ్ గుప్తా పేరును సిఫార్సు చేశారు. ఐసీసీ ఛైర్మన్ జయ్ షా ఆమోదం తెలిపిన తర్వాత, సంజోగ్‌ను ఐసీసీ సీఈఓగా నియమించారు.జియోస్టార్‌లో పనిచేసిన సంజోగ్ గుప్తా ఐసీసీకి మరింత ఆదాయాన్ని తీసుకురాగల వ్యాపార నైపుణ్యాన్ని కలిగి ఉన్నందున సీఈఓగా నియమించి ఉండవచ్చు.క్రీడా వ్యూహాలు, కమర్షియలైజేషన్‌లో సంజోగ్ గుప్తాకు అపారమైన అనుభవం ఉంది. ఇది ఐసీసీకి చాలా ఉపయోగపడుతుందని ఐసీసీ ఛైర్మన్ జయ్ షా అన్నారు. మీడియా రంగం నుంచి ఒక వ్యక్తి ఐసీసీకి సీఈఓ కావడం బహుశా ఇదే మొదటిసారి కావొచ్చు. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్ గేమ్స్‌లో క్రికెటును చేర్చడం, క్రికెట్ కమర్షియలైజేషన్ నెక్స్ట్ లెవల్ కు వంటి పరిణామాల నేపథ్యంలో సంజోగ్ గుప్తా ఐసీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా బాధ్యతలు స్వీకరించడం గమనార్హం.హాట్‌స్టార్, జియోల బ్రాడ్‌కాస్టింగ్ వ్యాపారాలు విలీనం అయిన తర్వాత ఏర్పడిన జియోస్టార్ సంస్థ చాలా పెట్టుబడులు పెట్టింది. ఈ సందర్భంలో అది ఇషాన్ ఛటర్జీని సీఈఓగా నియమించింది. ఛటర్జీ యూట్యూబ్ ఇండియా అధిపతిగా ఉండి గతేడాది(2024) జియోస్టార్‌లో చేరారు. ఇప్పుడు అతను సీఈఓగా నియమితులయ్యారు.

# శుభమన్ గిల్‌కు బహుమతిగా మద్యం బాటిల్

భారత క్రికెట్ యువ సంచలనం శుభమన్ గిల్ ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టెస్టులో అదరగొట్టాడు. మొదటి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ సాధించిన గిల్ రెండో ఇన్నింగ్స్‌లో కూడా సెంచరీ చేసి మెరుపులు మెరిపించాడు. ఈ అద్భుతమైన ఆటతీరుకు గాను తనకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ లభించింది. అయితే, సాధారణంగా ఇండియాలో అద్భుతంగా ఆడిన వారికి స్పాన్సర్లు పెద్ద మొత్తంలో డబ్బు చెక్కులు ఇస్తారు. కానీ, ఇంగ్లాండ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుగా మద్యం లేదా షాంపేన్ బాటిళ్లను బహుమతిగా ఇస్తారు. శుభమన్ గిల్‌కు కూడా అదే ఇచ్చారు. అయితే అతనికి లభించిన మద్యం బాటిల్ ధర రూ.21,000 పైగా ఉండడం ఆశ్చర్యకరమైన విషయం. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో శుభమన్ గిల్ మొదటి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగులు చేశాడు. అంటే, ఈ టెస్టులో అతను మొత్తం 430 పరుగులతో టీమిండియా భారీ స్కోర్ చేయడానికి సాయపడ్డాడు. అతని అద్భుతమైన బ్యాటింగ్ కారణంగా భారత్ ఇంగ్లాండ్‌ను 336 పరుగుల తేడాతో ఓడించింది. గిల్ ఆటను క్రికెట్ నిపుణులు కూడా ప్రశంసించారు.

అతడిని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా సెలక్ట్ చేశారు. గిల్‌కు మెడల్ తో పాటు, ఒక మద్యం బాటిల్ కూడా బహుమతిగా వచ్చింది. ఇది ఇంగ్లాండ్ అవార్డు గెలుచుకున్న వైన్ అని, దీని ధర భారత కరెన్సీలో రూ.21,000 కంటే ఎక్కువ ఉంటుందని తెలిసింది.శుభమన్ గిల్‌కు ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ రికార్డుల నెలవుగా నిలిచింది. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ తన సెంచరీ, డబుల్ సెంచరీతో అనేక రికార్డులను బద్దలు కొట్టాడు. ఒకే టెస్టులో 430 పరుగులు, వన్డేలో 208 పరుగులు, టీ20లో 126 పరుగులు చేసిన క్రికెట్ చరిత్రలో ఏకైక ఆటగాడిగా గిల్ నిలిచాడు. అంతేకాకుండా ఒకే టెస్టులో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మెన్‌గా శుభమన్ గిల్ నిలిచాడు.

# బ్రియాన్ లారా ప్రపంచ రికార్డు సేఫ్



### 400 వద్దనుకున్న వియాన్ ముల్డర్

**బులవాయో:** జింబాబ్వేతో జరుగుతున్న రెండో టెస్టులో సౌతాఫ్రికా కెప్టెన్ వియాన్ ముల్డర్ 334 బంతుల్లో 367రి (49 ఫోర్లు, 4 సిక్సర్లు) పరుగులతో అజేయంగా నిలిచాడు, టెస్టు క్రికెట్‌లో ఐదో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించాడు. 297 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ పూర్తి చేసి, వీరేందర్ సెహ్వాగ్ (278 బంతుల్లో) తర్వాత రెండో వేగవంతమైన ట్రిపుల్ సెంచరీ సాధించిన బ్యాటర్‌గా నిలిచాడు. హషీమ్ ఆమ్లా (311రి) రికార్డును అధిగమించి, సౌతాఫ్రికా బ్యాటర్‌గా అత్యధిక టెస్టు స్కోరు, విదేశీ గడ్డపై అత్యధిక స్కోరు (మహ్మద్ హనీఫ్ 337ని అధిగమించి), టెస్టు కెప్టెన్సీ అరంగేట్రంలో ట్రిపుల్ సెంచరీ సాధించిన తొలి సారథిగా రికార్డులు సృష్టించాడు. గ్రేమ్ స్మిత్ (362) రికార్డును కూడా బద్దలు కొట్టాడు.

అయితే, వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా 2004లో ఇంగ్లాండ్‌పై సాధించిన 400రి రికార్డును బద్దలు కొట్టేందుకు ముల్డర్ 34 పరుగుల దూరంలో ఉండగా, జట్టు స్కోరు 626/5 వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశాడు. ఈ నిర్ణయం క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. సోషల్ మీడియాలో ఈ నిర్ణయంపై చర్చ జరిగింది. డేల్ స్టెయిన్ సహా కొందరు అభిమానులు రికార్డు సాధించే అవకాశాన్ని వదులుకోవడాన్ని ప్రశ్నిస్తే, మరికొందరు లారాపై గౌరవంగా లేదా జట్టు వ్యూహం కోసం ఈ నిర్ణయం తీసుకున్నారని సమర్థించారు. 21 ఏళ్లుగా చెక్కుచెదరని లారా రికార్డు ఈ మ్యాచ్‌లోనూ సురక్షితంగా నిలిచింది.

# భారత స్క్వాడ్‌లో మను, స్వప్నిల్..

### మరో పతకంపై గురిపెట్టిన ఇషా సింగ్



కజకిస్థాన్‌లోని షిమ్కెంట్‌లో ఆగస్టు 16 నుంచి 30 వరకు జరిగే 16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత షూటింగ్ జట్టు పతకాలపై గురిపెట్టింది. జాతీయ రైఫిల్ సంఘం ప్రకటించిన 35 మంది సభ్యుల స్క్వాడ్‌లో ఒలింపిక్ కాంస్య పతక విజేతలు మను భాకర్, స్వప్నిల్ కుసాలే, హైదరాబాద్‌కు చెందిన ఇషా సింగ్‌తో పాటు ఇతర ప్రముఖ షూటర్లు ఉన్నారు.

**మను భాకర్:** పారిస్ 2024 ఒలింపిక్స్‌లో మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో రెండు కాంస్య పతకాలు సాధించిన మను, ఈ టోర్నీలో మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్, 25 మీటర్ల పిస్టల్ విభాగాల్లో పోటీపడనుంది. రెండు వ్యక్తిగత ఈవెంట్‌లలో ఎంపికైన ఏకైక షూటర్‌గా మను నిలిచింది. ఆమె గతంలో 2018 కామన్వెల్ గేమ్స్‌లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో రికార్డు స్థాయిలో బంగారు పతకం, 2022 ఆసియా గేమ్స్‌లో 25 మీటర్ల పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో బంగారం సాధించింది.

**స్వప్నిల్ కుసాలే:** పారిస్ 2024లో పురుషుల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్స్‌లో భారత్‌కు తొలి ఒలింపిక్ కాంస్యం అందించిన స్వప్నిల్, ఈ ఈవెంట్‌లో మరోసారి సత్తా చాటాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. మహారాష్ట్రకు చెందిన ఈ షూటర్, ఒలింపిక్స్‌లో తన స్థిరమైన ప్రదర్శనతో దేశానికి గర్వకారణమైనాడు. హైదరాబాద్‌కు చెందిన ఇషా సింగ్ 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో పతకం సాధించేందుకు గురిపెట్టింది. 2023 ఆసియా గేమ్స్‌లో 25 మీటర్ల పిస్టల్‌లో వ్యక్తిగత, టీమ్ ఈవెంట్‌లలో రజతం, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో రజతం సాధించిన ఇషా, 2018 నేషనల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్స్‌లో మను భాకర్, హీనా సిద్ధూను అధిగమించి సంచలన బంగారు పతకం గెలుచుకుంది. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో భారత మహిళల షూటింగ్‌లో తొలి పతకం (10 మీటర్ల ఎయిర్ పిస్టల్ కాంస్యం). ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారత అథ్లెట్ (10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ కాంస్యం).

# 58 ఏళ్ల రికార్డును చెరిపేసిన టీమిండియా

తొలి టెస్టు మ్యాచ్‌ను కోల్పోయిన భారత క్రికెట్ జట్టు రెండో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. భారీ స్కోర్ చేసిన టీమిండియా ప్రత్యర్థిని దీటుగా ఎదుర్కొని అతి తక్కువ స్కోర్‌కు పరిమితం చేసి భారీ విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో 58 ఏళ్ల రికార్డును శుభమన్ గిల్ జట్టు తిరగరాసింది. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో 336 పరుగుల తేడాతో టీమిండియా చారిత్రక విజయం సాధించింది. చివరి రోజు వరకు సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ అద్భుతంగా రాణించి ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి విజయం అందుకుంది. యువ కెప్టెన్ శుభమన్ గిల్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. రికార్డు విజయం సాధించిన భారత జట్టు ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 1–1తో సమం చేసింది. మూడో టెస్ట్ జూలై 10వ తేదీ నుంచి లార్డ్స్ మైదానంలో జరుగనుంది. 608 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఆదివారం 72/3 స్కోర్ వద్ద చివరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్ పోరాడలేకపోయింది. 271 పరుగుల వద్ద ఆలౌటైంది. బుమ్రా స్థానంలో వచ్చిన ఆకాశ్‌దీప్ (21.2–2–99–6) సంచలన ప్రదర్శన చేయడంతో ఇంగ్లండ్ బ్యాటర్లు మైదానంలో నిలబడలేకపోయారు. తొలిసారి ఐదు వికెట్లు తీసి ఆకాశ్‌దీప్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు పడగొట్టిన ఆకాశ్‌దీప్ రెండో టెస్టులో మొత్తంగా 10 వికెట్లు తీయడం విశేషం.

# అక్బరుద్దీన్‌కు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా?

- కాంగ్రెస్ పాలనలో చట్టం.. కేసీఆర్ చుట్టంగా మారిందా..?
- మీడియాపై దాడులు చేస్తే మీ అంతు చూస్తాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 7 (జనంసాక్షి) :**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి, భీమారం మండలాల్లో పర్యటించి, కేంద్ర ప్రభుత్వ నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. వెంకట్రావుపల్లెలో పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన స్కూల్‌ను సందర్శించి, విలేకరులతో మాట్లాడారు. హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాల పేరుతో పేదల గుడిసెలు, చిన్న ఇళ్లను కూల్చివేస్తుండగా, అక్బరుద్దీన్ ఒవైసీ కుటుంబం చెరువులు, కుంటల్లో నిర్మించిన కాలేజీలు, వ్యాపార భవనాలకు మినహాయింపు ఇచ్చారా అని బండి సంజయ్ ప్రశ్నించారు. అక్బరుద్దీన్ కాలేజీలో 10 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని, అందువల్ల అక్రమ నిర్మాణాలను కూల్చలేమని హైడ్రా చెబుతోందని, కానీ మూసీ పరివాహక ప్రాంతంలో జీవనాధారం కోసం గుడిసెలు కట్టుకున్న పేదల ఇళ్లను ఎందుకు కూల్చారని నిలదీశారు. పేదల ప్రాణాలకు, జీవితాలకు విలువ లేదా అని ప్రశ్నించారు.

అక్బరుద్దీన్ కాలేజీకి నోటీసులు ఇవ్వకుండా, విద్యా సంవత్సరం తర్వాత కూల్చే ఏర్పాటు చేయాల్సిందని, అయితే ఒవైసీ కుటుంబానికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఎంఐఎం నాయకులు పోలీసులపై దాడి చేసినా, కరెంట్ బిల్లులు కట్టకపోయినా, భూములు కబ్జా చేసినా, తీవ్రవాదులతో సంబంధాలున్న వారికి ఉద్యోగాలు ఇచ్చినా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో సమాధానం చెప్పాలని, ఒవైసీకి మినహాయింపు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమా లేక హైడ్రా అధికారి నిర్ణయమా అని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ నాయకులు ఏబీఎన్, ఆంధ్రజ్యోతి మీడియా సంస్థలపై దాడులకు సిద్ధమవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిశ్శబ్దంగా ఉందని, గతంలో మహా టీవీపై దాడి జరిగినప్పుడు కఠిన చర్యలు తీసుకుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. కేసీఆర్ కుటుంబం కాళేశ్వరం, ఈ–ఫార్ములా స్కామ్‌లలో పాల్గొన్నా అరెస్ట్ చేయకపోవడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కైనట్లు ఉన్నారని, రేవంత్ రెడ్డి పౌరుషం లేదా అని విమర్శించారు. మీడియా స్వేచ్ఛను కాపాడేందుకు బీజేపీ ముందుంటుందని, బీఆర్ఎస్ దాడులకు పాల్పడితే రెండు గంటల్లో వారి కార్యాలయాలపై బీజేవైఎం చర్యలు తీసుకుంటుందని సవాల్ విసిరారు.

అభివృద్ధి విషయంలో, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.650 కోట్లతో రోడ్లు, ఇతర పనులు చేపట్టామని, సీఆర్ఐఎఫ్ నిధుల కింద రూ.291 కోట్లతో 1341 కిలోమీటర్ల రోడ్లు నిర్మించామని తెలిపారు. గత ఆరేళ్లలో రూ.20 వేల కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు, రాష్ట్ర ప్రభుత్వంతో సహకరించి స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్, బీజేపీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు గోపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 52 లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులు

**నాచారం (జనంసాక్షి) :** నాచారం డివిజన్ పరిధిలో 52 లక్షల రూపాయల వ్యయంతో శ్రీ రాఘవేంద్ర నగర్ లోని నాలుగు వీధుల్లో, రాజీవ్ నగర్ లో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను సోమవారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శ్రీమతి శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పనులు ప్రారంభం చేయడం జరిగింది. శ్రీ రాఘవేంద్ర నగర్ లో నెలకొన్న మంచినీటి సమస్యను కూడా తొందరలోనే పరిష్కరిస్తామని తదనంతరం సిమెంటు రోడ్లు కూడా వేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. చాలాకాలంగా ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్ కు స్థానిక బస్తివాసులు కృతజ్ఞతలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజ్, బారాస నాయకులు కార్యకర్తలు శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీ వాసులు, రాజీవ్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ముంపు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):**
మధ్య మానేరు ప్రాజెక్టులో ముంపున గురైన వేములవాడ అర్బన్ మండలంలోని తొమ్మిది గ్రామాలలో నేడు ఇందిరమ్మ ఇండ్ల ప్రోస్డింగ్ కాపీల పంపిణీ చేయనున్నారు. అసెంబ్లీ ఎన్నికల హామీల్లో ముంపు గ్రామాల ప్రజలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన క్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంపిణీ జరగనుంది. అర్బన్ మండలంలోని అనుపురం ఆర్ అండ్ ఆర్ కాలనీలో 109, సంకపెల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలో 88, రుద్రవరం ఆర్ ఎన్ ఆర్ కాలనీలో 174, కోడుముంజ ఆర్అండ్ ఆర్ కాలనీలో 45, ఆరేపల్లిలో 8, శాభాష్పల్లిలో 14, చింతల్తానాలో 136 చిర్లవంచ, అగ్రహారంలో 241, గుర్రంవనిపల్లిలో 30 మందికి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమం అగ్రహారం లోని శ్రీ కన్వెన్షన్ లో నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.





# బడి పిల్లలకు భద్రత ఏది

- ఇష్టానుసారంగా రోడ్డు దాటుతున్న విద్యార్థులు
- జరగరానిది జరిగితే బాధ్యులు ఎవరు
- పట్టించుకోని ఉపాధ్యాయులు..

**షాద్ నగర్, (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రక్షణగా ఉండాల్సిన ఉపాధ్యాయులు వారి భవిష్యత్తును రోడ్డులో పెడుతున్నారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను చూస్తే అర్థమవుతుంది. పాఠాలకోసం బడికి వస్తున్న విద్యార్థులు ఇంట్రవెల్, భోజన సమయంలో తిను బాండారాల కోసం రోడ్డు దాటుతున్నారు. నిరంతరం నవాపేట్ కొందుర్గు ప్రాంతానికి అధిక వాహనాలు తిరుగుతుంటాయి. ఏదైనా వాహనం తగిలి జరగరానిది ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలను ప్రభుత్వ బడికి పంపాలంటే విద్యార్థుల తల్లిదండ్రులు వెనుకడుగు వేస్తున్నారు.

ఉపాధ్యాయులు విద్యార్థుల బంగారు భవిష్యత్తు దృశ్య పాఠాలు నేర్పడంతో పాటు క్రమశిక్షణ కూడా చాల అవసరం ఉంది. పట్టించుకోవాల్సిన అధికారులు మాత్రం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్నట్టు కనబడుతోంది

# పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయాలి

### పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి సురేష్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 7 (జనం సాక్షి) :** పిడిఎస్యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వాలు విడుదల చేయక పోవడం వలన విద్యార్థుల చదువు పూర్తి అయిన తర్వాత పై చదువులకు వెళ్లాలంటే టి సి, మెమో, బోనఫైడ్, సర్టిఫికెట్స్ అవసరం ఉంటాయి కనుక స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై మీరే ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేయడం జరుగుతుంది ఆ ఫీజులు చెల్లించలేక విద్యార్థులు వారి ధృవపత్రాలను కళాశాలలోనే వదిలివేయటం వలన పై చదువులకు వెళ్లడం లేదు దీని ద్వారా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. కావున ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఇచ్చినటువంటి ఆరుగ్యారెంటీలు అమలు చేయడమే కాకుండా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మరియు 2005 విద్య హక్కు చట్టం ప్రకారం ఫీజుల నియంత్రణ చట్టాలను అమలు చేయకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు దనార్జనే ధ్యేయంగా ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. దీనిపైన ప్రభుత్వాలు దృష్టి సాధించి ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలయ్యేలా చూడాలని వారు అన్నారు. మరియు గ్రామాల నుండి పట్టణానికి చదువుకోవడానికి వచ్చే పేద విద్యార్థులకు బస్ పాస్ తీసుకోవడం ఇబ్బందిగా ఉన్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం 15% చార్జీలు పెంచడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుంది తెలంగాణ పునర్నిర్మాణంలో భాగమయ్యే విద్యార్థులపై బస్సు పాసులపై 15% చార్జీలు పెంచడం గుదిబండల మారిందన్నారు. మరియు ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేసి పోషక ఆహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. పైన పేర్కొన్న డిమాండ్లు నెరవేర్చకపోతే భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా మంత్రుల సీఎం క్యాంప్ ఆఫీసులను ముట్టడి చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాందాస్,, జిల్లా నాయకులు సాయికుమార్, శ్రీకాంత్, రాజేష్, మమత,, కావ్య, లావణ్య, ,మౌనిక,, నాలుగు వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పచ్చని భవిష్యత్ కోసం ప్రతిజ్ఞ చేద్దాం

- మామిడి మొక్కను నాటి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మంత్రి సీతక్క



సీఎం రేవంత్ రెడ్డి అట్టహాసంగా ప్రారంభించిన వనమహోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి గ్రామంలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా కొనసాగించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. పచ్చదనం పెరిగితే ప్రాణవాయువు పెరుగుతుంది, గ్రామాల్లో జీవన ప్రమాణాలు మెరుగవుతాయి, అందుకే ప్రతి ఒక్కరూ ఈ యజ్ఞంలో భాగస్వాములు కావాలని మంత్రి పేర్కొన్నారు. పచ్చని భవిష్యత్ కోసం ప్రతిజ్ఞ చేద్దాం అని పిలుపునిచ్చారు. ములుగు జిల్లా మంగపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో మామిడి మొక్కను నాటి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ ఏడాది 7 కోట్ల మొక్కలను నాటాలని తమ శాఖ టార్గెట్ పెట్టుకుందని తెలిపారు. ఈ టార్గెట్ ను చేరుకునేందుకు ప్రణాళిక బద్దంగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు. మొక్కలు నాటేందుకు ఇప్పటికే రెండున్నర కోట్ల గుంతలు తీసి సిద్దంగా ఉంచినట్లు తెలిపారు. అయితే ఈ దఫా పచ్చదనం కార్యక్రమంలో ఉద్యానవన పంటలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. మొత్తం 22 వేల ఎకరాల్లో ఉద్యానవన పంటు పెంచేందుకు ప్రణాళిక సిద్ధం చేసి ఇప్పటికే 19066 ఎకరాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఇందులో 2083 ఎకరాల్లో ప్లాంటేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని పక్కగా నిర్వహించాలని..ప్రతి రోజు చేపట్టిన కార్యక్రమ వివరాలను జిల్లాల వారిగా సమర్పించాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 73.23 లక్షల మొక్కలు నాటినట్టు అధికారులు తెలిపారు. ఇది మొత్తం లక్ష్యంలో 17 శాతం అని పేర్కొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలు పండుగలా జరగాలి

### నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 07 (జనం సాక్షి) :**
ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఈ నెల 10 నుండి 16వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలను జిల్లాలో పండుగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో సోమవారం జరిగిన జిల్లా సమాఖ్య సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. విజయోత్సవ సంబరాల కోసం చేపడుతున్న చర్యల గురించి డీఆర్డీఓ సాయగౌడ్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజయోత్సవ సంబరాల సన్నద్ధత, కార్యాచరణ కోసం ఈ నెల 8న అన్ని మండలాలలో మండల సమాఖ్య సమావేశాలు, 9 వ తేదీన గ్రామ సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తూ, రాష్ట్రంలో మహిళా సాధికారత సాధించాలనే కృత నిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని అమలు చేస్తుండడంతో పాటు మహిళా సంఘాలకు మహిళా శక్తి క్యాంటీన్ లు, ఆర్టీసీలో అద్దె బస్సులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారాలు, ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తూ అభ్యున్నతి సాధించేలా తోడ్పాటును అందించాలని కలెక్టర్ హితవు పలికారు. అనంతరం కలెక్టర్ నిర్మాణంలో ఉన్న జిల్లా మహిళా సమాఖ్య భవనాన్ని పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
08 జూలై 2025

# నకిలీ విత్తనాలతో రైతులు మోసపోవద్దు

**విత్తన చట్టాన్ని రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం**

**లక్ష ఐదు కోట్ల రూపాయలతో రైతులకు సంక్షేమ ఫలాలు**

**కర్రె గుట్టలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం**

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఇందిరమ్మ పాలనలో దళారీ దందా ఉండదు : మంత్రి ధనసరి అనసూయ సీతక్క**




**ములుగు ప్రతినిధి, జులై 07(జనంసాక్షి) :** నకిలీ విత్తనాలతో రైతులు మోసపోవద్దని, విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల్లో 1521 ఎకరాల్లో మొక్కజొన్న వేసి పంట నష్టపోయిన 671 రైతులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, తెలంగాణా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండరెడ్డి, తెలంగాణా విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్ అన్వేష్ రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రాలతో కలిసి 3 కోట్ల 80 లక్షల 97 వేల 264 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల్లో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులందరికీ ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని, రాష్ట్రంలోని రైతులకు లక్ష అయిదు కోట్ల రూపాయలు అందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని అన్నారు. రైతులు విత్తనాలతో మోసపోకుండా రాష్ట్రంలో విత్తన చట్టాన్ని రూపొందిస్తున్నామని అన్నారు. జిల్లాలో పామాయిల్ పంట సాగు చేయడమే కాకుండా హార్టికల్చర్, సెరికల్చర్ ద్వారా రైతులకు ఆదాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా విత్తనాలు, ఫర్టిలైజర్ కొనుగోలు చేసిన పక్షంలో బిల్లులు తప్పనిసరిగా పొందాలని, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఐదు నెలల పోరాట ఫలితంగా నేడు రైతులు ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్ట పరిహారం పొందుతున్నారని, ఇది చరిత్రలోనే నిలిచిపోతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పలుసార్లు సమావేశాలు నిర్వహించడమే కాకుండా ప్రైవేట్ కంపెనీలను ఒప్పించడంలో విజయం సాధించ్చారని హర్షం వ్యక్తం చేశారు. పలు ప్రాంతాలలో లారీల సమస్య అధికమైందని సమస్య పరిష్కారం కోసం జిల్లా పోలీసు యంత్రాంగం తో చర్చించడం జరిగిందని, అవసరాలను దృష్టిలో ఉంచుకొని పలువురు మోసానికి గురి చేస్తారని తెలిపారు. దళారీ వ్యవస్థ రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని పిలుపు నిచ్చారు. మల్టీనేషనల్ కంపెనీలతో ఫైట్ చేసి నష్టపరిహారం చెల్లించేలా చేశాం అన్నారు. చాలా కష్టపడి పనిచేశారని కలెక్టర్ దివాకర టిఎస్ ని అభినందించారు. ఐదారు కంపెనీల వారందరిని ఒప్పించి నష్టపరిహారం చెల్లించేలా చేశామని, సీడ్ రైతులు కంపెనీలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దనీ రైతులని మోసం చేసి ఆర్గనైజర్లు బాగా సంపాదించుకున్నారని తెలిపారు. రైతులను మోసం చేసే ఆర్గనైజర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం అని అన్నారు. ఆర్గనైజర్లు రైతులకు డబ్బులు ఇవ్వకుండానే ఇచ్చినట్లు రాసుకున్నారని, అలాంటి దందాలు ఇక మానుకోండి లేదంటే బాగోదనీ హెచ్చరించారు.

తెలంగాణ వ్యవసాయం, రైతు సంక్షేమ కమిటీ చైర్మన్ ఎం కోదండ రెడ్డి మాట్లాడుతూ విత్తనంపై రైతుకు హక్కు ఉంటుందని దానిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న వెన్నుముక లాంటి వారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం అదనంగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. పలు మండలాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి నిపుణుల కమిటీ నియమించి దేశంలోనే మొదటిసారిగా నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, విత్తనాలకు బండగారం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుల సంక్షేమ కమిషన్ సభ్యులు మరికాంతి భవాణి, రాములు నాయక్, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, కెవి నర్సింహా రెడ్డి, మాజీ ఎంఎల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, అదనపు ఎస్ పి సదానందం, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# దలైలామాకు భారతరత్న ఇవ్వాలి





**పలువురు ఎంపీల సంతకాల సేకరణ**

**దలైలామా 90వ పుట్టిన రోజు వేడుకలు**

**ప్రధాని శుభాకాంక్షలపై చైనా అభ్యంతరం**

**న్యూఢిల్లీ, జూలై7 (జనంసాక్షి) :** దలైలామా భారతరత్న నామినేషన్‌కు మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టేందుకు పదిమంది సభ్యుల కమిటీ ఏర్పాటయింది. ఇంతవరకూ వివిధ పార్టీలకు చెందిన సుమారు 80 మంది ఎంపీల సంతకాలను సేకరించింది. రాబోయే రోజుల్లో దీనిని ప్రధాన మంత్రికి, రాష్ట్రపతికి సమర్పించనుంది. దీనిపై రాజ్యసభ ఎంపీ సుజీత్ కుమార్ మాట్లాడుతూ, దలైలామాకు భారతరత్న ఇవ్వాలని కోరుతూ 80 మంది ఎంపీలు విజ్ఞానపత్రంపై సంతకాలు చేశారని, 100 మంది ఎంపీల సంతకాలు పూర్తికాగానే దానిని సమర్పిస్తామని చెప్పారు. సంతకాలు చేసిన వారిలో విపక్ష పార్టీల ఎంపీలు సైతం ఉన్నారని చెప్పారు. దలైలామాకు భారతరత్న ఇవ్వాలంటూ చేపట్టిన సంతకాల ప్రచారానికి పలువురు ఎంపీలు ముందుకు రాగా, కొందరు తమ ప్రచారానికి మద్దతు తెలుపుతూ వీడియో సందేశాలు పంపారని తెలిపారు. పార్లమెంటు ఉభయసభలను ఉద్దేశించి దలైలామా మాట్లాడేందుకు అనుమతించాలని కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ స్పీకర్లకు లేఖలు రాయనున్నట్టు చెప్పారు. బౌద్ధమతాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్న దలైలామా 90వ పుట్టినరోజు వేడుకలు హిమాచల్‌ప్రదేశ్‌లో ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రపంచ దేశాల నుంచి వేలాదిగా బౌద్ధ భిక్షువులు పాల్గొన్నారు.

భారత్‌-చైనా మధ్య ఇటీవల కాలంలో దలైలామా వారసుడి అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా 90వ జన్మదిన వేడుకలు హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో అట్టహాసంగా జరగ్గా.. ప్రధాని నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జన్మదిన వేడుకలకు భారత ప్రతినిధులు హాజరయ్యారు. వీటిపై చైనా అభ్యంతరం వ్యక్తంచేసింది. టిబెట్ సంబంధిత అంశాలపై బీజింగ్ అభిప్రాయాలను న్యూఢిల్లీ పరిగణనలోకి తీసుకోవాలని వ్యాఖ్యానించింది. దలైలామాకు మోదీ శుభాకాంక్షలు చెప్పడంపై మీడియా అడిగిన ప్రశ్నకు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావోనింగ్ స్పందించారు. టిబెట్ సంబంధిత వ్యవహారాలపై చైనా వైఖరి స్థిరంగా, స్పష్టంగా ఉంది. ఇది అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు.

# జ్యోతి మల్హోత్రాకు కేరళ రాచమర్యాదలు

**పర్యాటక ప్రభావశీలుల జాబితాలో ఎంపిక**

**ఆర్‌టిఐ ద్వారా బయటపడ్డ నిజం**



**తిరువనంతపురం, జూలై 7 (జనంసాక్షి) :** పాకిస్థాన్ గూఢచారి జ్యోతి మల్హోత్రాకు సంబంధించిన వార్త మరోసారి జాతీయ స్థాయిలో రచ్చ చేస్తోంది. కేరళ రాష్ట్రంలో ఆమెకు రాచమర్యాదలు జరిగినట్లుగా తాజాగా ఆర్టీఐ ద్వారా వెల్లడైంది. కేరళను ప్రపంచ పర్యాటక కేంద్రంగా ప్రోత్సహించడానికి ఎంపిక చేసిన 41 మంది ప్రభావశీలుల జాబితాలో జ్యోతి కూడా ఉండడం విశేషం. కేరళ ప్రభుత్వం ఆమెకు నిధులు సమకూర్చినట్లు-గా ఆర్టీఐ విచారణలో వెల్లడైంది. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈమె పాకిస్థాన్‌కు గూఢచర్యగా పని చేసినట్లుగా గుర్తించారు. పాకిస్థాన్ అధికారులతో చెట్టాపట్టాల్ వేసుకుని తిరిగినట్లుగా కనిపెట్టారు. అంతేకాకుండా వాళ్ల మద్దతుతో మూడు సార్లు పాకిస్థాన్‌ను కూడా చుట్టివచ్చింది. అక్కడ ప్రత్యేక ఏర్పాటు కూడా చేశారు. ఇక తాజాగా ఆమెకు సంబంధించిన వార్త కలకలం రేపుతోంది. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు కేరళ ప్రభుత్వం 41 మంది ఇన్‌ఫ్లుయెన్సర్లను నియమించుకుంది. అందులో జ్యోతి మల్హోత్రాను కూడా ఎంపిక చేసి ఆమెకు ట్రావెల్, భోజన వసతులు కల్పించింది. వీడియోలు తీసుకునేందుకు ఆమెకు ప్రత్యేక మనుషులను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సమాచార హక్కు చట్టం కింద ఈ విషయం వెలుగులోకి వచ్చింది. తాజాగా ఈ వ్యవహారంపై రచ్చ రేపుతోంది. ప్రభుత్వంపై విపక్షాలు మండిపడుతున్నాయి. పరిశీలన లేకుండా ఒక విదేశీ గూఢచారిని ఎలా నియమించుకుంటారని ఆరోపించాయి. ఇక ప్రతిపక్షాల విమర్శలపై కేరళ పర్యాటక మంత్రి పీఏ మహమ్మద్ రియాస్ స్పందించారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు ఇతర ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు జ్యోతిని కూడా ఆహ్వానించినట్లు చెప్పారు. ఇది కేరళ పర్యాటకాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతోనే చేసిన ప్రయత్నమన్నారు. కానీ ఆమె గూఢచారి అని ముందుగా తెలుసుకోవడం ఎవరికీ సాధ్యపడద న్నారు. జ్యోతి మల్హోత్రా... కేరళలో కొచ్చి, కన్నూర్, కోజికోడ్, అలప్పుజ, మున్నార్, తిరువనంతపురం ప్రాంతాలను సందర్శించింది. ఈ వీడియోలను తన యూట్యూబ్ ఛానల్‌తో పాటు పలు సోషల్ మీడియా ప్లాట్‌ఫారాల్లో షేర్ చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత మే నెలలో ఆమెను అరెస్టు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ముందు జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్‌ను సందర్శించినట్లుగా పోలీసుల విచారణలో తేలింది.

# గర్భిణికి ఆర్మీ డాక్టర్ డెలివరీ

**రైల్వే ప్లాట్‌ఫామ్‌పైనే డెలివరీ పూర్తి**

**డాక్టర్‌ను అభినందిస్తూ పలువురు ప్రశంసలు**





**లక్నో, జూలై 7 (జనంసాక్షి) :** ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీలో మనసుకు హత్తుకునే సంఘటన ఒకటి చోటు చేసుకుంది. రైల్వే స్టేషన్‌లో నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి ఓ ఆర్మీ డాక్టర్ డెలివరీ చేశాడు. అది కూడా హెయిర్ క్లిప్, కత్తి ఉపయోగించి ఆమెకు డెలివరీ చేశాడు. సదరు మహిళ పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఓ గర్భిణి శనివారం పన్వేల్ - గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో బరబంకీకి వెళుతోంది. రైలు ఝాన్సీ రైల్వే స్టేషన్‌కు సమీపిస్తున్న సమయంలో ఆమెకు నొప్పులు మొదలయ్యాయి. ఈ విషయం రైల్వే అధికారుల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలోనే ఓ లేడీ చెకింగ్ స్టాఫ్, ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలా గర్భిణికి సాయం చేయడానికి రంగంలోకి దిగారు. వీరితో పాటు మరికొంతమంది కూడా సాయం చేయడానికి ముందుకు వచ్చారు. గర్భిణిని ఝాన్సీ రైల్వే స్టేషన్‌లో కిందకు దింపారు. ఆలస్యం చేస్తే ఇబ్బంది అవుతుందని భావించిన డాక్టర్.. గర్భిణికి ప్లాట్ ఫామ్‌పైనే కాన్పు చేయటం మొదలెట్టాడు. ఓ హెయిర్ క్లిప్, కత్తి సాయంతో విజయవంతంగా ఆమెకు ఆపరేషన్ పూర్తి చేశాడు. దీంతో ఆ గర్భిణి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ ఫొటోలపై స్పందిస్తున్న నెటిజన్లు.. గర్భిణికి కాన్పు చేసిన ఆర్మీ డాక్టర్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక, రోహిత్ బచ్‌వాలా మీడియాతో మాట్లాడుతూ.. సరైన వైద్య పరికరాలు లేకపోవటంతో.. అందుబాటులో ఉన్న వాటితోటే డెలివరీ చేయాల్సి వచ్చింది. హెయిర్ క్లిప్, కత్తి సాయంతో డెలివరీ పూర్తయిందని చెప్పుకొచ్చాడు. అనంతరం తల్లీబిడ్డను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. హైదరాబాదీ అయిన ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలాను ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మెచ్చుకున్నారు. రోహిత్ బచ్‌వాలా వృత్తికి సంబంధించి సమయస్ఫూర్తిని ప్రదర్శించారని, విధి నిర్వహణపట్ల తనకున్న నిస్వార్థమైన నిబద్ధతను చాటుకున్నారని కొనియాడారు. రోహిత్ బచ్‌వాలా ఈ నెల 5న ఝాన్సీలోని మిలిటరీ ఆస్పత్రిలో విధులు ముగించుకుని తన స్వస్థలం హైదరాబాద్‌కు వచ్చేందుకు ఝాన్సీ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ హైదరాబాద్‌కు వెళ్లే రైలు కోసం వేచి ఉండగా.. ఓ మహిళ పురిటి నొప్పులు భరించలేక అల్లాడుతుండటాన్ని గమనించి డెలివరీ చేశారు. ఎలాంటి పరికరాలు లేకున్నా కేవలం హెయిర్ క్లిప్, పాకెట్ నైఫ్‌తో డెలివరీ చేసి తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడారు. దాంతో వైద్యుడిపై ప్రశంసల జల్లు కురుస్తోంది. తర్వాత తన రైలు రావడంతో డాక్టర్ రోహిత్ బచ్‌వాలా హైదరాబాద్‌కు బయలుదేరాడు. సమయానికి స్పందించి తల్లీబిడ్డల ప్రాణాలు నిలబెట్టిన ఆర్మీ డాక్టర్‌పై రైల్వే సిబ్బంది, ప్రయాణికులు ప్రశంసలు కురిపించారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కూడా తాజాగా ఆయనను మెచ్చుకున్నారు.

# ఆస్పత్రుల ఆధునీకరణకు నిర్ణయం



**అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర**

**హైదరాబాద్, జూలై7 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంపై మరింత దృష్టి సారించింది. ముఖ్యంగా కొత్తగా నిర్మితమవుతున్న టిమ్స్ హాస్పిటల్స్‌తో పాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కి అత్యాధునిక వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ కొనుగోలుకు సంబంధించి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కీలక ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలో వైద్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొత్త టెక్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. పేషెంట్లు అధిక సంఖ్యలో వచ్చే నేపథ్యంలో, వారి అవసరాలకు తగ్గట్లుగా ఫర్నీచర్, మెడికల్ పరికరాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్న తరుణంలో, పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, మెడిసిన్ నిల్వలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని మంత్రి అధికారులకు స్పష్టంగా చెప్పారు. కనీసం మూడు నెలలకు సరిపడా మందులు సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో నిల్వ ఉండేలా చూడాలని టీ-జీఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు. ప్రతి పీహెచ్‌సీలో పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించి, 24 గంటల్లోగా రిపోర్టులు అందించే విధంగా టెస్టింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఒక్కో పరీక్ష కోసం పేషెంట్లు-బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. డయాగ్నస్టిక్స్ హబ్‌లలో అన్నిరకాల టెస్టులు, స్కాన్ల సౌకర్యం అందుబాటులో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మెడికల్ కాలేజీలో సీటీ స్కాన్ యంత్రాలు ఇప్పటికే అందుబాటు-లోకి తీసుకురాగలిగామని, ఇప్పుడు ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటు కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. వీటి కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు చేశామని, వాటికి శాశ్వత భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించామని మంత్రి వెల్లడించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# నాకు కేటాయించిన శాఖలన్నీ ఆగమైనవే

**గత పదేళ్లలో అవినీతితో దోచుకున్నారు**


**మంత్రి వాకిటి శ్రీహరి అసక్తికర వ్యాఖ్యలు**



**కరీంనగర్, జూలై7 (జనంసాక్షి) :** తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి ఆశ్చర్యర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశు సంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి? అని అన్నారు. ఈ శాఖల్లో ఎంతగా అవినీతి జరిగిందో ప్రజలకు తెలియంది కాదు. ఇప్పుడీ శాఖలను సంస్కరించాలా లేక..అభివృద్ధి చేయాలా అన్నది కూడా సమస్యగానే ఉందన్నారు. అయితే ఇవి సంస్కరించుకుంటూనే ముందుకు వెళ్లాల్సి ఉందన్నారు. ఆయన ఈ వ్యాఖ్యలు చేస్తున్నప్పుడు మంత్రి పొన్నం కూడా వేదికపైనే ఉన్నారు. అంతకు ముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు-చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలల అంతర్గత పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేడ్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటు-కు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం తదితరులు పాల్గొన్నారు.

# హిమాచల్‌లో తగ్గని వరద ఉధృతి

**వరదనీటిలో మునిగిన సహకార బ్యాంక్**



**సిమ్లా, జూలై7 (జనంసాక్షి) :** హిమాచల్ ప్రదేశ్‌ను వరదలు ముంచెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర సహకార బ్యాంకు నీట మునిగింది. దీంతో లక్షల్లో నగదు, లాకర్లలో దాచిన నగలు, విలువైన పత్రాలు పాడైనట్లు భావిస్తున్నారు. దీంతో కోట్లలో నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. మండి జిల్లాలోని తునాగ్‌లో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు చాలా ప్రసిద్ధి. సమీపంలోని పట్టణాలకు చెందిన వందలాది మంది వ్యాపారులు, వేలాది మంది ఖాతాదారులు తమ డబ్బును ఈ బ్యాంకులో డిపాజిట్ చేస్తుంటారు. నగదుతోపాటు నగలు, విలువైన పత్రాలను బ్యాంకు లాకర్లలో దాచుకున్నారు. కాగా, జూన్ 20 నుంచి జూలై 6 వరకు హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రాన్ని 23 ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. వర్షాలు, వరదలకు మండి జిల్లా అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో తునాగ్ మార్కెట్ ప్రాంతంలోని రెండతస్తుల బిల్డింగ్‌లో ఉన్న రాష్ట్ర సహకార బ్యాంకు వరద నీటిలో పూర్తిగా మునిగిపోయింది. నీటి ప్రవాహం ఉధృతికి ఒక షట్టర్ పైకి లేచింది. మరో రెండు షట్టర్‌లు వంకరపోయాయి. మరోవైపు వరద నీటి వల్ల ఆ బ్యాంకులోని లక్షలాది నగదుతోపాటు లాకర్లలో ఉన్న నగలు, డబ్బు, ఇతర పత్రాలు పాడై ఉంటాయని బ్యాంకు అధికారులు భావిస్తున్నారు. కోట్లలో నష్టాన్ని అంచనా వేస్తున్నారు. దీంతో వ్యాపారులు, కస్టమర్లు ఆందోళన చెందుతున్నారు. వరదల వల్ల ఆ బ్యాంకు నుంచి కొట్టుకుపోయిన విలువైన వస్తువులు చోరీ కాకుండా ఉండేందుకు స్థానికులు అక్కడ కాపలా ఉన్నారు.

# జూబ్లీహిల్ గెలుపు కోసం కృషి చేస్తాం

**బిజెపి చీఫ్ రాంచందర్‌రావు**



**హైదరాబాద్, జూలై7 (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తమకు సవాల్ లాంటిదని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. అయితే ఇక్కడ గెలుపు లక్ష్యంఅ తమ వ్యూహాలు ఉంటాయని అన్నారు. బలమైన ప్రతిపక్షం ఉంటే ఉపఎన్నికల్లో అధికార పార్టీ గెలవదన్నారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలపై భాజపా ఫోకస్ చేయలేదని చెప్పారు. ఈసారి దృష్టి సారిస్తామని.. 25 రోజుల్లో పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీని ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్ర కమిటీ కూర్పుపై ముఖ్య నేతలతో చర్చిస్తామని చెప్పారు. అందులో అన్ని సామాజికవర్గాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. భాజపాలో వర్గాలేమీ లేవని.. అందరం పార్టీ లైన్‌లో కలిసికట్టుగా వెళ్తామని వివరించారు. జూబ్లీహిల్స్‌లో బలమైన అభ్యర్థిని రంగంఓలకి దింపుతామని అన్నారు. ఎట్టి పరిస్తితుల్లోనూ గెలుపు లక్ష్యంగాపనిచేస్తామని అన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370